www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 23 ఆగస్టు 2023

వైఎస్ఆర్

వైవీయూ డ్రైవర్లకు యూనిఫాం పంపిణీ

ప్రజాశక్తి - కడప అర్బన్

విధి నిర్వహణలో నిత్యం అప్రమత్తంగా ఉంటూ క్రమశిక్షణతో మెలగాలని యోగివేమన విశ్వవిద్యాలయం విసి ఆచార్య చింతా సుధాకర్ అన్నారు. వైవీయూ విభాగంలో పనిచేస్తున్న 15 మంది డ్రైవర్లకు, క్లీనర్లకు విసి, ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.వెంకట సుబ్బయ్య చేతులు మీదుగా యూనిఫారమ్, షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ డ్రైవర్లందరూ సమయపాలన పాటించాలని సూచించారు. విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్నవారందరికీ సమయపాలన పట్ల ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న వారి సంక్షేమం పట్ల ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ డ్రైవర్ల పనితీరు అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైవీయూ డ్రైవర్లు, ట్రాన్స్‌పోర్ట్ విభాగం సమన్వయకర్త డాక్టర్. తమ్మినేని శ్యామ్ స్వరూప్, సిబ్బంది భాస్కరరెడ్డి, ఆంజనేయులు నాయక్, డ్రైవర్లు పాల్గొన్నారు.

జిజిహెచ్‌లో పాముల స్వైరవిహారం!

- గాడి తప్పిన ఫెస్ట్ కంట్రోల్ పనితీరు
- డ్రగ్స్ కంట్రోల్లో పాముల హల్‌చల్
- ఉమెన్స్‌హాస్టల్ విద్యార్థినుల్లో కలకలం
- ఆందోళనలో ఉద్యోగులు, విద్యార్థులు
- కొరవడిన జిజిహెచ్ పర్యవేక్షణ

జిల్లా ప్రభుత్వ సర్వజన ప్రభుత్వ వైద్య కళాశాలలో ఫెస్ట్ కంట్రోల్ జాడే కనిపించడం లేదు. జిజిహెచ్ ప్రాగణంలో కొన్ని నెలలుగా విషసర్పాలు స్వైరవిహారం చేస్తున్నాయి. ప్రభుత్వం క్రిమికీటకాదుల నివారణకు ఉద్దేశించి ఫెస్ట్ కంట్రోల్ నిర్వహణ బాధ్యతల్ని తెలంగాణ రాష్ట్రానికి చెందిన కాంట్రాక్టరుకు బాధ్యతల్ని అప్పగించింది. సదరు ఉద్యోగులపై పర్యవేక్షణ కొరవడిన ఫలితంగా ఫెస్ట్ కంట్రోల్ పనితీరు గాడి తప్పిందనే విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. జిజిహెచ్ ప్రిన్సిపల్ సీరియస్‌గా దృష్టి సారించకపోవడంతో పాములు, క్రిమికీటకాల బెడద క్రమేణా పెరుగుతోందనే వాదన వినిపిస్తోంది. జిజిహెచ్ బాధ్యతల్ని పర్యవేక్షిస్తున్న కమిషనర్ కార్పొరేషన్ అభివృద్ధి పనుల పర్యవేక్షణ తరహాలో పాములకు నిలయాలైన కంపచెట్ల తొలగింపు పనులు సహా ఫెస్ట్ కంట్రోల్ పనితీరుపై సీరియస్‌గా దృష్టి సారించాలనే వాదన వినిపిస్తోంది.

ఉమెన్స్ హాస్టల్‌లో కలకలం రేపిన పాము

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా సర్వజన ఆస్పత్రిలో ఫెస్ట్ కంట్రోల్ పనితీరు గాడి తప్పింది. జిజిహెచ్ ప్రారంభ గేటు దగ్గర నుంచి చివరి ప్రాంతంలోని ఉమెన్స్ హాస్టల్స్ వరకు పాములు, క్రిమికీటకాల సంచారం అమాంతం పెరిగిపోయింది. ముందుగా డెంటల్ కళాశాల వెనుకభాగంలోని డ్రగ్స్ అండ్ కంట్రోల్ భవనం పాములకు నిలయంగా మారిందనే ఆందోళన ఉద్యోగుల్లో నెలకొంది. డ్రగ్స్ అండ్ కంట్రోల్ భవనానికి రక్షణగోడ కొరవడిన ఫలితంగా సదరు ఉద్యోగులు నిత్యం పాములతో సహవాసం చేయాల్సి వస్తోందనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చివరికి రికార్డుల గదుల్లోని బీరువాల్లోకి పాములు చేరడం, ఉద్యోగుల పైకి పడగ విప్పుకుని వచ్చి తరమడం స్థాయికి పాముల స్వైరవిహారం చేరుకుంది. వైద్య విద్యార్థుల హాస్టళ్లలో తిష్ట వేసుకునే స్థాయి చేరడం అంటే ఫెస్ట్ కంట్రోల్ పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. నాలుగు రోజుల వ్యవధిలో రెండు పాములు సెక్యూరిటీ సిబ్బంది చేతిలో చనిపోవడమంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవాలి. ప్రభుత్వం జిజిహెచ్‌లో క్రిములు, కీటకాల కట్టడి చేసే ఫెస్ట్ కంట్రోల్ బాధ్యతల్ని తెలంగాణ రాష్ట్రానికి చెందిన కాంట్రాక్టర్‌కు అప్పగించింది. సదరు కాంట్రాక్టర్ నియమించిన ఉద్యోగులపై పర్యవేక్షణ కొరవడిన ఫలితంగా ఫెస్ట్‌కంట్రోల్ గాడి తప్పింది. ఫలితంగా జిజి హెచ్‌లో విషసర్పాల సంచారం యథేచ్ఛగా కొనసాగుతోంది. దీనిపై జిజిహెచ్ ప్రిన్సిపల్స్, సూపరింటెడెంట్స్ సీరియస్‌గా దృష్టి సారించకపోవడం పట్ల సర్వత్రా విమర్శల వర్షం కురుస్తోంది. ప్రతి నెలా లక్షలాది రూపాయల బిల్లుల చెల్లింపుల విషయంలో బాధ్య అధికారులతో కుమ్మక్కై, ముందు వరుసలో ఉంటున్నారని, పని తీరులో చివరి వరుసన నిలుస్తున్నారనే తీవ్రమైన విమర్శవినిపిస్తోంది. ఇంత అధ్వాన పనితీరు కనబరుస్తున్న నేపథ్యంలో ఫెస్ట్ కంట్రోల్ నిర్వాహకులకు బిల్లులు ఎలా చేస్తున్నారో తెలియడం లేదనే వాదన వినిపిస్తోంది. జిజిహెచ్‌ను పర్యవేక్షణ బాధ్యతల్ని చూస్తున్న కడప కార్పొరేషన్ కమిషనర్ ఫెస్ట్ కంట్రోల్ పనితీరును సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందనే వేడుకోలు వినిపిస్తోంది.

నాడు-నేడు పనులు పూర్తిచేయాలి

- కలెక్టర్ విజయ్ రామరాజు

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో నాడు-నేడు ద్వారా రెండవ దశలో చేపట్టిన పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి పనులను పెండింగ్ లేకుండా తక్షణమే పూర్తి చేయాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ స్పందన హాలులో అన్ని పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల ఆరోగ్యం, మనబడి 'నాడు నేడు' ఫేస్-2 పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండవ దశ నాడు-నేడు పనులకు సంబంధించి అన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో ఇప్పటికే దాదాపు పూర్తి చేశారని పేర్కొన్నారు. ఇంకనూ పెండింగ్ లోవున్న వాటిని వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పేరెంట్స్ కమిటీ అకౌంట్లలో నిధులు కూడా సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. సంబంధిత నిధులను వెచ్చించి ఆయా పాఠశాలల్లో అన్ని రకాల అభివృద్ధి పనులను పెండింగ్ లేకుండా పూర్తిస్థాయిలో చేపించాలన్నారు. నాడు-నేడు పనులను సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ నాణ్యతలో సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మండల ఇంజినీరింగ్ అధికారులు, ఎంఇఒలు రోజూ ఐదు పాఠశాలలను పర్యవేక్షణ చేయాలన్నారు. సిడిపిఒలు చొరవ తీసుకుని అంగన్వాడీ కేంద్రాలలో నాడు నేడు ద్వారా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సూచించారు. నిధులు ఉన్న పాఠశాలల్లో ప్రతి వారం 20శాతం ఖర్చు చూపాలన్నారు. పనుల నిర్వహణలో నాణ్యతా లోపాలు వుంటే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. 2023-24 అకడమిక్ క్యాలెండర్‌ను కచ్చితంగా అనుసరించాలన్నారు. ఈ విద్యాసంవత్సరం 10వ తరగతి పరీక్షా ఫలితాలతో పాటు అన్ని తరగతుల ఆకాడమిక్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. స్కూల్ పిల్లలకు సిలబస్ ప్రకారం పాఠ్యఅంశాలు భోధిస్తున్నారా లేదా అనే విషయాన్ని ఆరాతీయాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సెలవుల విషయంలో పరిమితికి మించి అనుమతివ్వకూడదన్నారు. పాఠశాలల్లో విద్యార్థులు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన నైతిక బాధ్యత ఎంఇఒలదే అని చెప్పారు.. స్థానిక పిహెచ్‌సి వైద్యుల ద్వారా ప్రతి విద్యార్థికి వైద్య పరీక్షలు చేయించాలని పేర్కొన్నారు. స్థానిక సచివలయాల్లోని వెల్ఫేర్, ఎడ్యుకేషన్ సెక్రెటరీలను కూడా భాగస్వామ్యం చేసుకుంటూ విద్యార్థుల, పాఠశాలల అభివృద్ధికి దోహదపడాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించి విద్యార్థుల్లో చదువుపై మక్కువ పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి, ఐసిడిస్ పీడీ శ్రీలక్ష్మితో కలిసి విద్యాశాఖ, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ ఇంజినీరింగ్ అధికారులు పంచాయతీరాజ్, ఏపీ ఈడబ్ల్యుఐడీసీ, ఆర్డబ్ల్యుఎస్ ఎస్, మండల ఇంజినీర్లు, ఇంజినీరింగ్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్‌రామరాజు

'యూనివర్సిటీ'ని ఆదరించాలి

- ప్రముఖ సినీ నటుడు నారాయణమూర్తి

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉన్నత విద్యారంగంలో విలువల ఆవశ్యకతను గుర్తు చేస్తూ 'యూనివర్సిటీ' పేరుతో సినిమా తీశానని అందరూ ఆదరించాలని ప్రముఖ సినీ నిర్మాత, దర్శకులు, నటుడు ఆర్. నారాయణ మూర్తి విజ్ఞప్తి చేశారు. మంగళవారం యోగి వేమన విద్యాలయానికి వచ్చి విసి ప్రొఫెసర్ చింత సుధాకర్‌ను కలిశారు. ఈ సందర్భంగా నూతన ఉపకులపతితో మాట్లాడారు. యూని వర్సిటీ పేరుతో త్వరలో విడుదల కానున్న సినిమా మొత్తం విద్యారంగం చుట్టూ ఉంటుందని వివరించారు. సినిమా అంటే వినోదం మాత్రమేగాక సమాజానికి ఉపయోగపడే అంశాలు చెప్పగలగాలని తెలిపారు. విదేశీ విద్యా విధానం, అక్కడ అక్కడి పరిశోధనలపై ఇందులో ప్రస్తావన ఉందని వివరించారు. సందేశాత్మకంగా చిత్రాన్ని రూపకల్పన చేశామని అన్నారు. విద్యా రంగాన్ని ప్రధాన అంశంగా తీసుకుని యువతను చైతన్యం చేసేలా సినిమా తీయడం పట్ల విసి నారాయణ మూర్తిని అభినందించారు. ప్రజల బాధ్యతలను గుర్తుచేసే చక్కటి మార్గాన్ని చూపే ఏ సినిమా అయినా ప్రజలు ఆదరిస్తారని పేర్కొన్నారు. అలాంటి ఆదరణ ఈ చిత్రానికి లభించాలని ఆకాక్షించారు. అనంతరం ఆర్.నారాయణమూర్తిని ఘనంగా సత్కరించారు.

సినీ నటుడు నారాయణమూర్తిని సన్మానిస్తున్న విసి

జాతీయ సదస్సును జయప్రదం చేయండి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి- బద్వేలు

రోజూ రోజుకూ పెరుగుతున్న నిరుద్యోగం సమస్యపై ఈనెల 25న విజయవాడలో జాతీయ సదస్సు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో నిర్వహించే సదస్సులో ప్రతి ఒక్క నిరుద్యోగి పాల్గొని జయప్రదం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్షులు ముడియం. చిన్ని, పిలుపునిచ్చారు. జాతీయ సదస్సు కరపత్రాలను మంగళవారం స్థానిక బద్వేల్ పట్టణంలోని సుందరయ్య భవనంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడంలో అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం రెండు విఫలం చెందాయన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ ఇప్పటి వరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని అన్నారు. ప్రయివేటీకరణ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేటు గద్దలు అయిన అదానీ, అంబానీలకు దోచిపెడుతున్నారని చెప్పారు. ఆంధ్ర రాష్ట్రానికి హోదా ఇవ్వకుండా రాష్ట్ర ప్రజల నోట్లో మట్టి కొట్టాడని అన్నారు. సదస్సుకు రాజ్యసభ సభ్యులు, డివైఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులు రహీం, శాసనమండలి సభ్యులు ఐ.వెంకటేశ్వర్లు ,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరవుతారని చెప్పారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, గంగనపల్లి నాగార్జున, మహిళా కన్వీనర్ సి గురుదేవి కో- కన్వీనర్ నాగలక్ష్మి, ట్రెజరర్ సురేంద్ర , ఉపాధ్యక్షులు సురేష్ పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - కడప అర్బన్

ఎంపికైన విద్యార్థులతో వివేకానందరెడ్డి

చిన్నచౌక్‌లో ఉన్న ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఈనెల ఢిల్లీలో జర గబోయే జాతీయ స్థాయి అథ్లె టిక్స్ పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందని స్కూల్ డైరెక్టర్ వివేకానంద రెడ్డి అన్నారు. మంగళవారం పోటీలకు వెళుతున్న విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో చదువుతోపాటు క్రీడల్లో కూడా మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సి పల్ హరికృష్ణ, సంధ్యారెడ్డి, జయచంద్ర, లక్ష్మయ్య, నాగార్జున పాల్గొన్నారు.

రక్తదాన స్ఫూర్తి ప్రదాత చిరంజీవి

ప్రజాశక్తి - కడప అర్బన్

రక్తదాతల స్ఫూర్తి ప్రదాత మెగాస్టార్ చిరంజీవి అని జనసేన నాయకులు అతికారి దినేష్ అన్నారు. మంగళవారం ప్రెస్ క్లబ్‌లో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు పంద్రా రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ ఒక సాధారణ పోలీస్ కానిస్టేబుల్ ఇంట్లో జన్మించి నేడు సినీ చిత్ర పరిశ్రమంలో మకుటంలేని మహారాజుగా వెలుగొందుతున్న మెగాస్టార్ చిరంజీవి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆయన చిరకాలం చిరంజీవిగా జీవించాలని అన్నారు. కరోనా కష్ట కాలంలో ఆక్సిజన్ బ్యాంకు ద్వారా అయన చేసిన సేవలు ఎంతో మంది ప్రాణాలను నిలబెట్టిందన్నారు. ఎల్లప్పుడూ తన అభిమానులకు అండగా ఉంటూ వారిని సేవ మార్గంలో నడిపించి రక్త స్ఫూర్తిప్రదాతగా నిలవాలన్నారు. కార్యక్రమంలో వీర మహిళ రెడ్డిరాణి, రూపా, సితార, వేణు, రాహుల్, మర్రిపాడు చిన్నా, పత్తి విస్సు, బాలు, సుధీర్, దేవా, శేషు, నాగారాజు, అర్జున్, మల్లి, వంశీకృష్ణ, పాల్గొన్నారు.

ప్రతిపక్షాలను అడ్డుకునే కుట్ర

- టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస రెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఈ నెల 2న పులివెందులలో నిర్వహించిన రోడ్ షో విజయవంతం కావడం, ప్రజలు బ్రహ్మరథం పట్టడంతో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి దిక్కు తోచక ప్రతిపక్షాలను అడ్డుకునే కుట్రకు తెర లేపారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం గాయత్రీ టవర్స్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల రోడ్డు షో అనంతరం చంద్రబాబు ఎక్కడికి వెళ్ళినా అడ్డుకోవాలని, విఫలం చేయాలని కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో ప్రభుత్వం ఇలా ప్రతిపక్ష పార్టీపై వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. ప్రతిపక్షం రోడ్లపై తిరగొద్దనే తప్పుడు కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు. అంగళ్ల ఘటన జరిగిన రోజు తాను అక్కడ లేకపోయినా హత్యా యత్నం కేసు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. 400 మందిపై కేసు పెట్టడం ఒక విచిత్రమైతే, లేని వారిపై కేసులు పెట్టడం విడ్డూరంగా ఉందని తెలిపారు. జగన్ కుటుంబం కంటే ముందు నుంచి రాజకీయాల్లో తమ కుటుంబం ఉందని పేర్కొన్నారు. తమపై ఒక్క కేసు కూడా లేదని తెలిపారు. తప్పుడు విధానాలతో రాజకీయాలు ఎప్పుడూ చేయలేదని, హుందా రాజకీయాలు చేశామని చెప్పారు. అంగళ్లలో ఏ -11 కేసు పెట్టడంపై పోలీసుల తీరును రాష్ట్ర హై కోర్టు తప్పు బట్టిందని చెప్పారు. తప్పుడు కేసులు పెట్టిన పోలీసు అధికారులపై పరువు నష్టం దవా వేస్తున్నానని చెప్పారు. టిడిపి కూడా చట్ట పరమైన చర్యలు దిగుతోందని తెలిపారు. తప్పుడు కేసులకు మేం భయపడమని హెచ్చరించారు. ముఖ్యమంత్రిపై 16 కేసులు ఉన్నాయని, ఎంపి అవినష్ రెడ్డిపై కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. కేసులను తప్పించుకునే తిరుగుతున్నారని చెప్పారు. హై కోర్టు, సుప్రీం కోర్టు తీర్పులను ఈ ప్రభుత్వం ఖాతరు చేయడం లేదని తెలిపారు. అన్నమయ్య జిల్లా ఎస్పీని కలిసి తనపై పెట్టిన తప్పుడు కేసులు తీసి వేయాలని కోరుతానని పేర్కొన్నారు. అప్పటికీ పోలీసుల తీరు మారకపోతే పరువు నష్టం కేసులు వేస్తానని చెప్పారు. టిడిపి అధికారంలోకి వచ్చాక వైసిపికి వంత పాడిన పోలీసులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నేడు క్రైస్తవుల శాంతి ర్యాలీ

ప్రజాశక్తి - కడప

నగరంలోని క్రైస్తవ సంఘాలు సంయుక్తంగా బుధవారం శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నారని అంతర్జాతీయ క్రైస్తవ ప్రసంగీకులు డాక్టర్ టిడి ప్రసన్నకుమార్ తెలిపారు. మనదేశంలోని మణిపూర్‌లో జరిగిన అమానుష్య సంఘటనలను ఖండిస్తూ నిర్వహిస్తున్నామన్నారు. క్రైస్తవ సంఘాలన్నీ పాల్గొంటాయన్నారు. బుధవారం సాయంత్రము 4-30 గంటలకు జియాన్ కళాశాల ఆవరణ నుంచి ప్రారంభమై సంధ్య సర్కిల్ వరకు వెళ్ళి తిరిగి జియాన్ కళాశాల ఆవరణంలో ముగుస్తుందని పేర్కొన్నారు.

మందుల ధరలను నియంత్రించాలి

ప్రజాశక్తి - కడప

జనరిక్ మందుల ధరలను నియంత్రించాలని కోరుతూ మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కదిరి ప్రసాద్ గౌడ్, పార్టీ నాయకులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశంలో ఏటా లక్షల కోట్ల రూపాయలు ప్రజలకు వైద్యానికి ఖర్చవుతోందని అన్నారు. గూడు, గుడ్డ, నిత్యవసరాలు, విద్యా, వైద్యం ముఖ్యమైన అవసరాలు అని తెలిపారు. అలుసుగా తీసుకొని మెడికల్ మాఫియా ప్రజలను దోచుకుంటుందని అన్నారు. రూపాయి ఖర్చు అయ్యే మందును పది రూపాయలకు అమ్ముకోవడానికి ప్రభుత్వాలు అనుమతిస్తున్నాయి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలామంది డాక్టర్లు మందుల కంపెనీలు, మెడికల్ షాప్ వారు ఇచ్చే కమిషన్‌కు కక్కుర్తి పడి ఖరీదైన మందులు రాస్తున్నారు అన్నారు. ఇందువల్ల వైద్యం పేదవారికి చాలా భారమవుతోందన్నారు. పేదవారికి మందుల ధరలు అందుబాటులో ఉండాలని 20 సంవత్సరాల కిందటే అదే నాణ్యతతో తయారుచేసే జనరిక్ లాంటి మందులను తయారు చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆదేశాల మేరకు అనుమతించాయన్నారు. జనరిక్ మందులు ఎంఆర్‌పి ధర కంటే తక్కువగా లభిస్తాయి అని తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో అయ్యవారయ్య, సాంబ, సికిల్ ఉన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఉపాధ్యాయ ఉద్యమ నేతలకు నోటీసులు

ప్రజాశక్తి-కడప అర్బన్/చాపాడు/బద్వేల్/కలసపాడు

ఉపాధ్యాయులకు, పాఠశాలలకు గొడ్డలి పెట్టులా ఉన్న జీవో 117ను రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న చలో విజయవాడలో పాల్గొనకుండా ఉపాధ్యాయ ఉద్యమ నేతలకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. మంగళవారం బద్వేల్‌లో ఫ్యాప్టో జిల్లా చైర్మన్ మాదన విజయ్‌కుమార్‌కు బద్వేల్‌లో పోలీసులు ముందస్తు నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాప్టో తలపెట్టిన ధర్నాను భగ్నం చేసేందుకు పోలీసులు సిఆర్‌పిసి 41-ఎ కింద నోటీసులు జారీ చేయడం, అక్రమ అరెస్టులు చేయడం దారుణమని వాపోయారు. సమస్యలు చర్చల ద్వారా శాంతియుతంగా పరిష్కరించాలే తప్ప నోటీసులు, అరెస్టులు చేయడం తగదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో 117ను అమలు చేస్తూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తోందని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసుల ద్వారా ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తే, ఉద్యమం మరింత తీవ్రతరమవుతుందని, రాబోయే ఎన్నికలలో ఈ ప్రభుత్వం తగు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. పోలీస్ కళావతి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. లక్ష్మిరాజాకు పాఠశాలలకు వెళ్లి ఇచ్చారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబుకు పోలీసులు నోటీసులు అందజేశారు. అలాగే చాపాడు మండలంలోని అనంతపురం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యామ్ సుందరరెడ్డికి, ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బయ్యకు నోటీసులు అందజేశారు. కలసపాడు మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యా యులు, ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు పి. రమణారెడ్డికి నోటీసులు అందజేశారు.

పోలీసుల నుంచి నోటీసులు అందుకుంటున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ప్రభుత్వం

ప్రజాశక్తి - కడప

మాట్లాడుతున్న లక్కరాజు రామరావు

రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అధికార ప్రభుత్వం ఖూనీ చేస్తుందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు లక్కరాజు రామారావు అన్నారు. విభజన చట్టంలోని హామీలు అమ లులో టిడిపి, వైసిపి దొందు దొందే అని పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి సుమంత్ కుమార్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో లక్కరాజు రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 2.30 పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ యువతకు అండగా ఉండవలసింది పోయి కేవలం వారి పార్టీ కార్యకర్తలకు మాత్రమే చైర్మన్లు, డైరెక్టర్లు, సల హాదారులు పదవులు అప్పజెప్పి రాష్ట్ర ఖజానాను అప్పుల పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కడప పర్యటన వచ్చి నప్పుడల్లా స్థానిక సమస్యలు వినకుండా నిర్బంధాలు, అరెస్టులతో ఏమి సాధిస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన నేపథ్యంలోని కడప ఉక్కు ఫ్యాక్టరీ శంకుస్థాపనలకే పరిమితం అయ్యాయి అన్నారు అవి ఇప్పుడు సమాధిరాలుగా వెక్కిరిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విలేకరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సందీప్, ప్రధాన కార్యదర్శులు బొజ్జా తిరుమలేష్, సుశీల్ కుమార్, గొల్ల పవన్ కుమార్, రామ్ సింగ్, ప్రవీణ్, ఖయ్యూం పాల్గొన్నారు.

సునీల్ వినయ్ కుమార్‌కు ఘన సన్మానం

బద్వేలు : భారత మానవ హక్కుల హితరక్షణ సమితి ఆంధ్రప్రదేశ్ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు, బద్వేలు పట్టణానికి చెందిన దార్ల సునీల్ వినయ్ కుమా ర్‌ను ఆ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సోమవారం బెంగళూ రులోని కె.వి.ఆర్ స్టేడియంలో జరిగిన భారత మానవ హక్కుల హితరక్షణ సమితి జాతీయ సమావేశాలలో దార్ల సునీల్ వినయ్ కుమార్‌ను సంస్థ జాతీ య అధ్యక్షులు వెంకట ముని, జాతీయ యువజన ఉపాధ్యక్షులు డి.గాబ్రియల్ ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దార్ల సునీల్ వినయ్ కుమార్ మాట్లాడుతూ మానవ హక్కుల కోసం పనిచేస్తున్న తనకు సత్కారాన్ని అందుకోవడం ఆనందంగా ఉందన్నారు.

నేటి నుంచి బీవర్స్ కాన్ఫరెన్స్

కడప అర్బన్ : ఈ నెల 23 నుంచి 26 వరకు నగరంలోని రైల్ శుభం ఫంక్షన్ హాలులో బిలీవర్స్ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు బెరాకా,బేతని, కనపర్తి అసెంబ్లీల దైవజనులు ఒక ప్రకటనలో తెలిపారు. 24న ఉదయం 9 గంటలకు కాన్ఫరెన్స్ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. సికింద్రాబాద్ నుంచి డాక్టర్ డి.ఎస్.మిట్టా, న్యూజెర్సీ నుంచి బ్రదర్ శ్యామ్ టి. పాల్ వర్తమానం అందిస్తారని తెలిపారు. బిలీవర్స్ కాన్ఫరెన్స్‌కు ప్రతి ఒక్కరు హాజరుకావాలని తెలిపారు.

ఆదర్శ జిల్లాగా మారాలి

- జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-కడప సిటీ

కడప జిల్లాను రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దాల్సిన భాధ్యత అందరిపైనా ఉందని జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు మంగళవారం ఆయన కార్యాలయంలో స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బాధ్య జిల్లా అధికారులతో సమీక్షించారు. ఇందులో జిల్లాలోని పిహెచ్‌సిల్లో రాత్రివేళల్లో వైద్య సేవల నిర్వహణ పట్ల శ్రద్ధ పెట్టాలన్నారు. అనంతరం ఆర్అండ్ బి ఎస్ఇ పనితీరుపై జడ్‌పిటిసి సభ్యులు ప్రశ్నల వర్షం కురిపించారు. రహదారుల పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయన్నారు. డిసెంబర్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పర్యటన సమయానికి పనులు పూర్తి చేయాలన్నారు. పిఆర్ ఎస్ఇ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ వేంపల్లి బ్రిడ్జి పనులు వేగవంతం చేశామన్నారు. దీనిపై వేంపల్లి జడ్‌పిటిసి సభ్యులు రవికుమార్ రెడ్డి స్పందిస్తూ ఎప్పటి నుంచి పనులు చేస్తున్నారు, ఎప్పటికి పూర్తిచేస్తారని నిలదీశారు. అనంతరం అన్నమయ్య జిల్లా నుంచి వెళ్లే నేషనల్ హైవే పనులు తీరుపై జడ్‌పిటిసి సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముందుగా సిఇఒ మాట్లాడుతూ గడప గడపకు కార్యక్రమంలో భాగంగా సచివాలయానికి రూ.20 లక్షలు , అసెంబ్లీ నియోజకవర్గాలకు రూ.రెండు కోట్లు విడుదల చేసి పనులు వేగవంతం చేశామన్నారు. ట్రైనీ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, సిఇఒ సుధాకర్ రెడ్డి, జడ్‌పిటిసి సభ్యులు, కడప, అన్నమయ్య జిల్లాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

బాలల హోమ్‌కు బియ్యం వితరణ

ప్రజాశక్తి - కడప అర్బన్



బియ్యం వితరణ చేస్తున్న పోతుల వెంకట్రామిరెడ్డి

లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య ఉపాధ్యక్షులు వలికల గౌరీశంకర్ మంగళవారం స్థానిక ఆర్తీహోమ్‌కు బియ్యం వితరణ చేశారు. తన తండ్రి వలికెల చంద్రశేఖర్ జయంతిని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య అధ్యక్షులు పోతుల వెంకట్రామిరెడ్డి, కార్యదర్శి కొండూరు జనార్ధన రాజు, గొబ్బూరి కోటేశ్వరరావుతో కలిసి ఆయన హోమ్ ప్రతినిధి వెంకట సుబ్బమ్మకు వంద కిలోల బియ్యం బస్తాలను అందజేశారు. తొలుత బాలలతో కలిసి జయంతి ఉత్సవాన్ని నిర్వహించారు. వారికి భోజన సౌకర్యం కల్పించారు.

డ్రెయినేజీ పనులు పరిశీలన

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల పట్టణ అభివృద్ధిలో భాగంగా జరుగుతున్న అండర్ డ్రయినేజీ పనులను మున్సిపాలిటీ ఇన్‌ఛార్జి వైయస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి మంగళ వారం పరిశీలించారు. పాత కంపోస్ట్ యార్డులో పర్యటించారు. అనంతరం గుంత బజారులో జరుగుతున్న యుజిడిపనులను తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పాత కంపోస్ట్ యార్డులో జరుగుతున్న పనులను, యుజిడి పనులను సత్వరమే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్

ప్లాస్టిక్ కవర్లను వాడరాదు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని హోటల్ నిర్వాహకులు ప్లాస్టిక్ కవర్లను వినియోగించరాదని మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి తెలిపారు. పట్టణంలోని పలు హోటళ్లను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ హోటల్‌లో తయారు చేస్తున్న కూరలు, వంటలను పరిశీలించారు. ప్లాస్టిక్ వినియోగిస్తే తప్పనిసరిగా జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ప్లాస్టిక్ వినియోగించడం వల్ల భావితరాల ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రెండో రోజూ భాగవత 'సప్తాహ'

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ఈ ప్రపంచానికి జగద్గురువు శ్రీకృష్ణ భగవానులని భాగవత భక్త సమాజ అధ్యక్షులు బయపురెడ్డి, రామసుబ్బారెడ్డి తెలిపారు. పులివెందుల మున్సిపాలిటీ పురపాలక పరిధిలోని కె.వెలమ వారిపల్లెలో మంగళ వారం రెండోరోజు భాగవత సప్తాహ కార్యక్రమం జరిగింది. పలు కార్యక్రమాలు నాలుగు రోజులపాటు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. భక్త సమాజం కార్య నిర్వాహకుడు నారాయణరెడ్డి, గొందిపల్లె నారాయణరెడ్డి, ఆలయ ధర్మకర్తలు విక్రమ్, అర్చకులు రవిస్వామి, నిర్వాహకులు అల్లం రంగనాయకులు, మల్లికార్జున, గంగాధర, గణేష్, మీడియా కో-ఆర్డినేటర్ బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

పారిశుధ్యంపై అధికారులు దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె పంచాయతీ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో అధ్వానంగా ఉన్న పారిశుధ్యం పనులపై అధికారులు దృష్టి పెట్టాలని ఆమ్‌అద్మీపార్టీ జిల్లా కో-ఆర్డినేటర్ రహంతుల్లా కోరారు. ఆ మేరకు మంగళ వారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి సుబ్బారెడ్డికి వినతిపత్రమిచ్చారు. కొన్ని నెలలు నుండి పాపాఘ్ని నది నుండి తాగునీటిని సరఫరా చేయాలని అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా ప్రయోజనం లేదన్నారు. శ్రీరాం నగర్ ప్రాంతాల్లో పారిశుధ్యం పనులు సరిగా లేకపోవడంతో దోమలు విపరీతంగా పెరిగి పోయినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి నియోజక వర్గంలోనే అధికారులు తాగునీటి సరఫరా, పారిశుధ్యం నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా ఏ విధంగా అధికారుల్లో నిర్లక్ష్యం ఉంటుందో అర్థం చేసుకోవచ్చునన్నారు. మురుగు కాలువలను శుభ్రం చేసి దోమల నివారణకు మందులను కాలువల్లో పిచికారి చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసే కార్యక్రమంలో ఆమ్‌అద్మీ పార్టీ నాయకులు దాదాపీర్, గౌస్, సమీర్, సాలమ్మ, వెంకట సుబ్బమ్మ, లక్ష్మిదేవి, శంకర్ పాల్గొన్నారు.

ఇఒకు వినతిపత్రం ఇస్తున్న ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకులు

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు రాయల్ కూడలిలో చిరంజీవి అభిమాన సంఘ అధ్యక్షుడు గోశెట్టి రామగోవింద్ ఆధ్వర్యంలో మంగళవారం మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభి మానులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. మిలిటరీ మాజీ కల్నల్ కందనూరు గోపి, మాచనూరు సుబ్బరాయుడు, మాధవ రాయస్వామి ఆలయ చైర్మన్ భూమిరెడ్డి సుబ్బరాయుడు, ప్రముఖ వైద్యుడు బద్వేల్ సుబ్బరాయుడు, న్యాయవాది కామనూరు శ్రీనివాసులు మాట్లాడారు. చిరంజీవి అభిమానులు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న మెగా అభిమానులు

ప్రభుత్వ తీరు అధ్వానం : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

హాస్టల్ విద్యార్థులకు అన్నం పెట్టలేని విధంగా జగన్ ప్రభుత్వం అధ్వానంగా తయారు కావడం సిగ్గుచేటని పిసిసి మీడియా చైర్మన్ ఎన్. తులసిరెడ్డి విమర్శించారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఆదర్శ పాఠశాలలకు అనుబంధంగా ఉన్న బాలికల హాస్టళ్లకు గత మూడు నెలలుగా బియ్యం సరఫరా లేనందున అన్నం పెట్ట లేని పరిస్థితులు ఉత్పన్నమయ్యాయని తెలిపారు. కొన్ని చోట్ల విద్యార్థులను ఇళ్లకు పంపించి డే స్కాలర్లుగా రావాలని సూచిస్తున్నారని చెప్పారు. జగన్ పాలనలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని విమర్శించారు. 3,4,5 తరగతులను హైస్కూల్ విద్యలో విలీనం చేయడంతో 2023-24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో 6,41,286 మంది విద్యార్థుల సంఖ్య తగ్గిందన్నారు. 180 డిగ్రీ కళాశాలు మూతపడ్డాయని తెలిపారు. కొన్ని పాఠశాలలు మాదక ద్రవ్యాలకు నిలయాలుగా మారాయని ఆరోపించారు. జగన్ ప్రభుత్వ హయంలో ఒక్క డిఎస్‌సి కూడా విడుదల కాలేదన్నారు. సకాలంలో పిఆర్‌సిని అమలు చేస్తాం, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తాం, సిపిఎస్‌ను రద్దు చేస్తామని చెప్పి ఉద్యోగులకు జగన్ ప్రభుత్వం టోపి పెట్టిందని విమర్శించారు. మళ్లీ ఎన్నికల ముందు ఉద్యోగ కుటుంబాల ఓట్ల కోసం వైసిపి డ్రామా ఆడుతున్నట్లు తులసిరెడ్డి విమర్శించారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు ఆర్థిక అక్షరాస్యతపై ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణరెడ్డి అధ్యక్షతన విద్యార్థులు, అధ్యాపకులకు మంగళ వారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఆర్బీఐ సిఎఫ్ఎల్ కౌన్సిలర్ శివకుమార్ విద్యాలక్ష్మి పోర్టల్ ఆవశ్యకత, సౌలభ్యం గురించి వివరిం చారు. విదేశీ విద్యాలక్ష్మి పోర్టల్ వల్ల లాభాలను, జన్‌ధన్ యోజన, ఆధార్ ఆధారిత చెల్లింపులు బీమ్ యాప్ ఇ వ్యాలెట్, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ తదితర అంశాలపై అవగాహన కల్గించారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ నేరాలు ఎలా, ఎన్ని రకాలుగా జరుగుతున్నాయి.. మనం ఏలా జాగ్రత్తగా ఉండాలి అనే అంశాల పట్ల, సుకన్య సంవృద్ధి యోజన తదితర అంశాలను వివరించారు. జిల్లా కేంద్రం యువతకు అందిస్తున్న వివిధ వృత్తి విద్య శిక్షణ కార్యక్రమంపై అవగాహన కల్పించారు.


మాట్లాడుతున్న శివకుమార్

పచ్చిరొట్ట పంటను తొలగిస్తున్న రైతులు

ప్రజాశక్తి - చాపాడు

ఖరీఫ్ సీజన్‌లో వరి పంట సాగు చేసే అవకాశాలు కనిపించకపోవడంతో రైతులు ముందస్తుగా సాగుచేసిన పచ్చిరొట్ట ఎరువుగ కోసం సాగు చేసిన జీలగ, జనుము తొలగించేందుకు రైతులు సిద్ధ పడుతున్నారు. కెసి కాలువకు నీరు వచ్చే పరిస్థితి కనిపించకపోవడంతో వరి పంట సాగు చేయడం కష్టతరమవుతుందని రైతులు అంచనా వేస్తున్నారు. పంట సాగుకు ముందుగా సాగుచేసిన పచ్చి రొట్టె ఎరువులు ఏపుగా పెరుగుతుండడంతో ఆరుతడి పంటకు ఇబ్బందులు ఎదురవుతాయని ముందు జాగ్రత్తగా ట్రిల్లర్‌తో జీలగ పంటను తొలగిస్తున్నారు. చాపాడు మండల పరిధిలో ఇప్పటికే రైతులు 13 వేల ఎకరాల్లో జీలగ పంటను రైతులు సాగు చేపట్టారు. ఈ నెల చివరికి నీరు విడుదల చేయకపోతే పూర్తిగా పచ్చిరొట్ట ఎరువులు తొలగించాల్సి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. భవానీనగర్ వద్ద మంగళవారం బ్రహ్మం అనే రైతు జీలగ పంటను తొలగిస్తూ కనిపించారు. ఒకొక్కరుగా రైతులు దుక్కిళ్లు చేపడుతూ ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపుతున్నారు.

జీలగ పంటను దున్నేస్తున్న రైతు

పేద ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట : ఎంపీ

ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఖాజీపేట

వైసిపి ప్రభుత్వం పేదల సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని కడప ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రావులపల్లె, చెముళ్లపల్లె గ్రామాల్లో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ఎంపీ, ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. కార్యక్రమంలో నియోజవర్గ సమన్వయకర్త నాగిరెడ్డి, ఏపీఐఐసీ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు అచ్చుకట్ల కరీముల్లా, ఎంపిపి అబూబకర్ సిద్దిక్, ఎంపిటిసి సభ్యులు కనపర్తి సుబ్బారెడ్డి, సర్పంచు పైడేల శివరామిరెడ్డి, అగ్రహారం సహకార సంఘం అధ్యక్షుడు రాఘవరెడ్డి, నాయకులు కొండారెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కొనిరెడ్డి హర్షకు ఎంపీ అభినందనలు

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : కొత్తపల్లి పంచాయతీ 13వ వార్డు స్థానానికి జరిగిన ఉపఎన్నికల్లో జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తనయుడు కొనిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అఖండ విజయం సాధించడంపై కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శభాష్ అంటూ హర్షవర్ధన్‌రెడ్డిని భుజం తట్టి అభినందించారు. ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ ఎన్నికలో ప్రచార సరళి, పోలింగ్, విజయం సాధించిన తీరును ఎంపీ ఆసక్తిగా తెలుసుకున్నారు. ఖాజీపేట మండలంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డితో కలిసి గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉన్న ఎంపీని శివచంద్రారెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి కలిసి సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఆది నుంచి వైయస్ కుటుంబం వెంట నడుస్తున్న తమకు పార్టీ నుంచి, వైయస్ కుటుంబం నుంచి లభిస్తున్న ఆదరణ, అభిమానం, ప్రోత్సాహానికి సదా కృతజ్ఞులమై ఉంటామని కొనిరెడ్డి తెలిపారు. ఇందుకు ఎంపీ స్పందిస్తూ నమ్మకానికి, విశ్వాసానికి, అంకితభావానికి మారుపేరుగా నిలిచిన కొనిరెడ్డి శివచంద్రారెడ్డి రాజకీయ ప్రస్థానం మరింత ఉత్సాహంగా, మరిన్ని విజయాలు సాధించే దిశగా సాగాలని ఆకాంక్షించారు.

సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం

ప్రజాశక్తి - జమ్మలమడుగు

స్థానిక శిరిడీ సాయి జూనియర్ కళాశాలలో మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) కాలేజీల కమిటీ సమావేశంలో నూతన పట్టణ కమిటీని ఎన్నుకున్నట్లు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు వినయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడు తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి, పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నాయన్నారు. రాబోవు రోజుల్లో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి విద్యార్థులతో కలిసి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ప్రభుత్వ విద్యారంగం బలోపేతం కోసం, సంక్షేమ హాస్టల్ విద్యార్థుల కోసం, నాణ్యమైన విద్యా, ఉపాధి కోసం జిల్లా వ్యాప్తంగా రాబోవు రోజుల్లో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి జిల్లా వ్యాప్తంగా సమగ్ర స్కూటర్ యాత్ర నిర్వహిం చనున్నట్లు తెలిపారు.

పట్టణ నూతన కమిటీ ఎన్నిక

ఎస్ఎఫ్ఐ జమ్మలమడుగు పట్టణ అధ్యక్షులుగా రఘు రాముడు, కార్యదర్శిగా హుస్సేన్ మియా, ఉపాధ్యక్షులుగా గౌస్, నాగేంద్ర, బాషా, రాజేష్, సహాయ కార్యదర్శులుగా హరిబాబు, సమీర్, అనిల్‌కుమార్, అశోక్, ఇర్షద్, కమిటీ సభ్యులుగా హేమంత్, గంగ, ఆకాష్, సురేంద్ర, అశోక్, గురు, సాయికుమార్, వేణు, ఉదయ్, ప్రేమ్, నాగేష్, నవీన్, ఖాదర్‌బాషా, ఒబులేష్‌ను ఎన్నుకున్నారు.

నినాదాలు చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అధికారులను బెదిరించడం సరికాదు : టిడిపి

మాట్లాడుతున్న టిడిపి జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

2019లో టిడిపి ఓటమి చెందినప్పటి నుండి ఇప్పటి వరకు టిడిపి కార్యక్రమాల్లో పాల్గొనకుండా పార్టీ కష్ట సమయాల్లో అండగా ఉండకుండా ఎన్నికల ముందు వచ్చి తనకే టికెట్ ప్రకటించుకోవడం మంచిది కాదని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డిని ఉద్దేశించి టిడిపి జిల్లా అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొద్ది రోజులుగా మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ఫారెస్ట్, సబ్‌రిజిస్ట్రర్, పోలీసు శాఖపై తన వ్యక్తిగత పనుల కోసం ప్రభుత్వ అధికారులను బెదిరించడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో 25 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఉన్నారని అధికారులను బెదిరించడం వల్ల ఆ ఓట్లు అన్నీ టిడిపికి రాకుండా పోయే అవకాశం ఉందన్నారు. ఈ నాలుగున్నరేళ్లల్లో కనిపించని అవినీతి ఎన్నికల ముందే కనపడిందా అని ఆయన ప్రశ్నించారు. గతంలో అన్ని పార్టీలలో చక్కర్లు కొట్టి ఇప్పుడు టిడిపి టికెట్ తనకే అని బల్లగుద్ది చరచడం ఏంటన్నారు. 42ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉన్నానని, 37 ఏళ్లుగా టిడిపిలోనే వివిధ హోదాల్లో పని చేశానని తెలిపారు. ప్రస్తుతం జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్నానని లింగారెడ్డి తెలిపారు. పార్టీ టికెట్ ఇచ్చేది చంద్రబాబు అని పలుమార్లు లోకేష్, అచ్చెన్నాయుడు చెప్పారని గుర్తు చేశారు. ఇప్పటికైనా టికెట్ ఆశించేవారు అధిష్టానం నిర్ణయం మేరకు నడుచుకోవాలని, పార్టీ బలోపేతానికి పాటుపడాలని ఆయన సూచించారు. సానా విజయ్‌భాస్కర్ రెడ్డి, సిద్దయ్య, లాయర్ గుర్రప్ప, సుంకర వేణుగోపాల్, ఏసుదాసు పాల్గొన్నారు.

పోస్టర్స్‌ను విడుదల చేస్తున్న వైద్యులు, జెవివి నాయకులు

సైన్స్‌ను నమ్మాలి : డాక్టర్ అగస్టీన్‌రాజు

జమ్మలమడుగు రూరల్ : మూఢ నమ్మకాలను కాకుండా సైన్స్‌ను నమ్మాలని డాక్టర్ అగస్టీన్‌రాజు సూచించారు. స్థానిక కాంబెల్ ఆస్పత్రిలో మంగళవారం జెవివి మహాసభల పోస్టర్స్‌ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా జెవివి పట్టణ అధ్యక్షులు రాఘవేంద్ర మాట్లాడుతూ జెవివి మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. పట్టణ కార్యదర్శి మహేష్ నాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైన్స్ పరంగా శాస్త్రీయ విద్యా విధానం కలిగి ఉండాల న్నారు. మొదటిసారిగా జమ్మలమడుగులో సైన్స్ మహాసభ జన విజ్ఞాన వేదిక 17 మహాసభ ప్రభుత్వ గ్రంధాలయంలో జరుగుతుందన్నారు. ప్రజలు అందరూ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహాసభకు వైద్యులు, మేధావులు హాజరవుతారని అన్నారు.

నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి సూచన మేరకు ముద్దనూరు చైర్మన్ రవీంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ సమాజంలోని వివిధ వర్గాలకు విద్యార్థులకు నైతిక విలువలపై అవగాహన కలిగిస్తూ శాంతిర్యాలీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు రాజబాబు, సాంబశివారెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

నేడు ఆదిత్యా బిర్లాలో మహిళలకు ఉద్యోగావకాశాలు

పులివెందుల టౌన్ : సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా పులివెందుల ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఆదిత్యా బిర్లా కంపెనీలో మహిళలకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వల్లెపు వరప్రసాద్ కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 23న బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదురుగా ఉన్న మెప్మా కార్యాలయంలో 18-32 ఏళ్ల మధ్య మహిళలకు ప్రత్యేక జాబ్‌మేళా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎంపికైన వారికి టైలరింగ్‌లో ఉచిత శిక్షణనిచ్చి ఉద్యోగం కల్పించనున్నట్లు తెలిపారు.

'మానవత' ఆధ్వర్యంలో అన్నదానం

ఎర్రగుంట్ల : మానవతా స్వచ్ఛంద సంస్థ 19వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళ వారం పట్టణంలోని బాలాజీ నిరాశ్రయ గృహంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో మానవత చైర్మన్ రఘురామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రమణారెడ్డి, సభ్యులు గంగాధర్‌రెడ్డి, సాంబ శివారెడ్డి, షర్ఫుద్దీన్ పాల్గొన్నారు.

ముద్దనూరు : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం

మహారాజశ్రీ మొదటి అదనపు జిల్లా జడ్జి కోర్టు, కడప

M.V.O.P. No. 310/2022

చాపల నరసింహులు తండ్రి పిచ్చి పాపయ్య లేట్, బోరెడ్డి వీధి, నాగరాజుపేట, కడప టౌన్.

...పిటిషనర్

వర్సెస్

షేక్ కరీముల్లా తండ్రి అబ్దుల్ గఫూర్ డ్రైవర్, ఏపిఎస్ ఆర్టీసీ, కడప డిపో డోర్ నెంబర్ : 10/25-15, 10వ వార్డ్, ఖలీల్ నగర్, కడప టౌన్ & కడప జిల్లా.

...రెస్పాండెంట్ నెంబర్.1

పైన తెల్సిన పిటిషనర్ యాక్సిడెంట్ నష్ట పరిహారం కోరుతూ నీపై పై కోర్టులో పై పిటీషన్ దాఖలు చేసి ఉన్నారు. మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్నయెడల స్వయంగా గాని, వకీలు ద్వారా గానీ 28-08-2023వ తేదీన ఉదయం 10-30 గంటలకు హాజరై మనవి చేసుకోవలయును. లేనంతట నీ పరోక్షమున తీర్మానించబడును.

// బై ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్//

యు.వెంకట స్వామి, M.Com,LLB

పిటిషనర్ పరం అడ్వకేట్

రాజంపేట.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి : కడప వారి కోర్టులో

E.A.No. 60/2023
E.P.No. 195/2018
O.S.No. 74/2006

డి.రామిరెడ్డి, @ డి.చిన్నవెంకటరామిరెడ్డి.

...పిటిషనర్/D.Hr.

Vs

Syed Basha @ Syed Sayeed @ సయ్యద్ అక్బర్ అలి.

...రెస్పాండెంట్/J.Dr.

పై E.A.లో రెస్పాండెంటుకు పత్రికాముఖముగా నోటీసు

To,
Syed Basha @ Syed Sayeed @ సయ్యద్ అక్బర్ అలి, S/o S.మగ్దూమ్ సాహెబ్, ముస్లిం, ప్రస్తుత నివాసం 20/673, చిన్నచౌక్, కడప నగరం, వైఎస్ఆర్ కడప జిల్లా.

అను మీమీద, D.Hr. డి.రామిరెడ్డి గారు డిక్రీ మొత్తము, వగైరాలు కలిపి E.P. మొత్తమును రాబట్టుకొనుటకు పై E.P. సలుపగా, అందులో డిక్రీ షెడ్యూలును సవరణ కోరుచూ పై E.A.No.60/2023 వేయగా, సదరు E.A.లో మీ యొక్క హాజరుకు గాను వాయిదా 08.09.2023వ తేదికి వాయిదా వున్నది.కావున సదరు 08.09.2023వ తేది ఉ.గం.10.30 ని॥లకు మీరు ఖుద్దునగానీ, వకీలు ద్వారా గానీ రాజశ్రీ పై కోర్టునందు హాజరై మీకు ఏవైనా ఆక్షేపణలు/ అభ్యంతరాలు వున్న యెడల కోర్టు వారికి తెలుపుకోనంతట, పై E.A.ని మీ పరోక్షముగా తీర్మానించెదరు.

తేది: 23.08.2023

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఎమ్.సుధాకర్‌బాబ్జీ

వకీలు, కడప నగరం.

కార్మికులకు మద్దతివ్వాలని వినతి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

కార్మికుల సంక్షేమం కోసం తమకు మద్దతివ్వాలని ప్రొద్దుటూరు మున్సిపల్ కార్మికులు కోరారు. ఆ మేరకు మంగళవారం మున్సిపల్ కమిషనర్ వెంకటరమణకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి సాల్మన్ మాట్లాడుతూ కార్మికుల సమస్య పరిష్కారం కోరుతూ ఈ నెల 24న చలో విజయవాడను విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా తామెవ్వరం విధులకు హాజరవ్వలేమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు.

కమిషనర్‌కు వినతిపత్రమిస్తున్న కార్మికులు

ఐటిఐలో మిగులు సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లెలోని కందుల ఓబుల్‌రెడ్డి చారిటీస్ ఐటిఐలో చేరేందుకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఐటిఐ ప్రిన్సిపల్ ప్రసాద్‌రావు మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24కు సంబంధించి మూడవ విడతలో మిగులు సీట్లకు 10వ తరగతి పాస్, ఫెయిల్ అయిన విద్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈనెల 26లోగా ఐటిఐలో చేరేందుకు ఆసక్తిగల విద్యార్థులు ఆయా ట్రేడ్‌లకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు 31న ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. టెక్నికల్ విద్య పూర్తి చేసిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు. వివరాలకు వేంపల్లె ఐటిఐలో సంప్రదించాలని సూచించారు.

చక్రాయపేట : ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా కేంద్రంలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి మూడో విడత ప్రవేశానికి ఈనెల 27లోగా దరఖాస్తు చేసుకోవాలని ఐటిఐ ప్రిన్సిపల్ వై రాధాకృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఐటిఐని సంప్రదిస్తే ఉచితంగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయిస్తామన్నారు. అర్హత, ఆసక్తిగల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - వేంపల్లె

ఆర్‌జెయుకెటి పరిధిలోని ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటిలో చేపట్టిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో నలుగురు విద్యార్థులకు ఇంటెల్ సంస్థలో ఉద్యోగ అవకాశాలు వచ్చినట్లు ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటి డైరెక్టర్ సంధ్యారాణి తెలిపారు. మండలంలోని ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటి క్యాంపస్‌లో సాఫ్ట్‌వేర్ సంస్థ ఇంటెల్ టెక్నాలజీ కంపెనీ విద్యార్థులకు ఉద్యోగ ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. సిఎస్ఇ విభాగం నుండి రాజా మహేశ్వర్, సూరి నిఖిల్, ఇసిఇ విభాగం నుండి పల్ల రాధ, చోహాస్ అనే విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు వివరించారు. వీరికి ఇంటర్న్‌షిప్ కాలం నుంచి రూ.40 వేలు వేతనం ఇవ్వనున్నట్లు చెప్పారు. ఇంటెల్ కంపెనీకి ఎంపికైన విద్యార్థులను ఆర్‌జెయుకెటి ఛాన్సలర్ కెసి రెడ్డి, వైస్ ఛాన్సలర్ విజయ్‌కుమార్, డైరెక్టర్ సంధ్యారాణి, ప్లేస్‌మెంట్ అధికారులు నాగరత్న కిషోర్, సుందర్, రవిబాబుతోపాటు అధ్యాపకులు అభినందించారు.

ట్రిపుల్‌ఐటి పరిపాలనాధికారుల నియామకం

ప్రజాశక్తి - వేంపల్లె

ఆర్‌జెయుకెటి యూనివర్సిటీ పరిధిలోని ఇడుపులపాయ ట్రిపుల్ ఐటి పరిపాలనాధికారులుగా రమేష్, కోటేశ్వరిని నియమిస్తూ డైరెక్టర్ సంధ్యారాణి ఉత్తర్వులు జారీ చేశారు. ట్రిపుల్‌ఐటి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అధికారిగా ఎంఎంఇ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.రమేష్‌ను నియమించగా, ట్రిపుల్‌ఐటి ఆర్థిక అధికారిణిగా కెమికల్ ఇంజినీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డీఎస్ కోటేశ్వరిని నియమించారు. ఈ ఉత్తర్వులు వెంటనే అమల్లోకి వస్తాయని డైరెక్టర్ సంధ్యారాణి తెలిపారు.

రమేష్

కోటేశ్వరి

25న చలో విజయవాడ : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

రోజూ రోజుకూ పెరుగుతున్న నిరుద్యోగం సమస్యపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును నిరసిస్తూ 'నిరుద్యోగం-పరిష్కార మార్గాలు' అనే అంశంపై ఈనెల 25న చలో విజయవాడ చేపట్టినట్లు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. జాతీయ సదస్సు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఉద్యోగి సదస్సుకు హాజరుకావాలని ఆయన కోరారు. ఆ మేరకు మంగళవారం స్థానిక ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు ఉదయ్, రాజు, సురేంద్ర, శామ్యూల్, శ్రీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE :: KADAPA

S.O.P.No. 08/2023

1.Shaik Aatika Tabassum, D/o.late Mulla Mumtaz Begum, Housewife, W/o. Shaik Mohammad Iliyas, Muslim, Aged about 48 years, R/at D.No.1/163-A, Edigapallem, Rajampeta Town.
2. Shaik Asiya Kauser, D/o.late Mulla Mumtaz Begum, Housewife, W/o. late Shaik Sharief, Muslim, Aged about 43years,R/atD.No.54/24-4-1-11, Nabikota, Kadapa city.
3. Shaik Shaher Banu, D/o.late Mulla Mumtaz Begum, Teacher, W/o. Shaik Mohammad Rafi, Muslim, Aged about 41 years, R/at D.No.3/120, Podigari St., Chennur(M), YSR Dist.
4. Shaik Noorjahan, D/o.late Mulla Mumtaz Begum, Housewife W/o.Mohamed Ibrahim, Muslim, Aged about 39 years, R/at D.No.78, Gavrasa mudrakaval Hosur, Chitradurga, Karnataka.

...Petitioners

VERSUS

- NIL - ...Respondent

S.O.Pలో జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావత్‌మంది ప్రజానీకానికి తెలియజేయడం యామనగా, పై పిటిషన్ లో కనపరిచిన ముంతాజ్ బేగం పిటిషనర్లకు తల్లి కావాలయాను. పిటిషనర్ల తల్లి ముంతాజ్ బేగం జీవించియున్న కాలంలో పిటిషన్ షెడ్యూలులో కనపరిచిన మ్యూచువల్ ఫండ్స్‌ను నామినీ చూపించకుండా కొని ఉన్నారు. తర్వాత 08.01.2018 వ తేదీన ముంతాజ్ బేగం చనిపోయినారు. చనిపోయిన ముంతాజ్ బేగం యొక్క పిటిషన్ షెడ్యూలులో కనపరిచిన మ్యూచువల్‌ఫండ్స్ అమౌంట్ ను పిటిషనర్లు తీసుకొనుటకు యూనిట్ ట్రస్ట్ అఫ్ ఇండియా ఆఫీస్ మరియు SBI మ్యూచువల్‌ఫండ్స్ ఆఫీస్ వారిని సంప్రదించగా సక్సెషన్ సర్టిఫికెట్ తెచ్చుకోమని చెప్పినారు. కావున పిటిషనర్లు పై రాజశ్రీ కోర్ట్ నందు S.O.P. No.08/2023 ఫైల్ చేసియున్నారు. సదరు SOPలో ఎవరికైనా ఎవైనా ఆక్షేపణలు/ అభ్యంతరాలు వున్నయెడల రాజశ్రీ కడప ప్రనిసిపాల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ నందు 15.09.2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు ఖుదున గాని లేదా న్యాయవాది ధ్వారా గాని హాజరై మనవి చెసుకొనవలెను.

SCHEDULE

Outstanding mutual funds final amount at the date of transmission to petitioners related
1.1100 mutual funds units present in Unit Trust of India under Master Equity Plan-1993 vide Regd. Folio No.51032866746and Cert. No.9330022787 which stands in the name of petitioners mother Mumtaz Begum. Now, as on today current value of the said mutual funds are of Rs.3,51,675/-.
2. 1500 mutual funds magnums/units present in SBI mutual Funds under Magnum Multiplier Plus-1993 vide Regd. Folio No.0753294 which stands in the name of petitioners mother Mumtaz Begum. Now, as on today current value of the said mutual funds are of Rs.4,00,840/-

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

SHAIK ARSHAD
Advocate, Kadapa City.
Cell No.7013284288.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL DISTRICT JUDGE :: KADAPA

G.W.O.P.No. 27/2023

1.Pathan Nasima Kanam,W/o.Late Patan Vazeer Khan,Aged about 48 years, House wife,
2.Patan Thayub Khan, aged about 14 years,
3.Pathan Ruksana Kanam, aged about 11 years,
(Petitioners are Muslims. Petitioner No.1 is represented on behalf of Petitioner No.2 & 3 as their Mother & Natural guardian and they are within care and custody of the petitioner No.1 at D.No.10/31-A, Jandaman St., Nagireddipalli(V), Nandalur(M), Annamaiah District, A.P.

...Petitioners

VERSUS

- NIL - ...Respondent

GWOPలో జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావత్‌మంది ప్రజానీకానికి తెలియజేయడం ఏమనగా, నా కక్షిదారులైన శ్రీమతి పఠాన్ నసీమఖానం తన ఇద్దరు మైనర్స్ వర్డ్స్ సంరక్షణకర్తగా, మైనర్స్ యొక్క పిటీషన్ షెడ్యూలులో కనపరిచిన ఆస్తిలో పిటిషనర్ నెంబర్ 2 కు సంబంధించిన 2/7 వంతు భాగపు ఆస్తిని మరియు పిటిషనర్ నెంబర్3 కు సంబంధించిన 1/7 వంతు భాగపు ఆస్తిని విక్రయించి, ఫలితమును వారి యొక్క భవిషత్ భాగోలులకు వాడుకొనుటకు పర్మిషన్ కోరుచు పై GWOP ఫైల్ చేసియున్నారు. సదరు GWOPలో ఎవరికైనా ఎవైనా ఆక్షేపణలు/ అభ్యంతరాలు వున్నయెడల పై రాజశ్రీ కోర్ట్ వారికి 04-09.2023 వ తేదీన ఉదయం 10.30 గంటలకు ఖుదున లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై లిఖితపూర్వకముగా తెలుపుకోవలయును.

SCHEDULE

Item No.1:- The property land is situated in Kadapa District, Kadapa Rural Sub- District, Kadapa Municipal Corporation area, Palampalli village filed in Survey No.554, with an extent of Ac. 1.62 cents along with all easement rights including joint rights in canals & Rasthas bounded with following boundaries :-
East: Remaining Land in Sy.No.554, West:Canal/Kaluva, North: Lands related Sy. No.555/12A and 12 B, South: Land of Soma Subba lakshumamma.
Item No.2:- The property land is situated in Kadapa District, Kadapa Rural Sub- District, Kadapa Municipal Corporation area, Palampalli village filed in Survey No.555/12A, with an extent of Ac. 0.28 cents along with all easement rights including joint rights in canals & Rasthas bounded with following boundaries :-
East: Land related Sy.No.555/12B, West:Canal/Kaluva, North: Remaining Land of this Survey number, South :Land in Sy.No.554.
Item No.3:- The property land is situated in Kadapa District, Kadapa Rural Sub- District, Kadapa Municipal Corporation area, Palampalli village filed in Survey No.555/12B, with an extent of Ac. 0.32 cents along with all easement rights including joint rights in canals & Rasthas bounded with following boundaries :-
East:Canal/Kaluva and Rachinaayapalli road, West: Land in Sy.No.555/12B, North:Land of Kokatam Narasimhacharya, South: Land in Sy.No.554.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

SHAIK ARSHAD
Advocate, Kadapa City.
Cell No.7013284288.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం

43వ వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ఎడివిటి ఫీచర్ - ప్రొద్దుటూరు/ కమలాపురం

బుధవారం 23-8-2023

ప్రజలతో ప్రజాశక్తి

'ప్రతి అక్షరం ప్రజల పక్షం' అంటూ ప్రజాశక్తి దినపత్రిక 43వ వసంతంలోకి ప్రవేశించింది. 1981 ఆగస్టు ఒకటో తేదీన ప్రజాశక్తి దినపత్రికగా వెలువడింది. 1980వ దశకంలో తెలుగునాట సాగిన అఖిలపక్ష రైతు ఉద్యమం, తదనంతరం ఎగసిన కాంగ్రెస్ వ్యతిరేక వెల్లువకు ఆలంబనగా నిలిచింది. 90వ దశకంలో దేశవ్యాప్తంగా వచ్చిన నయా ఉదారవాద విధానాలు, వాటితోపాటే రాష్ట్రంలో ప్రపంచబ్యాంకు సంస్కరణలతో ప్రజలకు కలుగుతున్న నష్టాన్ని, రానున్న ప్రమాదాల గురించి వివరించింది. వినాశకర విధానాలకు వ్యతిరేకంగా పోరాడే కార్మిక, కర్షకులకు, విస్తార ప్రజా సమూహాలకు మద్దతుగా నిలిచింది. 2000 దశకంలో పాలకులు బషీర్‌బాగ్‌లో, ముదిగొండలో తూటాల వర్షం కురిపించి నిండు ప్రాణాలను బలిగొన్నా, ఆ ఉద్యమాలన్నింటిలోనూ ప్రచారాందోళన సాధనంగా ప్రజాశక్తి తనవంతు పాత్ర పోషించింది.

దేశంలో నయా ఉదారవాద విధానాలకు తోడు మతతత్వ శక్తులూ పెరిగాయి. ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య విద్వేష సృష్టికి మతోన్మాదులు అయోధ్య మొదలు వారణాసి, మధుర వరకు అనేక వివాదాలను లేవనెత్తి రావణకాష్టాన్ని రగిలిస్తున్నారు. కార్పొరేట్ మతతత్వ కూటమి పాలనలో ప్రజాస్వామ్యం, స్వావలంబన, లౌకికతత్వం, సామాజిక న్యాయం హరించి వేయబడుతున్నాయి. రాజ్యాంగానికి (మిగతా...2లో)

గడప గడపలో అభివృద్ధి

- రూ.రెండు వేల కోట్లతో అభివృద్ధి పనులు
- డిసెంబర్‌లో ఆర్కిటెక్చర్ యూనివర్శిటీ పనులు
- ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు రహదారుల విస్తరణ
- కడపలో పారిశ్రామిక విప్లవం తథ్యం
- బ్రహ్మసాగర్ నుంచి తాగునీరు
- స్పోర్ట్స్‌హబ్‌గా తీర్చిదిద్దుతాం

డిప్యూటీ సిఎం ఎస్.బి. అంజాద్‌బాషా

కడప గడపలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక రంగాల వరకు ఆశించిన మేర పురోగతి కనిపిస్తోంది. కడపలో సుమారు రూ.రెండు వేల కోట్లతో అభివృద్ధి పనులు పరుగులు తీస్తున్నాయి. మొదటగా ట్రాఫిక్ సమస్య క్రమబద్ధీకరణలో భాగంగా రహదారుల విస్తరణ దగ్గర నుంచి కార్పొరేషన్‌లో అత్యాధునిక ఎస్‌టిపి ఏర్పాటు, బుగ్గవంక సుందరీకరణ పనులు, దేవునికడప, పుట్లంపల్లి చెరువులు అభివృద్ధి కళను సంతరించుకున్నాయి. కడపలో డిసెంబర్ నాటికి జిజి హెచ్ సూపర్‌స్పెషాలిటీ సేవల మొదలుకుని కొప్పర్తిలో డిక్సన్ పరిశ్రమల ఉత్పత్తులు, గోపవరంలో ప్లైవుడ్ పరిశ్రమ ఉత్పత్తులు, ఆర్కిటెక్చర్ యూనివర్శిటీ శంకుస్థాపన వరకు అభివృద్ధి పనులు చేపట్టిన సంగతి తెలిసిందే. కడప నగర తాగునీటి, కొప్పర్తి పారిశ్రామిక నీటి అవసరాలను అధిగమించడానికి బ్రహ్మసాగర్ నుంచి తాగునీటి సరఫరా చేయడానికి జీవో జారీ చేయించామని, ఫలితంగా గ(క)డప గడపలో తాగునీరు పుష్కలంగా లభించనుం దని పేర్కొంటున్న డిప్యూటీసిఎం ఎస్.బి.అంజాద్‌బాషాతో ప్రజాశక్తి ముఖాముఖి..

2లో

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

ప్రజలతో ప్రజాశక్తి

(మొదటి పేజీ తరువాయి)

ముప్పు ఏర్పడింది. నిరంకుశ ధోరణులు ప్రబలుతున్నాయి. అటవీ హక్కులకు పాలకులు తూట్లు పొడుస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు, దేశానికి తీవ్ర హాని కలిగించే పరిణామాలన్నింటిపైనా పాఠకులకు ముందస్తు సమాచారాన్ని అందించడంలో ప్రజాశక్తి ముందుంది. దేశ సమైక్యత, సమగ్రత పరిరక్షణకు, ప్రజల ఐక్యతను కాపాడడం కోసం అన్ని సందర్భాల్లోనూ నికరంగా నిలిచింది.

భాషా ప్రయుక్త రాష్ట్రాలను విచ్ఛిన్నం చేయరాదన్న సూత్రబద్ధ వైఖరికి కట్టుబడిన ప్రజాశక్తి, ఆంధ్రప్రదేశ్ విభజనను వ్యతిరేకించి సమైక్యత కోసం నిలబడింది. అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు కూడబలుక్కొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ముక్కలు చేశాయి. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ, కడప ఉక్కు, విశాఖ రైల్వేజోన్... ఇలా ఎన్నో హామీలిచ్చినా అవి నీటి మీద రాతలుగా మారాయి. ఈ రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న కేంద్ర పాలకులను దోషులుగా నిలపడంలోనూ, రాష్ట్రంలోని పాలక, ప్రధాన ప్రతిపక్ష పార్టీల అవకాశవాద వైఖరిని ఎండగట్టే విషయంలోనూ ప్రజాశక్తి ముక్కుసూటిగా వ్యవహరిస్తోంది. విద్యుత్ ఛార్జీలను పెంచితే అది 1999లో గానీ, 2022లో గానీ పాలకుల విధానాలను, సంస్కరణల పేరిట సాగుతున్న దోపిడీని ప్రజలకు వివరించింది. ఇటీవల చెత్త పన్ను, ఆస్తి పన్ను పేరిట వేస్తున్న భారాలను ప్రతిఘటించడానికి జనానికి సమాచారాన్ని ఇవ్వడంలో ముందుంది. తరగతుల విలీనం పేరిట విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలు, వాటి పర్యవసానాలను ప్రజల ముందుంచింది. తమ హక్కుల సాధనకు ఉద్యమించే ఉద్యోగ, ఉపాధ్యాయులు, చిరువ్యాపారులు, మహిళలు, విద్యార్థి, యువజనలకు బాసటగా నిలుస్తోంది.

భారత స్వాతంత్ర్యానికి 75 ఏళ్లు నిండిన సందర్భంగా దేశవ్యాప్తంగా ఉత్సవాలు జరుగుతున్నాయి. మహనీయుల త్యాగాలతో, ప్రజల పోరాటాలతో సాధించుకున్న స్వాతంత్ర్యానికి కార్పొరేట్, మతతత్వ శక్తుల మూలంగా ముప్పు ఏర్పడింది. మహత్తర స్వాతంత్ర్య పోరాటంలోనూ ప్రజాశక్తి పాలుపంచుకుంది. 1942లోనే పత్రిక ప్రారంభమైనా పాలకులు నిషేధం విధించడంతో నిలిచిపోయింది. తిరిగి 1968లో వారపత్రికగా వెలువడింది. 1981 ఆగస్టు ఒకటో తేదీ నుంచి దినపత్రికగా దినదినాభివృద్ధి చెందుతూ ప్రస్తుతం ఎనిమిది కేంద్రాల నుంచి వెలువడుతోంది.

భరతమాత ముద్దుబిడ్డ పుచ్చలపల్లి సుందరయ్య చొరవతో పత్రిక స్థాపన, వ్యవస్థాపక సంపాదకునిగా మోటూరు హనుమంతరావు వేసిన పునాది, పత్రికను విస్తరింపజేయడంలో ఎనలేని కృషి సల్పిన కొరటాల సత్యనారాయణ వంటి మహామహులు, వారి సహచరులు చూపిన మహత్తర మార్గంలోనే ప్రజాశక్తి నడుస్తోంది. పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషుల విశేష ఆదరణ వల్లనే కోవిడ్ విపత్తుతో సహా అనేక ఒడిదుడుకులను అధిగమిస్తూ ఈ ప్రస్థానం అప్రతిహతంగా సాగుతోంది. ముమ్ముందు ఇంతకన్నా మిన్నగా ఆదరించి, ఆశీర్వదించాలని మనవి చేస్తున్నాం.

(బి.తులసీదాసు)

గడప గడపలో అభివృద్ధి

కార్పొరేషన్ అభివృద్ధి తీరుతెన్నుల్ని వివరించండి?

75 ఏళ్ల కడప నగర చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా అభివృద్ధి పరుగులు పెడుతోంది. సుమారుగా రూ.రెండు వేల కోట్లతో కూడిన అభివృద్ధి పనులు పట్టాలెక్కనున్నాయి. ఇందులో కొన్ని అమలు దశల్లో ఉన్నాయి. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కడపలో రిమ్స్‌ను నిర్మించారు. ఆయన కుమారుడు ప్రస్తుత ముఖ్యమంత్రి సుమారు రూ.379 కోట్లతో రిమ్స్‌ను సూపర్‌స్పెషాలిటీగా అప్‌గ్రేడ్ చేయడం దగ్గర నుంచి కేన్సర్‌కేర్, సైక్రియాటిక్, మెటర్నిటీ బ్లాక్‌లతోపాటు మరోబ్లాక్ నిర్మాణాలను డిసెంబర్ నాటికి పూర్తి చేయనున్నారు. రాబోయే డిసెంబర్‌లో ఆర్కిటెక్చర్ యూని వర్శిటీకి శంకుస్థాపన చేయనున్నారు. కొప్పర్తి పారిశ్రామికవాడలో 500 ఎకరాలను అభివృద్ధి చేసి పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షిం చుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నాం. ఇటీవల ముఖ్యమంత్రి రూ.12 కోట్లతో రాజీవ్‌మార్గ్, పార్కులను ప్రారంభించిన సంగతి తెలిసిందే.

ట్రాఫిక్ క్రమద్ధీకరణ ప్రణాళికల గురించి తెలపండి?

ట్రాఫిక్ సమస్య పెరుగుతోంది. ఆరు రహదారుల విస్తరణకు ప్రణాళికల్ని రచించడమైంది. మహవీర్ సర్కిల్ నుంచి రిమ్స్ రహదారి, రైల్వేస్టేషన్ రహదారి విస్తరణ పనుల్ని పూర్తి చేశాం. మిగిలిన నాలుగింట్లో అంబేద్కర్ సర్కిల్ నుంచి వై జంక్షన్, పొట్టి శ్రీరాముల సర్కిల్ నుంచి అన్నమయ్య సర్కిల్, శ్రీకృష్ణ దేవరాయ సర్కిల్ నుంచి దేవుని కడప, మాసాపేట సర్కిల్ నుంచి రింగ్ రోడ్డు విస్తరణ పనులు వేగంగా ముందుకెళ్తున్న సంగతి తెలిసిందే.

నగర ముంపు నివారణ చర్యలేమిటి?

ప్రతి ఏటా వర్షాకాలంలో కడప నగరంలోని లోతట్టు ప్రాంతాలన్నీ ముంపునకు గురవుతోంది.. వరద నీటి ముంపు నివారణకు ఉద్దేశించి నగరంలో రూ.70 కోట్ల వ్యయంతో నాలుగు స్ట్రోమ్‌వాటర్ డ్రెయిన్ల ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశాం. ఆనతికాలంలోనే వరద నీటి ముంపు నుంచి విముక్తి లభించే అవకాశం ఉంది. ఇప్పటికే తాత్కాలిక చర్యల కారణంగా వరద నీరు నిల్వ లేకుండా చేయడంలో కొంతమేర సఫలీకృతం కావడమైంది.

బుగ్గవంక సుందరీకరణ సాకారమెప్పుడో?

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ మరణం తర్వాత బుగ్గవంక సుందరీకరణ పనులు నిర్లక్ష్యానికి గురయ్యాయి. వైసిపి అధికారంలోకి రావడంతో

రూ.55 కోట్లతో టెండర్లు పిలిచి పనులు పట్టాలెక్కించడమైంది. 90 శాతం పనుల్ని సైతం పూర్తి చేశాం. బుగ్గవంకను ప్లాంటేషన్, బ్యూ టిఫికేషన్ ఆఫ్ మోడల్ ప్రకారం సుందరీకరణగా తీర్చిదిద్దుతాం. కడప నగరాన్ని ముంపు ప్రమాదం నుంచి గట్టెంచడానికి అవ సరమైన చర్యలు తీసుకోవడమైంది.

దేవునికడప, పుట్లంపల్లి చెరువు పనుల పురోగతి ఎలా ఉంది?

దేవునికడప చెరువును ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి పరచడానికి అవసరమైన చర్యలు తీసుకున్నాం. టెండర్లు పిలిచి ఎర్త్‌వర్క్ పనులు చేపట్టాం. పుట్లంపల్లి చెరువును అభివృద్ధికి టెండర్లు పిలిచి పనులు చేపట్టాం. చెరువులను మరింత అభివృద్ధి చేసేందుకు అదనపు నిధుల మంజూరు చేయాలనే ఆలోచన చేస్తున్నాం.

దాహార్తి నివారణ చర్యలేమిటి?

కడప కార్పొరేషన్ దాహార్తిని తీర్చడానికి ఉద్దేశించి బ్రహ్మసాగర్ రిజర్వాయర్ నుంచి 1.5 టిఎంసి నీటి సరఫరా నిమిత్తం జీవో జారీ చేయడమైంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.570 కోట్లతో పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేశారు.. అమృత్ పథకం కింద నగరంలో 134 ఎల్ఎస్ఆర్‌ల నిర్మాణం, రూ.350 కోట్లతో పాత పైప్ లైన్ రీప్లేస్‌మెంట్ నిమిత్తం చేయనున్నాం. ఫలితంగా గడప గడపకూ తాగునీటి భరోసా లభించనుంది.

స్పోర్ట్‌కాంప్లెక్స్ ఏర్పాటుపై మీరేమంటారు?

రూ.ఐదు కోట్ల వ్యయంతో మున్సిపల్ స్టేడియంలో మౌలిక వసతులు కల్పించనున్నాం. ఇండోర్ స్టేడియంలో జిమ్ ఏర్పాటు, స్కేటింగ్ జిమ్ ఆధునికీకరణ చేస్తాం. మరో రూ. ఐదు కోట్ల వ్యయంతో హాకీ ఆస్ట్రాటిక్స్ ఏర్పాటు చేయడంపై దృష్టి సారించాం.

మౌలిక వసతుల కల్పనపై మాట్లాడండి?

కార్పొరేషన్ పరిధిలో రూ.55 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులకు టెండర్లు పిలిచాం. మిగిలిన జోన్లలో డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నాం. రూ.36 కోట్లతో అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ఎస్‌టిపి ప్లాంట్ ఏర్పాటు చేయనున్నాం. రూ.150 కోట్లతో మౌలిక వసతులను కల్పించనున్నాం. సిమెంట్ రోడ్లు, డ్రెయినేజీలు, ఇతర అభివృద్ధి పనులు చేపడుతున్నాం.

ప్రజారోగ్య పరిరక్షణ గురించి చెప్పండి?

కార్పొరేషన్‌లో 10 యుహెచ్‌సిలను ఏర్పాటు చేశాం. రూ.కోటితో ఒక్కో యుహెచ్‌సి భవనాన్ని నిర్మించాం. యుహెచ్‌సిలోనే టెస్టింగ్‌ల్యాబ్ సదుపాయాన్నీ ఏర్పాటు చేశాం. వైద్యుడు సహా 14 మంది పారామెడికల్స్‌ను కేటాయించడమైంది. కడప నగరంలో ప్రజారోగ్యానికి పెద్దపీట వేయడమైంది.

హజ్‌హౌస్ ఎప్పుడు అందుబాటులోకి రానుంది?

రూ.10 కోట్లతో హజ్‌హౌస్ బ్యాలెన్స్ పనుల నిర్మాణ పనులకు ప్రతిపాదనలు పంపించాం. జీవోను జారీ చేశాం. మిగిలిపోయిన 30 శాతం పనుల్ని డిసెంబర్ నాటికి పూర్తి చేయాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నాం.

నియోజకవర్గ అభివృద్ధికి సిఎం ప్రత్యేక చొరవ

మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరులో రూ.34 కోట్లతో ఆరు ఎకరాల్లో వంద పడకల ఆస్పత్రి నిర్మాణానికి, మైదుకూరు ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. ఆ పనులను త్వరలో ప్రారంభించేందుకు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాబోతున్నట్లు తెలిపారు. 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడుతూ మైదుకూరు నియోజకవర్గ ప్రజల కోసం వంద పడకల ఆస్పత్రిని అన్ని రకాల వసతులతో అందు బాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తు న్నామన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని గగ్గితిప్ప దగ్గర అయిదెకరాల్లో రూ.1.15 కోట్లతో నూత నంగా పశువుల సంతను మౌలిక వసతులతో నిర్మాణం చేపట్టామన్నారు. పాత సంత స్థలంలో రోడ్డు వెంబడి రూ.60 లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్ గదులు, సంత లోపలి వైపు రూ.75 లక్షలతో రైతు బజారును ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా నియోజకవర్గ పరిధిలో 83 సచివాలయాల పరిధిలో 82,500 గృహాలకు వెళ్లగలిగామన్నారు. ప్రజలకు అవసరమైన 36,550 ధ్రువీకరణ పత్రాలను అందిం చామన్నారు. రాబోయే ఏడాదిలో మైదుకూరును మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నడూ లేనివిధంగా ఇనుపుట్ సబ్సిడీ మైదుకూరు నియోజకవర్గానికి రూ.40కోట్లు, పంటలబీమా రూ.72 కోట్లు రైతులకు మంజూరైందన్నారు. మున్సిపాలిటీలో కొన్నిచోట్ల డ్రయినేజీ సమస్య ఉందని, త్వరలోనే రూ.120 కోట్లతో డ్రయినేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. అందులో భాగంగా పలు వార్డులలో సిమెంట్ రోడ్లు, డ్రైన్‌ల పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. అన్ని వర్గాల ప్రజలకు పథకాలను సీఎం జగన్ అమలు చేయడం వల్ల రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిం దన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిన ముఖ్యమంత్రి సీఎం జగన్ మాత్రమే అన్నారు. మైదుకూరు మున్సి పాలిటీ పరిధిలో 2,510 మందికి గృహాలు మంజూరు చేశామన్నారు. మైదుకూరు పరిధిలో నిర్మిస్తున్న జగనన్న కాలనీ ఒక పెద్ద టౌన్ షిప్‌గా మారబోతుందన్నారు. డ్రెయినేజీ కాలువలపై ఉన్న ఆక్రమణలను తొలగించి, ఆధునీకరణ పనులు చేపడతామన్నారు. నియోజకవర్గ వ్యాప్తం గా ఆర్అండ్‌బి రోడ్లకు మహర్దశ వచ్చిందన్నారు. రెండవ విడతలో పెండింగ్‌లో ఉన్న రోడ్లను కూడా నిర్మించేందుకు చర్యలు తీసుకుం టున్నామన్నారు. గతంలో నిర్లక్ష్యం చేసిన అన్ని రోడ్లకు రూ.కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి చేశామన్నారు. గత నాలుగేళ్లుగా కెసి, తెలుగుగంగ కాలువలకు సకాలంలో నీటిని విడుదల చేశామన్నారు. ఈ ఏడాది జులై 1న తెలుగుగంగ నీటిని విడుదల చేశామన్నారు. కెసి కాలువకు సాగు నీరు విడుదలకు కృషి చేస్తామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 83 సచివాలయాలకు గానూ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లను దాదాపు పూర్తి చేశామన్నారు. రజకులకు వైఎస్ జగన్ ప్రభుత్వం 150 యూనిట్ల వరకు ఉచిత కరెంటును అందిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే బిసిల్లో వెనుకబడిన మరో 40 కులాలకు 100 యూనిట్ల ఉచిత కరెంటు పథకానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దొమ్మర, గంగిరెద్దుల, పట్రా తదితర కులాల వారు స్థానిక ట్రాన్స్ కో సిబ్బందిని కలిసి దరఖాస్తు చేసుకుంటే ఉచితంగా విద్యుత్ పొందవచ్చన్నారు.

తొమ్మిదవ శతాబ్దపు విగ్రహం గుర్తింపు

ప్రజాశక్తి–చాపాడు

తొమ్మిదవ శతాబ్దపు వీరగల్లు విగ్రహాన్ని వన్నూరమ్మ పుస్తక రచయిత బొమ్మిశెట్టి రమేష్ గుర్తించారు. ఈ విగ్రహం మైదుకూరు మండలం ఉత్సలవరం గ్రామానికి సమీపంలో ఉన్న మోటుగుట్ట వద్ద సారక నరసింహులు పొలాలలో గుర్తించారు. విగ్రహం గురించి కడప జిల్లా పురాతన శాసనాల పరిశోధకుడు అవధాని ఉమామహేశ్వర శాస్త్రి, యోగి వేమన యూనివర్సిటీ విశ్రాంత చరిత్ర ఆచార్యులు సాంబశివరెడ్డికి తెలుపగా వారు వాటిని నిశితంగా పరిశీలించి వీరగల్లు విగ్రహంలో స్త్రీ, పురుషుడు ఉన్నారని తెలిపారు. స్త్రీ అప్సర రూపంలో ఎడమ వైపు ఉండగా పురుషుడు కుడివైపున కనిపిస్తున్నాడని గుర్తించామన్నారు. విగ్రహం లోని వారు ప్రత్యాలీడ (పురుషుని ఎడమ కాలు ముందుకు, కుడి చెయ్యి వెనక్కి) భంగిమలో ఉన్నారన్నారు. విగ్రహంలో స్త్రీ, పురుషుల మధ్య చంద్రుడు ఉన్నారని తెలిపారు. పురుషునికి ఎడమ చేతి పైన సూర్య భగవానుడు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఆ కాలంలో పులితో పోరాడి చంపి, చనిపోయిన వీరునికి గుర్తుగా ఈ విగ్రహాన్ని ప్రతిష్టించే వారని చెప్పారు.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...
ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం వార్తా కథనాలను ప్రజాశక్తి దినపత్రిక నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ప్రజాశక్తి పాఠకులకు, సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ఇవే మా శుభాకాంక్షలు.
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం
ప్రజాశక్తి అభిమాని, చాపాడు.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ, ప్రజల పక్షాన నిలిచి నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు
డా॥ ఎస్.లక్ష్మీనరసయ్య
M.S.,(AIIMS), FAIS., FICS.,
SRINIVASA NURSING HOME
7/304 Holmespeta, Proddatur. Ph: 08564-252906.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో ప్రజాశ్రేయస్సే పరమావధిగా, కార్మికవర్గ, ప్రజాగొంతుకై నినదిస్తూ వాస్తవాలను వెలుగులోకి తెస్తూ, నినదిస్తూ నేడు 43వ వసంతంలోకి అడుగిడుతున్న ప్రజాశక్తి దినపత్రిక విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు
బి.నరసింహులు
పార్లే బిస్కెట్ డీలర్, పెండ్లిమర్రి మండలం.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
"ప్రతి అక్షరం - ప్రజల పక్షం" అన్న నినాదంతో నిజాలను నిర్భయంగా వ్రాస్తూ, కార్మికులు, కర్షకులు, ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా నిలుస్తున్న ప్రజాశక్తి నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా 'ప్రజాశక్తి' యాజమాన్యానికి, సిబ్బందికి, రిపోర్టర్లకు, పాఠకులకు, అభిమానులకు శుభాకాంక్షలు.
ఉదయభాస్కర్ రాజు
తహశీల్దార్,
పెండ్లిమర్రి మండలం.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో ప్రజాశ్రేయస్సే పరమావధిగా, కార్మికవర్గ, ప్రజాగొంతుకై నినదిస్తూ వాస్తవాలను వెలుగులోకి తెస్తూ, నినదిస్తూ నేడు 43వ వసంతంలోకి అడుగిడుతున్న ప్రజాశక్తి దినపత్రిక విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు
కె.రామసుబ్బారెడ్డి
పెండ్లిమర్రి, వైఎస్ఆర్ కడప జిల్లా.



ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో అక్షరమే ఆయుధంగా ప్రగతి పథంలో పయనిస్తున్న దినపత్రిక ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి ఇవే మా శుభాకాంక్షలు
Dr. K SREENIVASULU
M.A., M.Phil.,Ph.D., B.Ed.,
HEAD MASTER, ZPH SCHOOL, VALLUR.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో అక్షరమే ఆయుధంగా ప్రగతి పథంలో పయనిస్తున్న దినపత్రిక ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి ఇవే మా శుభాకాంక్షలు
గున్నంపాటి వెంకటరమణ
రాష్ట్ర మాలమహానాడు వైస్ ప్రెసిడెంట్,
బీసీ కాలని, ఖాజీపేట.





గ్లోబలైజేషన్

అద్దేపల్లి రామమోహన్ రావు

'అంతర్జాతీయ వ్యాపార
తుఫానులో
సొంత ముద్ర చెరిగిపోయిన
వింత వస్తువును నేను
మనిషి స్థానంలో
వస్తువునారాధిస్తున్న
కొనుగోలు దారుణ్ణి నేను
నిన్న నేను నా అవసరానికే
వస్తువులు కొన్నాను
నేడు నేను నా స్థాయి
కోసం వస్తువులు
కొంటున్నాను
రేపు నేను ఒక వస్తువుని
కావడం కోసం
జీవితాన్ని అమ్ముకుంటాను'

గురుజాడ అప్పారావు

'మనిషి చేసిన రాయిరప్పకి
మహిమ కలదని
సాగిమొక్కుచు
మనుషులంటే రాయి
రప్పల
కన్న కనిష్టం
గాను చేస్తావేల బేలా
దేవుడెకడో దాగెనంటూ
కొండకోనల వెతుకులాడే
వేలా?
కన్ను తెరిచిన కనబడడో
మనిషి మాత్రుడి
యందులేడో
యెరిగి కోరిన కరిగి
యీడో ముక్తి?



నాణ్యతకు మారుపేరు ఈశ్వర్ ఫ్లయాష్ బ్రిక్స్

యజమాని బంగారు సుదర్శన్‌రెడ్డి

ప్రజాశక్తి - వల్లూరు

వ్యాపారంలో నాణ్యత తగ్గకుండా వినియోగదారులకు సరసమైన ధరలకే బ్రిక్స్ అందిస్తున్నామని ఈశ్వర్‌ఫ్లయాష్ యజమాని బంగారు సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక కడప తాడిపత్రి జాతీయ రహదారి పాపాఘ్ని నదికి సమీపంలో సుమారు 8 ఏళ్లుగా ఇటుకల వ్యాపార రంగంలో కొనసాగుతున్నానని చెప్పారు. నాణ్యత కలిగిన ఇటుకలను ఆర్డర్లపై వినియోగదారులకు అందిస్తున్నామని చెప్పారు. వినియోగదారులకు మిషన్ల సహాయంతో తగిన సమయంలో అందిస్తూ వారి ఆదరణతో తక్కువ ధరలకే అందించడమే ఈశ్వర్ బ్రిక్స్ ముఖ్య ఉద్దేశమన్నారు. అందరి ఆదరణతో వినియోగదారులకు మన్నికలైన బ్రిక్స్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వ్యాపారంతోపాటు పలువురికి ఉపాధి కల్పిస్తున్నామని చెప్పారు. తమ వద్ద ఇటుకలతోపాటు రింగులు కూడా ఆర్డర్లపై అందిస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకూ ఈశ్వర్‌ఫ్లయాష్ నాణ్యతలో రాజీపడకుండా వినియో గదారులకు సరసమైన ధరలకు అందిస్తున్నామని తెలిపారు. వినియోగదారుల, ప్రజల ఆదరభిమానాలతో వ్యాపార రంగంలో ముందుకెళ్తున్నామని పెద్దప్పుకు చెందిన బంగారు సుదర్శన్‌రెడ్డి తెలిపారు.

గండికోట అందాలు చూడతరమా...!

ప్రజాశక్తి జమ్మలమడుగు రూరల్/ జమ్మలమడుగు టౌన్

జిల్లాలోని జమ్మలమడుగు మండలానికి 15 కిలో మీటర్ల దూరంలో ఉన్న గండికోట అందాలు పర్యాటకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. మాటల్లో చెప్పలేని, వర్ణించడానికి పదాలు లేని వందల ఏళ్ల గత చరిత్రకు సజీవ సాక్ష్యం మన గండికోట పర్యాటక ప్రాంతం. కన్నులతో చూస్తే గాని అద్భుతం అనిపించే చారిత్రక వైభవం, ప్రకృతి మనోహరం, పెన్నా నది ప్రవాహ విశేషాలు గండికోటకే సొంతం. జిల్లాలోనే పర్యాటక ప్రాంతాల్లో గండికోటకు ప్రథమ స్థానం ఉందనడంలో అతిశయోక్తి కాదేమో అందుకే అమెరికాలోని గ్రాండ్ కాన్యాన్‌తో పోల్చి ఇండియన్ గ్రాండ్ కెన్యాన్‌గా పిలుస్తున్నారు. ప్రపంచంలో అత్యంత అరుదైన అద్భుతమైన ప్రదేశంగా అమెరికాలోని గ్రాండ్ క్యానియన్‌ను పేర్కొంటారు. కానీ అంతకు మించిన విశేషాలతో ప్రకృతి సహజమైన అందాలకు, వెయ్యేళ్ల చరిత్రకు అద్దం పట్టే కట్టడాలు గండికోట కే సొంతం అనేలా ఉన్నాయి. గ్రాండ్ క్యానియన్ కంటే గొప్పదిగా గండికోటను విదేశీ యాత్రికులు పేర్కొనడం విశేషం. ఎర్రమల పర్వత శ్రేణినే గండికోట కొండలు అంటారు. ఎర్రమల పర్వత పాదంలో ప్రవహించే పెన్నానది కొండను రెండుగా గండికొట్టి ప్రవహిస్తున్నది కనుక ఆ ప్రాంతంలోని కోటను గండికోటగా పేరు వచ్చింది. ఈ లోయల్లో నది వెడల్పు 300 అడుగులకు మించదు. కోట ముఖద్వారానికి ఎత్తయిన ఇనుప రేకు తాపడంతో చేసిన కొయ్య తలుపులు, కోట ప్రాకారం ఎర్రటి, నున్నటి బరువైన శానపు రాళ్లతో నిర్మితమై కొండ రాతిపై పునాదులు లేకుండా గోడలు నిర్మించారు.

చరిత్రలోకి వెళ్తే..

గండికోట చరిత్ర కడప కైఫియత్తు ప్రకారం ఈ కోటను 1123లో కాకరాజు నిర్మించారు. అప్పట్లో ఈ ప్రాంతాన్ని రేనాడుగా పిలిచేవారు. చాళక్య ప్రభువు త్రైలోక్య అల్లుడి ప్రతినిధిగా ములికినాటి సీమ అయిన ఈ ప్రాంతాన్ని కాక రాజు నిర్మించారు. ఏడు ఎనిమిది దశాబ్దాల పాటు కళ్యాణి చాళుక్యుల అధీనంలోను ఉన్న ఈ కోట ఆ తర్వాత కాకతీయుల పాలనలోకి వెళ్ళింది. కాకతీయ ప్రభువు గణపతి దేవ చక్రవర్తి, కాయపు వంశీయుడు గంగయ సాహిణిని ఈ కోటకు పాలకులుగా నియమించారు. అనంతరం జెమ్మిగ దేవుడు, త్రిపురారి దేవుడు, అంబదేవుడు, రెండవ త్రిపురారి దేవుడు కాకతీయుల ప్రతినిధులుగా గండికోటను పాలించారు. కాయపు వంశీయులు ఈ కోటను వందేళ్లకు పైగా అంటే 1304 వరకు పాలించారు. తర్వాత మూడు శతాబ్దాలపాటు శ్రీ కష్ణ దేవరాయలు, అచ్యుత రాయలు, సదాశివరాయల ప్రతినిధులు గండికోటను పాలించారు. అనంతరం కొంతకాలం మహమ్మద్ కులీ కుతుబ్ షా ప్రతినిధి మీర్ జుమ్లా పాలించాడు.

గండికోటలోకి అడుగుపెట్టగానే మూడు అంతస్తుల కావలి మండపం కనిపిస్తుంది. ఒకప్పుడు పై అంతస్తులో సైనికులు కాపలా కాస్తూ శత్రువులను దూరంలోనే గమనించేవారు. కావలి మండపం పక్కనే ఆనాటి నిర్మాణ ప్రత్యేకతను చాటుతున్న కారాగారం మనలను ఆకర్షిస్తుంది. లోనికి వెళ్లేందుకు రెండు, మూడు ద్వారాలు లోపల గదులు, కిటికీలతో కారాగార నిర్మాణం పటిష్టంగా కనిపిస్తుంది.

గండికోటలో జామియా మసీదు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. మూడు ప్రవేశ ద్వారాలతో ఇరాన్, భారతీయ శిల్ప కళ, నిర్మాణ నైపుణ్యంతో తూర్పు వైపు ముఖం ఉండేలా నిర్మించిన ఈ మసీదులో విశాలమైన ప్రార్థనా ప్రాంగణం ఉంది.

జుమ్మా మసీదు పక్కనే ఉత్తరం వైపున ధాన్యాగారం ఉంది. ఎత్తైన ఈ భవన నిర్మాణమే ప్రత్యేకంగా కనిపిస్తుంది. కరువు కాటకాలు, ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు ధాన్యాగారంలో 100 అడుగుల ఎత్తు గా ధాన్యం నిల్వ ఉంచే వారు. బయటి నుంచే ధాన్యాన్ని తీసుకునేందుకు గల ఏర్పాట్లు నేటి తరం వారిని ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి.

జుమ్మా మసీదు ఎదురుగా విశాలమైన కోనేరు ఉంది. దీనికి భూగర్భ కాలువ ద్వారా నీటి సరఫరా ఉండేదని తెలుస్తుంది. సైనికులు యుద్ధం తర్వాత ఆ కత్తులను ఈ కోనేటిలో కడిగే వారని, ఫలితంగా నీరు ఎర్రగా మారేదని అందుకే ఈ కోనేటి నీ ఎర్ర కోనేరు లేదా కత్తుల కోనేరు గా పేర్కొంటారని తెలుస్తుంది.

గండికోట వైభవం చాటేలా ఉత్సవాలు...

ఇంతటి ఘన చరిత్ర, గత వైభవాలను తనలో ఇముడ్చుకున్న గండికోటను నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏకంగా నాలుగు సార్లు గండికోటలో వారసత్వ ఉత్సవాలు నిర్వహించి ప్రపంచానికి కోట చరిత్ర తెలిసేలా చర్యలు తీసుకున్నారు. వీటితోపాటు గండికోటలో సుమారు 30 కోట్లు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.

రెండోసారి 2017 ఫిబ్రవరి 18, 19 తేదీల్లో వారసత్వ ఉత్సవాలు నిర్వహించారు. అప్పటి కలెక్టర్ కె.వి. సత్యనారాయణ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ఉత్సవాలు నిర్వహించారు.

మూడో సారి 2018 జనవరి 21, 22, 23 తేదీల్లో జరిగాయి. అప్పటి కలెక్టర్ బాబూరావునాయుడు, సంయుక్త కలెక్టర్ శ్వేతా దగ్గరుండి పనులు పరిశీలించి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా సంబరాలు జరుపుకునేలా చర్యలు తీసుకున్నారు సుమారు రెండు కోట్ల రూపాయలకు పైగా ఖర్చు పెట్టారు. 10 వేల మందికి పైగా ప్రజలు హాజరయ్యారు.

నాలుగవ సారి 2019 ఫిబ్రవరి 9, 10 తేదీల్లో ఘనంగా వారసత్వ ఉత్సవాలను జిల్లా కలెక్టర్ హరికిరణ్ నిర్వహించి కోట విశిష్టతను చాటి చెప్పారు. సుమారు మూడు కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేశారు. తెలుగు రాష్ట్రాల్లోని కళాకారులను రప్పించి ప్రదర్శనలు జరిపారు. కళాజాతలు నిర్వహించి ఈ పండుగ వాతావరణం తీసుకువచ్చారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా 2020 లో వారసత్వ ఉత్సవాలు కలెక్టర్ హరికిరణ్ ఆధ్వర్యంలో జరిగాయి. తరువాత కరోనా నేపథ్యంలో ఉత్సవాలు జరగలేదని విషయం తెలిసిందే.

పెన్నాలోయ వద్ద సుమారు రూ.7 కోట్లతో రోప్ వే పనులకు శంకుస్థాపన చేశారు. గండికోటలో రాపెల్లింగ్, జుమ్మా రింగ్, కాయ కింగ్, బోటింగ్, పారా మోటోరింగ్ తదితర సాహసకత్యాల క్రీడలు కూడా అందుబాటులో ఉన్నవి. పర్యాటక ప్రాంతం, వారసత్వ కట్టడమైన గండికోటలో సాహసకత్యం వారోత్సవాలను సాగిస్తూ నవతరానికి తెలిపే ప్రయత్నం లో యువతను భాగస్వామ్యం చేస్తూ అలనాటి ప్రాభవ వైభవాలకు ఆలవాలంగా నిలిచిన ఈ ప్రాంతంలో వారసత్వ వికాసాన్ని తెలిపేందుకు జిల్లా యంత్రాంగం శ్రీకారం చుట్టింది.

సమస్యలు పరిష్కరిస్తే మరింత పర్యాటకం

గండికోట ప్రపంచ పర్యాటక కేంద్రాలలో ఒకటి కావడం వల్ల ఇక్కడికి శుక్రవారం రాత్రి నుంచి శని, ఆదివారాలలో వేల సంఖ్యలో రాష్ట్రం, దేశం నలుమూలల నుంచి వచ్చే సందర్శకుల తాకిడి అధికంగా ఉంది. ఎంతో ఉత్సాహంతో వచ్చిన పర్యాటకులకు గండికోట లోపల ఉన్న రహదారిని ఇతర మౌలిక వసతుల కల్పన లోపం చూసి పెదవి విరుస్తున్నారు. పర్యాటకులు కోటలోపల చూసేందుకు చార్మినార్, జైలు, మాధవరాయస్వామి దేవాలయం, కత్తుల కోనేరు, జుమ్మా మసీదు,ధాన్యాగారం, రంగనాథస్వామి దేవాలయం, రాణి మహల్ వంటి అనేక చూడదగ్గ ప్రదేశాలతో పాటు ప్రపంచ ప్రసిద్ధి గాంచిన అమెరికా గ్రాండ్ కాన్యన్ లాంటి పెన్నాలోయకు వెళ్లేందుకు సరైన రోడ్డు సదుపాయాలు లేవు. పెద్దరాళ్ళు, కంప చెట్లను దాటుకుని వెళ్లాలి. దీంతో పర్యాటకులు ఎక్కడ చూసినా కంపచెట్లు దర్శనమిస్తున్నాయని, పెన్నాలోయను చూసే క్రమంలో కింద పడేందుకు అధికంగా అవకాశం ఉంది. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా లోయలో ప్రాణాలు వదలాల్సి ఉంటుంది. వచ్చిన ప్రతి పర్యాటకులలో ధనవంతులే కాక పేద,మధ్య తరగతి వారు కూడా వుంటారు. అలాంటివారికి దాహం వేస్తే గుక్కెడు నీరు తాగేందుకు కోటలోపల మొత్తం జుమ్మా మసీదు వద్ద తప్ప ఇతర ఏ ప్రదేశాలలో కూడా మంచినీటి సదుపాయం లేదు. కనీసం ఐదారు ప్రదేశాలలో అయినా స్వచ్ఛమైన నీటిని ఏర్పాటు చేయాలని పర్యాటకులు కోరుతున్నారు. చెత్తాచెదారం వేసేందుకు సరైన చెత్తకుండీలు లేవు దాల్మియా వారు ఏర్పాటుచేసిన చెత్త కుండీలు ఎందుకు పనికిరావు . వాటి స్థానంలో కొత్త వాటిని, పెద్ద చెత్తకుండీలను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయాలి. గండికోటను 2019 నుంచి 2022 వరకు మూడు సంవత్సరాల పాటు దాల్మియా పరిశ్రమ యాజమాన్యం దత్తత తీసుకోవడం జరిగింది. అయితే అక్కడ ఎలాంటి అభివృద్ధి పనులు కానీ మౌలిక వసతులు కల్పించడంలో గాని సరైన నిర్ణయాలు తీసుకోవడంలో విఫలమైంది. అందుకు కొంతమంది పేరుకే నా దాల్మియా వారు గండికోటను దత్తత తీసుకుంది మౌలిక వసతుల కల్పనలో స్తబ్దత కనబరుస్తుందని అధికారులు చెబుతున్నారు. కోటను శుభ్రంగా ఉంచడానికి మరియు పర్యవేక్షించడానికి అటు పురావస్తు శాఖ నుంచి కానీ, ఇటు పర్యాటక శాఖ నుంచి కానీ సిబ్బంది,సెక్యూరిటీ లేకపోవడం కోట పట్ల నిర్లక్ష్యం ఏపాటికి ఉందో అర్థం చేసుకోవచ్చు. పురావస్తు శాఖ తరపున కేవలం ముగ్గురు మాత్రమే సిబ్బంది ఉన్నారు. అందులో ఒకరు దానవులపాడు చూసేందుకు వెళ్లగా ఉన్న ఇద్దరూ ఇంత పెద్ద కోట చూసేందుకు సమయం సరిపోవడం లేదని అక్కడి సిబ్బందంటూన్నారు. కావున ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు జిల్లా కలెక్టర్ మరియు ఆ శాఖ అధికారులు గండికోట అభివృద్ధి చేసే దిశలో మరియు ఇక్కడి వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని పర్యాటకులు కోరుతున్నారు.

ఇత్తడి పరిశ్రమ అంటే.. వనిపెంటనే

- చేనేత తరహాలో సబ్సిడీ మంజూరు చేయాలంటున్న కార్మికులు
- వడ్డీ లేని రుణాలిచ్చి ప్రోత్సాహించాలని వినతి

ప్రజాశక్తి - చాపాడు

రాష్ట్రంలోనేకాక, ఇతర రాష్ట్రాల్లో కూడా ఇత్తడి పరిశ్రమకు పెట్టిందిపేరు మైదుకూరు మండలంలోని వనిపెంట గ్రామం. ఈ గ్రామం ఇత్తడి పరిశ్రమకు పుట్టినిల్లు. కళా నైపుణ్యం ఉన్న కళాకారులు తమ చేతి వృత్తిని నమ్ముకుని ఇంటి వద్ద ఉంటూ ప్రాచీన కళలకు జీవం పోస్తున్నారు. అయితే ప్రభుత్వ పరంగా వీరికి ఎలాంటి ఆదరణ లభించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖరరెడ్డి హయాంలో ఇత్తడి కళారూపాల తయారీ, ప్రదర్శన కేంద్రాన్ని వనిపెంటలో ప్రభుత్వ నిధులతో నిర్మించారు. కొంతకాలం మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా ప్రత్యేక నమూనాలు తయారు చేసేలా కళాకారులకు శిక్షణ ఇప్పించారు. ప్రస్తుతం కళాకారులకు ఎలాంటి భరోసా ప్రభుత్వం నుంచి అందడంలేదు. క్రీ.శ.17వ శతాబ్దం నుంచి ఇత్తడి పరిశ్రమ ఈ ప్రాంతంలో కొనసాగుతున్నట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. కంసాలి తెగలకు చెందిన వారు ఇత్తడి పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగించేవారు. అందుకే ఈ ప్రాంతాన్ని కంసాల వానిపెంటగా పిలువబడేది. తర్వాత కాలానుగుణంగా ప్రస్తుతం ఒనిపెంటగా పిలువబడుతోంది. అయితే ఇక్కడ నేడు అన్ని కులాల వారు ఇత్తడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రస్తుతం 200 కుటుంబాలకు పైగా ఈ ప్రాంతంలో ఇత్తడినే జీవనాధారంగా

కాలం గడుపుతున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో ఉపాధి సన్నగిల్లడంతో కొందరు కళాకారులు ఇతర జిల్లాలకు వలస వెళుతున్నారు. మిగిలిన వారు స్థానికంగా ఉన్న డిమాండ్ ఆధారంగా పని చేసుకుంటూ కాలం వెలిబుచ్చుతున్నారు. ఆధునిక పద్ధతులు, వినియోగదారుని ఆకర్షించే రీతిలో కళాఖండాల తయారీపై ప్రత్యేక శిక్షణ పొంది ఫ్లవర్ వాజ్, ఫ్రూట్ ట్రే, కడాయి, ఫ్రూట్ బెల్, గజ స్తంభాలు, వంటింటి సామాన్లు, రాగి బాటిల్ వంటి 130 రకాల సామగ్రి తయారీకి శిక్షణ పొందారు. దేశ, రాష్ట్ర స్థాయిలో జరిగే ఎగ్జిబిషన్‌లలో వనిపెంట ఇత్తడి కళారూపాలు ప్రదర్శనలు నిత్యం కనిపిస్తుంటాయి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తయారీ, ప్రదర్శన కేంద్రంలో వివిధ రకాల వస్తువులను చూడవచ్చు. గతంలో మార్కెట్‌కు అనుగుణంగా శిక్షణ ఇవ్వడంతో కళాకారులకు వృత్తిపరంగా ఆదరణ ఉంది. అయినా ఆర్థిక ఇబ్బందులు తప్పడంలేదని కళాకారులు పేర్కొంటున్నారు. లాక్‌డౌన్ కాలంలో ఉపాధి లేక చాలా ఇబ్బందులు పడ్డామని తెలిపారు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల కారణంగా చాలా కుటుంబాలు అప్పులు తెచ్చుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వం రుణాలు ఇచ్చి ఇత్తడి కళాకారులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చేనేత కళాకారులకు ప్రభుత్వం అందించే పథకాలను తమకు కూడా వర్తింపజేయాలని కళాకారులు కోరుతున్నారు. వ్యక్తిగత వడ్డీలేని రుణాలు మంజూరు చేయాలని కోరుతున్నారు. ఇత్తడి కిలో రూ.650, రాగి రూ.800తో కొనుగోలు చేస్తున్నారు. వీటిపై ప్రభుత్వం సబ్సిడీ ఇస్తే కొంత ఉపయోగకరంగా ఉంటుందని సూచిస్తున్నారు.

వడ్డీలేని రుణాలు మంజూరు చేయాలి

వనిపెంట ప్రాంతంలో వందలాది కుటుంబాలు ఇత్తడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నాయి. కరోనా లాక్‌డౌన్ నేపథ్యంలో ఉపాధి కోల్పోయారు. సరైన ఉపాధి లేక కళాకారులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం కళాకారులకు వడ్డీలేని రుణాలు మంజూరు చేయాలి. చేనేత పరిశ్రమకు అందజేస్తున్న ప్రోత్సాహకాలను ఇత్తడి కళాకారులకు వర్తింపజేసి ఆదుకోవాలి.

– ఎఫ్ఎమ్ ఇస్మాయిల్, ఇత్తడి పరిశ్రమ అభివృద్ధి సొసైటీ ప్రెసిడెంట్, వనిపెంట

రైతుల కల్పతరువు కుందూ

ప్రజాశక్తి - చాపాడు

రైతుల కల్పతరువుగా కుందూనది నిలుస్తోంది. ఈ నదిని కుముద్వతి అని పిలిచేవారు. కృష్ణా బేసిన్ నుంచి పెన్నా బేసిన్ వరకు పరుగులు తీసే కుందూ నదికి చరిత్ర ఉంది. అటు కర్నూలు ఇటు కడప జిల్లాలో భూగర్భ జలాలు పెరిగేందుకు దోహదపడుతోంది. ప్రత్యక్షంగా అందక పోయినా ఎందరో రైతులకు పరోక్షంగా సాగునీరు అందుతోంది. ఎత్తిపోతల పథకాలను ఏర్పాటు చేసి వందలాది ఎకరాలకు సాగునీరు కల్పిస్తున్నారు. కర్నూలు జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం ఓర్వకల్లు మండలం ఉప్పలపాడు గ్రామం వద్ద ప్రారంభమయ్యే కుందూనది 280కి.మీ. ప్రయాణించి కడప జిల్లా కమలాపురం సమీపంలోని పెన్నా నదిలో కలుస్తుంది. కుందూ నదికి గాలేరు, జర్రేరు, పాలేరు వంటి ఉప నదులు ఉన్నాయి. మద్దిలేరు, వక్కిలేరు, భవనాసి, నిప్పులవాగు, సంకలవాగు వంటి నదులు ఇందులో కలుస్తాయి. వర్షాకాలంలో ఉరకలెత్తే కుందూనది ద్వారా పరివాహక ప్రాంతంలోని గ్రామాలకు చేరడం, పంటలను తుడిచి పెట్టి రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తోంది. నల్లమల, ఎర్రమల కొండల మధ్య ఈ నది ప్రవహించడంతో కుందూ నాగరికత అని పిలిచేవారు. నదికి ఇరువైపులా నల్లరేగడి నేలలు ఉండడంతో నల్లరేగడి అనే వారు. రానురాను రేగడినాడుగా పిలిచేవారు. రేగడినాడును పరిపాలించిన రాజులను రేనాటి రాజులుగా పిలిచేవారు. చోళులు, పల్లవులు, గుప్తులు, కాకతీయ రెడ్డిరాజులు, తుళు వంశపు రాజులు, అరవీటి రాజులు ఒకరేమిటి పాలెగాళ్ల నవాబులు, ఆంగ్లేయులు పరిపాలించారు. కర్నూలు జిల్లాలో నందికొట్కూరు, నంద్యాల, ఆత్మకూరు, పాణ్యం, కోయిలకుంట్ల, నియోజకవర్గాలు, కడప జిల్లాలో జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు నియోజకవర్గాల మీదుగా ప్రవహిస్తుంది. ప్రస్తుతం కుందూ నది ఆధునికీకరణ పనులను ప్రభుత్వం చేపట్టింది. ఏటా అధిక వర్షాలు, వరదలు పోటెత్తే సమయంలో కుందూ నది తీర పంట పొలాలు, గ్రామాలు వరదలో చిక్కుకుని తీవ్రనష్టం వాటిల్లుతోంది. ప్రభుత్వం రైతుల, ప్రజల పరిస్థితి అర్థం చేసుకొని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. కర్నూలు జిల్లా జూపాడు బంగ్లా నుంచి కడప జిల్లాలోని వల్లూరు మండలం ఆదినిమ్మాయపల్లె వరకు కుందూ నదిని వెడల్పు చేసేందుకు 183 కి.మీ. మేరకు రూ.1350 కోట్లతో పనులు ప్రారంభించారు. 35 వేల క్యూసెక్కుల ప్రవాహ సామర్థ్యానికి వీలుగా కుందూ నదిని విస్తరిస్తున్నారు. అందులో భాగంగా సివిల్ వర్క్సుకు రూ.800 కోట్లు కేటాయించారు. ఈ నిధులతో ఎక్కువ భాగం మట్టిపనులు, ఆయా గ్రామాలకు హైలెవల్ బ్రిడ్జిలు నిర్మించనున్నారు. జిల్లాలో పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, వల్లూరు మండల్లాల్లో కుందూ నది సుమారుగా 110 కి.మీ.లు ప్రవహిస్తోంది. ఇప్పటికే చాలా ప్రదేశాలలో ఆధునీకీకరణ పనులు ప్రారంభమయ్యాయి. కంప చెట్ల తొలగింపు, పూడికతీత, మట్టి గడ్డలు తొలగించే పనులు చేస్తున్నారు. 200–260మీటర్ల వెడల్పుతో పనులు చేపడుతున్నారు. తొలగించిన మట్టి, ఇసుకను నదికి ఇరువైపుల కట్టకు పోస్తూ డంప్ చేస్తున్నారు.

ప్రజాశక్తి స్వాగత గీతిక

"ప్రజాశక్తి" దినపత్రిక
నిజ కమ్యూనిజ వేదిక
శ్రామిక జన శ్రేయస్కర
సామ్య సంఘ సంస్థాపక
ధన స్వామ్య
వర్గమ్ములు
నినదించే దిన వార్తల
సరిదిద్దుచు
జనావళికి
సత్యముచాటే
గొంతుక
గణతంత్రము పేరు చెప్పి
గద్దెలెక్కి గద్దించే
అధినాధుల అవినీతిని
హడలగొట్టు అక్లేసిక
చెదరగొట్టు ఝుర్ఝూట్రిక
వస్తున్నది వస్తున్నది
వాస్తవాన్ని తెస్తున్నది
ప్రఖ్యాపన
మార్భ్రయము
వ్యాఖ్యానము
చేస్తున్నది
నడుం కట్టి తుడుంకొట్టి
నవ మార్గం వేస్తున్నది
సుత్తిపట్టి కొడవలెత్తి
శభరావం చేస్తున్నది
జనుల వలన జనుల కొరకు
జనరాజ్యం విత్తుకుంది
జయపతాక మెత్తుకుంది

ఆరుద్ర

చదవండి! చదివించండి !!

ప్రజాశక్తి

తెలుగు దినపత్రిక

వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. వివాహ, పుట్టిన రోజు, స్వదేశీ, విదేశీ ఆగమనం, పదవీ విరమణ సందర్భంగా మీ మిత్రులు, బంధువులకు శుభాకాంక్షల ద్వారా మీ సంతోషాన్ని తెలియజేయండి

చిరునామా :

ప్రజాశక్తి తెలుగు దినపత్రిక కార్యాలయం
42/347-10-1, సింహపురికాలనీ, కడప.
ఫోన్ : 08562 - 295623

ఆదర్శ పాఠశాలలో నాణ్యమైన విద్య

ప్రిన్సిపల్ ఎం సురేష్ బాబు

ప్రజాశక్తి- వల్లూరు

మండలంలో పదేళ్ల కాలంలోనే ఎందరో విద్యార్థుల భవిష్యత్తును ఉన్నత స్థాయికి చేర్చి వారి ఉజ్వల భవిష్యత్తు పెద్దపీట వేసిన పాఠశాలే ఆదర్శ పాఠశాల అని పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ బాబు పేర్కొన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను తీర్చిదిద్దడమే ముఖ్య ఉద్దేశ మన్నారు. ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి నుంచి పదవ తరగతి వరకు 500 మంది విద్యార్థులున్నారని. ఇంటర్మీడియట్‌లో 200 మంది విద్యార్థులు మొత్తం 700 మంది విద్యార్థులు ఆదర్శ పాఠశాలలో చదువుతున్నారు. ఆదర్శ పాఠశాల విద్యార్థులు క్రీడల్లో, జనరల్ నాలెడ్జ్‌లో రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఆదర్శ పాఠశాల పేరును తీసుకెళ్లారనిఎన్నో పత కాలను పాఠశాలకు అందించారని పేర్కొన్నారు. అటు విద్యా రంగంలో గాను 10 తరగతిలో అధిక మార్కులు సాధించి త్రిపుల్ ఐటికి విద్యార్థికి ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇంటర్మీడియట్‌లో కూడా ఎందరో విద్యార్థులు ఉన్నత మార్కులు సాధించారు. త్రిపుల్ ఐటిలో ఎందరో విద్యార్థులు సీట్లు సాధించి పాఠశాల పేరు మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి తీసుకు వెళ్లారని పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రభుత్వం దూరపు విద్యార్థినులకు హాస్టల్ వసతి కల్పించి ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు.

చదవండి! చదివించండి !!
ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక
వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. వివాహ, పుట్టిన రోజు, స్వదేశీ, విదేశీ ఆగమనం, పదవీ విరమణ సందర్భంగా మీ మిత్రులు, బంధువులకు శుభాకాంక్షల ద్వారా మీ సంతోషాన్ని తెలియజేయండి
చిరునామా :
ప్రజాశక్తి తెలుగు దినపత్రిక కార్యాలయం
42/347-10-1, సింహపురికాలనీ, కడప.
ఫోన్ : 08562 - 295623

ఆరోగ్య ప్రదాయిని కెపి ఉల్లి

- శాశ్వత కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి
- సాగులో రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం కరువు
- విస్తారంగా కెపి ఉల్లి సాగు

ప్రజాశక్తి-చాపాడు

మైదుకూరు కేంద్రంగా జిల్లాలోని పలు మండలాలతో పాటు కర్నూలు జిల్లాలో సాగు అయ్యే కెపి ఉల్లి పలు రోగాలను నయం చేసే గుణాన్ని కలిగి ఆరోగ్య ప్రదాయినిగా పేరు గాంచింది. రాయలసీమలోని కడప-కర్నూలు జిల్లాలో ప్రత్యేకంగా పండే కెపి ఉల్లి పాయ లకు ఈశాన్య ఆసియా దేశాలలో మంచి గిరాఖీ ఉంది. వీటిని సింగపూరు, మలేషియా, శ్రీలంకా దేశాలకు ఎగుమతి చేస్తారు. మన దేశంలో వినియోగించే ఉల్లిపాయలకు, ఎగు మతి అవసరాలకు పండించే కెపి ఉల్లి పాయలకు వ్యత్యాసం ఉంది. కెపి ఉల్లి పాయలు 30-30 సెంమీ వ్యాసంతో ముదురు గులాబి రంగులో ఉండి ఎక్కువ ఘాటును కలిగి ఉంటాయి. కెపిఉల్లి శాస్రీయ నామం అల్లియం సేప. పరిశోధక నామం అగ్రిపౌండ్‌రోజ్, ప్రాంతీయ నామం ఎర్రగడ్డ, కెపి ఉల్లిపాయ.

ఉపయోగాలు: గుండె జబ్బుల నివారణకు, లోబిపి, కోలెస్ట్రాల్ తగ్గించడానికి, రోగ నిరోధక శక్తిని పెంచడానికి అవసరమైన 25 సమ్మేళనాలు కెపి ఉల్లిలో ఉన్నాయి. కెపి ఉల్లిపాయ ముక్కలను దిండు కింద పెట్టు కుంటే నిద్రిస్తే ఇన్‌సోమ్నియా (నిద్రలేమి) నివారణకు సహాయపడుతుందని చెబుతారు. ఉదర కోశ వ్యాధుల నివారణకు సల్ఫర్, క్వెర్సిటీన్ అనే రెండు సమ్మేళనాలు బలమైన యాంటి ఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. థ్రోంబోసిస్‌ను నివారిం చడానికి హైపర్ టెన్షన్‌ను తగ్గించడానికి వినియో గిస్తారు. సాధా రణ ఉల్లిపాయలోనే అనేక రకాల ఔషధ లక్షణాలు ఉన్నప్పటికీ కెపి ఉల్లి కొన్ని ప్రత్యేక రసాయనాలను కల్గి ఉండటంతో ఔషధవర ప్రసాదినిగా విదేశీయులు భావిస్తున్నారు. విదేశీ కంపెనీలు ఈ ఉల్లిపాయలతో స్టేక్ సాస్‌ను, క్యాపుల్స్‌ను తయారు చేసి విక్రయిస్తున్నారు.

బ్రిటీస్ పాలనా కాలంలో కడప సమీపంలోని క్రిష్ణాపురం రైల్వేస్టేషన్ నుంచి చెన్నైకి ఉల్లి పాయలను సరఫరా చేసేవారు. అందుకే వీటికి కెపి ఉల్లి అని పేరు వచ్చింది. బెంగుళూరు రోజ్‌గా పిలువబడే ఇదే రకం ఉల్లి పాయలను బళ్ళారి, కోలార్ జిల్లాలోను పండిస్తారు. చెన్నై నుంచి ఓడల ద్వారా ఈశాన్య దేశాలకు ఎగుమతి అవుతు న్నాయి. జిల్లాలో మైదుకూరు కేంద్రంగా సాగయ్యే ఈ ఉల్లి వ్యాపారం వంద ఏళ్ళకు పైగా సాగుతోంది. ప్రపంచంలోనే పేరు పొందిన కెపి ఉల్లికి మైదుకూరు ప్రాంతంలో శాశ్విత కొనుగోలు కేంద్రం లేకపోవడంతో రైతులు దళారులు చెప్పిన రేటుకు సరుకు అమ్ముకుని నష్టాల బాటలో నడుస్తున్నారు. రెండు మూడేళ్ల పాటు సాగు చేసిన రైతు తిరిగి ఉల్లి సాగు వైపు వెళ్ళాలంటే భయప డుతున్నారు. ఇందుకు ప్రభుత్వ నిర్లక్షమే ప్రధాన కారణం. మైదుకూరు, దువ్వూరు మండ లాలలో సుమారుగా అయిదు వేల ఎకరాలకు పైగా సాగు చేసే ఉల్లి పంట ప్రస్తుతం రెండు, మూడు వేల ఎకరాలకు పడిపోయింది. కెపి ఉల్లి చరిత్రను పరిశీలిస్తే అన్యాయం ఎంతగా జరుగుతుందో అర్ధమౌతుంది. స్ధానిక దళారులు రైతుల వద్ద సాధారణ ధరలకు కోనుగోలు చేసి చెన్నైలో టెండర్ పద్దతిలో మారుబేరానికి అమ్ముకుంటు లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. ఇతర దేశాల్లో ఎంతో గిరాఖీ ఉన్న ఈ కెపి ఉల్లికి స్థానిక ప్రభుత్వ ప్రోత్సాహం మాత్రం శూన్యం. మైదుకూరులో శాశ్విత కెపి ఉల్లి కోనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎన్నో ఎళ్ళుగా రైతులు కోరుతున్నా, అది అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమవుతోంది. రైతులు దళారుల చేతిలో ప్రతి ఏడాది తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటే ఉల్లి సాగు మరింత పెరిగే అవకాశాలున్నాయి. ప్రభుత్వం వెంటనే కెపి ఉల్లికి గిట్టుబాటు కోసం మార్క్‌ఫెడ్ కోనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. మైదుకూరు ప్రాంతంలో రైతులు ముఖ్యంగా పసుపు, వరి, టమోట, పచ్చిమిరప, కాయ గూరలు పండిస్తున్నారు. దిగుబడి బాగా వచ్చిన సందర్భంలో ధరలు లేక నష్టాల్లో రైతులు కూరుకుపోతున్నారు. గిట్టుబాటు ధరలు వచ్చేంతవరకు పంటను నిల్వ చేసుకునే శీతల గిడ్డంగులు, స్టోరేజి కేంద్రాలను ప్రభుత్వ ఆధినంలో ఏర్పాటు చేస్తే రైతులకు ప్రోత్సాహంగా ఉంటుంది.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే ప్రజాశక్తి దినపత్రిక, ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని
కొప్పర్తి గ్రామం,
చింతకొమ్మదిన్నె మండలం.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే ప్రజాశక్తి దినపత్రిక, ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
మండల సమాఖ్య
చెన్నూరు మండలం.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే ప్రజాశక్తి దినపత్రిక, ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు

దేవతి శ్రీధర్
ఏపిఎం, వెలుగు, దువ్వూరు, వైఎస్ఆర్ జిల్లా.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే ప్రజాశక్తి దినపత్రిక, ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
నాగలక్షుమ్మ
ప్రత్యేక అధికారి,
కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, చాపాడు.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు

వై.లక్ష్మిరెడ్డి టిడిపి నాయకులు,
చెర్లోపల్లి గ్రామం, పెండ్లిమర్రి మండలం.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం వార్తా కథనాలను వ్రాస్తూ... నిజాలను నిర్భయంగా వ్రాసే పత్రిక ప్రజాశక్తి దినపత్రిక నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ప్రజాశక్తి పాఠకులకు, యాజమాన్యానికి, సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఇవే మా శుభాకాంక్షలు.
డా॥ సుమన్ - మెడికల్ ఆఫీసర్,
డా॥ అర్చన - మెడికల్ ఆఫీసర్,
పెంచల్ రెడ్డి - ఎం.పి.హెచ్.ఇ.ఓ.
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మిడుతూరు, ఖాజీపేట, కడప జిల్లా.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో ప్రజాశ్రేయస్సే పరమావధిగా, కార్మికవర్గ, ప్రజాగొంతుకై నినదిస్తూ వాస్తవాలను వెలుగులోకి తెస్తూ, నినదిస్తూ నేడు 43వ వసంతంలోకి అడుగిడుతున్న ప్రజాశక్తి దినపత్రిక విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు...

వి.గంగాధర్
కెప్లెన్ డ్రిప్ పైపు డీలర్,
వెల్లటూరు గ్రామము, పెండ్లిమర్రి మండలం.

ప్రజాశక్తి దినపత్రికకు 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం వార్తా కథనాలను వ్రాస్తూ... నిజాలను నిర్భయంగా వ్రాసే పత్రిక ప్రజాశక్తి దినపత్రిక నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ప్రజాశక్తి పాఠకులకు, సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఇవే మా శుభాకాంక్షలు.
నాగూర్ ఖాదర్‌వల్లి ఫ్రూట్ మర్చంట్
కమలాపురం షేక్ దస్తు & సన్స్
పండ్ల వ్యాపారం
సెల్: 9441730648, 9441207201, 9949056235.

ప్రజాశక్తి వెన్నుదన్ను బొమ్మారెడ్డి

అన్ని దశలలోనూ బొమ్మారెడ్డి పత్రికకు వెన్నెముకగా నిలిచారు.' ప్రజాశక్తి ' దినపత్రిక తెలుగు పత్రికా రంగంలో గుర్తింపు తెచ్చుకుని నేడు ఇంతటి సమున్నత స్థితికి చేరుకుని ముప్పై తొమ్మిదవ వసంతంలోకి అడుగు పెట్టిందంటే ఇందులో బొమ్మారెడ్డి కృషి, త్యాగం మరువలేనిది. బొమ్మారెడ్డి పలు పుస్తకాలు, అనువాద రచనలు చేశారు. ఆంధ్ర దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన అన్ని పత్రికల్లోనూ పనిచేసిన ఘనత ప్రజాశక్తి'మంతుడు' మన బొమ్మారెడ్డికే దక్కింది. 1917లో కృష్ణాజిల్లా తేలప్రోలు గ్రామంలో ధనిక రైతు కుటుంబంలో జన్మించారు. 2006 అక్టోబరు 13న కన్నుమూశారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు వున్నారు. ఆ ముగ్గురికి ఆయన కోరుకున్న పద్ధతిలోనే సంస్కరణ వివాహం జరిపించారు. తొమ్మిది పదుల నిండైన జీవితంలో అయిదు పదులు కమ్యూనిస్టు పత్రికా సంపాదకునిగా ప్రస్థానం సాగించారు. 1942లో కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రజాశక్తి రావడంతో అందులో సబ్ ఎడిటర్‌గా చేరారు. కొన్నాళ్లకే పత్రికను ప్రభుత్వం నిషేధించినా బొమ్మారెడ్డి పత్రికా రంగాన్ని విడనాడలేదు. ఆనాటి 'ఆనంద వాణి' పత్రికకు వ్యాసాలు రాస్తుండేవారు. కమ్యూనిస్టు నాయకులందరూ అజ్ఞాత వాసంలోకి వెళ్లగా బొమ్మారెడ్డి మాత్రం గన్నవరం తాలూకా కపిలేశ్వరపురం వద్ద రహస్యంగా రాజకీయ తరగతులు నిర్వహిస్తుండేవారు. అప్పట్లో 'జనత' పత్రికను ఉపయోగించుకోవలసిందిగా గంగినేని వెంకటేశ్వరరావు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వానికి కబురంపారు. 'జనత' పత్రికను కమ్యూనిస్టు పార్టీ తీసుకుని బొమ్మారెడ్డి, మా భూమి నాటక కర్త వాసిరెడ్డి భాస్కరరావును సంపాదక వర్గంగా నిర్వహించాడు. ఆలోగా విజయవాడలో పార్టీ నాయకులపై నిర్బంధం ముమ్మరం కావడంతో పత్రికను మూసేపి బొమ్మారెడ్డిని మద్రాసు వెళ్ళమని పార్టీ ఆదేశించింది. మద్రాసులో కమ్యూనిస్టు పార్టీ ఒక లా విద్యార్థి పేరుతో 'సందేశం' అనే వార పత్రికను నడిపింది. బొమ్మారెడ్డి ఆ పత్రికలో కొద్దికాలం పనిచేశారు. ఇంతలో తాపీ ధర్మారావు గారి 'జనవాణి'లో చేరవలసిందిగా పార్టీ ఆదేశించింది. దాంతో బొమ్మారెడ్డి తాపీధర్మారావు కుమారుడు మోహనరావుతో కలిసి ఆ పత్రికలో పనిచేశాడు. మద్రాసులో బొమ్మారెడ్డి లాంటి కమ్యూనిస్టుల పరిస్థితి మరీ ఇబ్బందికరంగా వుండేది. ఆంధ్రలో పార్టీమీద ప్రభుత్వ నిఘా ఎక్కువ కావడంతో నాయకులు మద్రాసుకొచ్చి తలదాచుకునేవారు. వారికి వసతి ఏర్పాట్లు చేసే బాధ్యత బొమ్మారెడ్డి లాంటి యువకులపై వుండేది. ఎప్పుడు పోలీసులు కన్ను తమపై పడుతుందోననే వాతావరణంలో నాయకులు ప్రాణాలకు తెగించి పనిచేయాల్సి వచ్చేది. ఇంతలో తెలంగాణా పోరాటం ముగిసి ఆంధ్రలోకి తిరిగి వచ్చి పని చేయడానికి అనువైన పరిస్థితులేర్పడడంతో బొమ్మారెడ్డి విజయవాడ చేరుకుని 'ప్రజాశక్తి' వారపత్రికలో పనిచేయడం ప్రారంభించారు. విశాలాంధ్ర సంపాదకవర్గంలో చేరి పన్నెండేళ్లపాటు అంటే పార్టీలో చీలిక వచ్చేవరకు అందులో పనిచేశారు. చీలిక తరువాత సిపిఐ(ఎం) తరపున 'జనశక్తి' వార పత్రిక నిర్వహించబడుతుండేది. అప్పట్లో 'జనశక్తి' ఎడిటర్‌ను అరెస్టు చేయడంతో పత్రికా నిర్వహణ బాధ్యత పార్టీ బొమ్మారెడ్డికి అప్పగించింది. నాయకులు విడుదలైన తరువాత 'జనశక్తి' దినపత్రికగా మారినా కొన్నాళ్లకు అది మార్క్సిస్టు లెనినిస్టుల చేతికిపోయింది. ఆ తరువాత 'ప్రజాశక్తి' వారపత్రికగా మొదట కొంత కాలం నడిచి తరువాత ద్వైవార పత్రికగా, అటుపిమ్మట దినపత్రికగా మారింది. అన్ని దశలలోను బొమ్మారెడ్డి పత్రికకు వెన్నెముకగా నిలిచారు.' ప్రజాశక్తి ' దినపత్రిక తెలుగు పత్రికా రంగంలో గుర్తింపు తెచ్చుకుని నేడు ఇంతటి సమున్నత స్థితికి చేరుకుని ముప్పై ఏడవ వసంతంలోకి అడుగిడిందంటే ఇందులో బొమ్మారెడ్డి కృషి, త్యాగం మరువలేనిది. బొమ్మారెడ్డి పలు పుస్తకాలు, అనువాద రచనలు చేశారు. ఆంధ్ర దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన అన్ని పత్రికల్లోనూ పనిచేసిన ఘనత ప్రజాశక్తి 'మంతుడు' మన బొమ్మారెడ్డికే దక్కింది.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో అక్షరమే ఆయుధంగా ప్రగతి పథంలో పయనిస్తున్న దినపత్రిక ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి ఇవే మా శుభాకాంక్షలు

ప్రొ॥ కె. హరినారాయణ
కె.హరినారాయణ ఫర్టిలైజర్స్, వల్లూరు

రైతుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వాలు

ధరలు తగ్గినప్పుడు పట్టని ప్రభుత్వం
ఇబ్బందులు పడుతున్న రైతులు
రైతు విభాగ ప్రధాన కార్యదర్శి ఆలమూరు జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-సింహాద్రిపురం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర రైతు విభాగ ప్రధాన కార్యదర్శి, రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ నాయకుడు ఆలమూరు జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పంట పండించితే గిట్టుబాటు ధరలు లేక తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రస్తుతం చీనీ కాయ ధరలు అమాంతంగా తగ్గిపోవడం జరిగిందన్నారు. పాలకపక్షం, ప్రతిపక్షం సైతం చీనీ రైతుల బాగోగులను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో టమోటా కిలో రూ.వందపైగా చేరడంతో ప్రభుత్వం స్పందించి వెంటనే రైతు బజార్లలో రూ.50లకే రాయితీతో ఇవ్వడం జరిగిందన్నారు. చీనీ కాయలు ధరలు తగ్గినప్పుడు రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు ఎందుకు ముందుకు రావడంలేదని ప్రశ్నించారు. పంటల సాగుకు పెట్టుబడి వ్యయం గణనీయంగా పెరుగుతున్నప్పటికీ ఆదాయం పూర్తిగా తగ్గిందన్నారు. ఎరువులు క్రిమిసంహారక మందులు సైతం భారీ స్థాయిలో పెరిగాయన్నారు. అయితే అందుకు అనుగుణంగా రైతులు పండించిన పంటలకు మద్దతు ధర మాత్రం ఆ స్థాయిలో పెరగకపోవడం ఎంత వరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. పాలకులు, ప్రతిపక్ష నాయకులు మీడియా ముందుకు వచ్చి ప్రజాసేవ చేయడానికి రాజకీయాలలోకి వచ్చామని అంటారు కానీ మీరు రాజకీయాల్లోకి వచ్చింది ప్రజలను దోచుకు తినడానికేనన్నారు. పది ఎకరాలు కలిగిన రైతును ధనవంతుడుగా గుర్తించి రేషన్ కార్డును ఇవ్వడం లేదన్నారు. అదే రైతు బ్యాంకుకు వెళ్లి తాను ఇంటి నిర్మించుకుంటాను లోన్ ఇవ్వండి అంటే నువ్వు ఏ విధంగా కడతావని బ్యాంకర్లు లోన్ ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వాన్ని మోసం చేసి టాక్సు కట్టకుండా కోట్ల రూపాయలు టర్నోవర్ చేసే వ్యాపారస్తులకు రేషన్ కార్డు ఉండవచ్చు. అదే రైతులకు పంట సాగు సమయంలో అనేక అవాంతరాలను అధిగమించినప్పుడే ఆదాయం వస్తుంది. అలాంటి రైతులపై ప్రభుత్వాలు కపట ప్రేమను చూపిస్తున్నాయని ఎద్దేవా చేశారు. ముఖ్యంగా రైతులకు భూమితో సంబంధం లేకుండా రేషన్ కార్డు ఇవ్వాలన్నారు. ప్రతి రైతుకు ఉచిత బస్సు పాస్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. వ్యవసాయ రంగానికి ఉపాధి హామీని అనుసంధానం చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రతి రైతుకు రూ.3 వేలు పింఛను ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు మార్కెట్‌కు తరలించడానికి ఉచితంగా వాహనాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రైతుల అవసరాలను అనుగుణంగా ఉచితంగా వ్యవసాయ పనిముట్లను అందించాలని సూచించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని న్యాయం చేయాలని కోరారు లేకపోతే ఉద్యమం తప్పదని రెడ్డి రైతు సంఘం తరపున ఆయన హెచ్చరించారు.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

“ ప్రతి అక్షరం - ప్రజల పక్షం ” అన్న నినాదంతో నిజాలను నిర్భయంగా వ్రాస్తూ, కార్మికులు, కర్షకులు, ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా నిలుస్తున్న ప్రజాశక్తి తెలుగు దినపత్రిక 42 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా 'ప్రజాశక్తి' యాజమాన్యానికి, సిబ్బందికి, రిపోర్టర్లకు, పాఠకులకు, అభిమానులకు ఇవే మా హార్థిక శుభాకాంక్షలు.

చంద్రశేఖర్
పంచాయతీ కార్యదర్శి, కొండూరు.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

“ ప్రతి అక్షరం - ప్రజల పక్షం ” అన్న నినాదంతో నిజాలను నిర్భయంగా వ్రాస్తూ, కార్మికులు, కర్షకులు, ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా నిలుస్తున్న ప్రజాశక్తి తెలుగు దినపత్రిక 42 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా 'ప్రజాశక్తి' యాజమాన్యానికి, సిబ్బందికి, రిపోర్టర్లకు, పాఠకులకు, అభిమానులకు ఇవే మా హార్థిక శుభాకాంక్షలు.

కె.లక్ష్మి నరసింహశాస్త్రి
ప్రధానోపాధ్యాయులు, నరహరిపురం హైస్కూల్.

సమాజ సేవకై కదిలిన ఇఆర్‌కెఆర్ ట్రస్ట్ కార్తీక్‌రెడ్డి

బద్రిపల్లె చర్చి నిర్మాణానికి రూ.లక్ష విరాళం అందిస్తున్న కార్తిక్‌రెడ్డి

ప్రజాశక్తి-చాపాడు

తనకు ఉన్నంతలో ప్రజలకు, విద్యార్థులకు సేవ చేయాలన్న తలంపుతో సమాజ సేవకై ఇఆర్‌కెఆర్ ట్రస్ట్ చైర్మన్ ఇరగంరెడ్డి రెడ్డి కార్తీక్‌రెడ్డి ముందుకు కదులుతున్నారు. సాధారణ పేద కుటుంబంలో పుట్టి ఇంజనీరింగ్ విద్య చదివి తద్వారా పది రూపాయలు పోగు చేసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అడుగుపెట్టిన కార్తీక్‌రెడ్డి ఆర్థికంగా స్థిరపడ్డారు. అతి తక్కువ వయస్సులోనే రియల్ ఎస్టేట్ వ్యాపారం నందు బెంగళూరు, హైదరాబాదు నగరాలలో రాణించి యువతకు ఆదర్శంగా నిలిచారు. సంపాదనకే పరిమితం కాకుండా సహాయం కొరితే తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు సాగుతున్నారు. సేవే లక్ష్యంగా పలు కార్యక్రమాలు చేపడుతూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. చాపాడు మండల పరిధిలో ఇప్పటికే దేవాలయాల అభివ ృద్ధికి, అన్నదానానికి, విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తూ కార్తిక్ రెడ్డి ఆదర్శంగా నిలుస్తున్నారు.

చేపడుతున్న సేవా కార్యక్రమాలు

మండల పరిధిలోని లక్ష్మీపేటలోని సాయిబాబా దేవాలయానికి రేకుల షెడ్డు నిర్మాణానికి రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అల్లాడుపల్లె దేవాలయాలలో గత కార్తిక మాసంలో రూ. లక్ష అన్నదానానికి సహకరించారు. చియ్యపాడు గ్రామంలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ముగ్గురు రైతులకు, రోడ్డు ప్రమాదంలో మ ృతి చెందిన ఒక కార్మికుని కుటుంబానికి ఒక్కొక్కరికి రూ. 25వేల ఆర్థిక సహాయం అందజేసి అందరి ఆదరా భిమానాలు పొందారు. పేద విద్యార్థులు అభ్యసిస్తున్న కస్తూరిబా బాలికల పాఠశా లలో విద్యార్థుల అవసరాన్ని గుర్తించి వారు అడగకుండానే రూ.40 వేలు విలువచేసే కంప్యూటర్, యుపిఎస్ సదుపాయాన్ని కల్పించారు. గ్రామాలలో జరిగే ఉత్సవాలలో బండలాగుడు పోటీలకు తనవంతు ఆర్థిక సహాయం అందిస్తూ పశుపోషకులను ఉత్సాహపరుస్తున్నారు. చియ్యపాడు గ్రామంలో పునరుద్ధరణ చేపడుతున్న లక్ష్మి చెన్నకేశవ దేవాలయం

(మిగతా...12లో)

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

“ ప్రతి అక్షరం - ప్రజల పక్షం ” అన్న నినాదంతో నిజాలను నిర్భయంగా వ్రాస్తూ, కార్మికులు, కర్షకులు, ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా నిలుస్తున్న ప్రజాశక్తి తెలుగు దినపత్రిక 42 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా 'ప్రజాశక్తి' యాజమాన్యానికి, సిబ్బందికి, రిపోర్టర్లకు, పాఠకులకు, అభిమానులకు ఇవే మా హార్థిక శుభాకాంక్షలు.

ఇ.హితాక్షి
ఇ.కార్తికేయ

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

“ ప్రతి అక్షరం - ప్రజల పక్షం ” అన్న నినాదంతో నిజాలను నిర్భయంగా వ్రాస్తూ, కార్మికులు, కర్షకులు, ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా నిలుస్తున్న ప్రజాశక్తి తెలుగు దినపత్రిక 42 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా 'ప్రజాశక్తి' యాజమాన్యానికి, సిబ్బందికి, రిపోర్టర్లకు, పాఠకులకు, అభిమానులకు ఇవే మా హార్థిక శుభాకాంక్షలు.

జి.కొండయ్య
గ్రామ సచివాలయం సర్వేయర్, వేంపల్లె, వైఎస్ఆర్ కడప జిల్లా.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే ప్రజాశక్తి దినపత్రిక, ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు

డా॥ ఎస్.రవీంద్రారెడ్డి
వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, గంగయ్యపల్లె, వల్లూరు (మం)

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

తెలుగు పత్రికారంగంలో ప్రజా పక్షపాతిగా వుంటూ... ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం

డా|| జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి
తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి,
ప్రొద్దుటూరు నియోజకవర్గం.

ప్రజాశక్తి దినపత్రికు 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

తెలుగు పత్రికారంగంలో ప్రజ పక్షపాతిగా వుంటూ... ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

చిరు వ్యాపారస్తుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న 'ఖిద్మత్, వడ్డీలేని రుణంతో పేదల జీవితాల్లో వసంతం

ఖిద్మత్ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటి లి||
ప్రొద్దుటూరు.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

42 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా 'ప్రజాశక్తి' యాజమాన్యానికి, సిబ్బందికి, రిపోర్టర్లకు, పాఠకులకు, అభిమానులకు ఇవే మా హార్థిక శుభాకాంక్షలు.

శ్రీ సాయివిద్యా మందిర్ స్కూల్
టీచర్స్ కాలనీ (సుంకేసుల బైపాస్‌రోడ్డు), ఖాజీపేట, కడప.

పత్తి విజయ్‌భాస్కర్‌రెడ్డి
కరస్పాండెంట్,
సెల్: 9441825814.

ప్రజాశక్తి దినపత్రికకు 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిష్పక్షపాతంగా వాస్తవాలను వెలికితీస్తూ, విశ్లేషిస్తూ అనుక్షణం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతూ తాజా వార్తలు, విశ్లేషణలతో ముందుకు సాగుతూ 43వ వార్షికోత్సవ జరుపుకుంటున్న ప్రజాశక్తి విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు.

సి.శంకరబాలాజీ
కార్యనిర్వహణాధికారి,
దేవాదాయశాఖ

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

తెలుగు పత్రికారంగంలో ప్రజా పక్షపాతిగా వుంటూ... ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

క్రొత్తగా.. సరిక్రొత్తగా.. క్రొంగొత్తగా..
ఈ విద్యా సంవత్సరం నుండి డిగ్రీలో క్రొత్తగా
B.Sc. (కంప్యూటర్ సైన్స్)
కోర్సును ప్రారంభిస్తున్నాము.
B.Tech (CSE) తో సమానము
B.Com. (Computer Applications) B.Sc. (Computer Science)

శ్రీ వేదవ్యాస డిగ్రీ కాలేజి
ఆదిత్య హైస్కూల్ దగ్గర, నెహ్రూరోడ్డు, ప్రొద్దుటూరు. కడప జిల్లా.
ఫోన్ : 08564-240377, సెల్ : 9441086011, 9705796063

ప్రజాశక్తి దినపత్రికు 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

తెలుగు పత్రికారంగంలో ప్రజా పక్షపాతిగా వుంటూ... ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఎస్.సుబ్బరాజుయాదవ్
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, APSTF
ప్రొద్దుటూరు, వైయస్ఆర్ కడప జిల్లా.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం వార్తా కథనాలను వ్రాస్తూ... నిజాలను నిర్భయంగా వ్రాసే పత్రిక ప్రజాశక్తి దినపత్రిక నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ప్రజాశక్తి పాఠకులకు, యాజమాన్యానికి, సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఇవే మా శుభాకాంక్షలు.

* బాల కార్మిక వ్యవస్థను పారద్రోలాలి.
* గర్భవతులు, బాలింతలు, 0-5 సం॥లోపు పిల్లలు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలి.

సావిత్రమ్మ
సి.డి.పి.ఓ.,
చాపాడు ప్రాజెక్టు

రాజ్యలక్ష్మి సూపర్‌వైజర్
సుబ్బరత్నమ్మ సూపర్‌వైజర్
అంగన్వాడీ కార్యకర్తలు,
చాపాడు మండలం.

సమాజ సేవకై కదిలిన ఇఆర్‌కెఆర్ ట్రస్ట్ కార్తీక్‌రెడ్డి

(11వ పేజీ తరువాయి) అభివృద్ధికి రూ.లక్ష, విశ్వనాథాపురం గ్రామంలో నూతన దేవాలయ ప్రారంభోత్సవం సందర్భంగా రూ.లక్షకు పైగా, బద్రి పల్లెలో నూతనంగా నిర్మిస్తున్న చర్చి నిర్మాణానికి రూ.లక్ష విరాళం అందించారు. చియ్యపాడు గ్రామంలో నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామంలో కంపచెట్ల తొలగింపు, మెక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలతో పాటు వివిధ సమస్యలతో తన వద్దకు వచ్చే యువతకు అప్పటికప్పుడు సహాయాన్ని అందజేస్తున్నారు. తాను సంపాదించిన దానిలో అధిక భాగం సేవా కార్యక్రమాలకే వినియోగించేందుకు సిద్ధపడ తానని కార్తీక్ రెడ్డి పేర్కొంటున్నారు. తాను పేదరికంను అనుభవించానని, కష్టపడి ప్రస్తుతం ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశాలు వచ్చాయన్నారు. సమాజంలో కష్టాలు పడే వారి గురించి తన ద ృష్టికి వేస్తే తన వంతు సహాయం అందించేందుకు ముందుం టానని సూచిస్తున్నారు. సమస్యల గురించి తనకు తెలియజేస్తే తనకు ఉన్నంతలో సహకారం అందిస్తానని కార్తిక్ రెడ్డి సూచిస్తున్నారు.

చియ్యపాడులో రైతు కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తున్న కార్తీక్‌రెడ్డి



జనుల వలన జనుల కొరకు
జనరాజ్యం విత్తుకుంది
జయపతాకమెత్తుకుంది
ధనస్వామ్య వర్గమ్ములు
నినదించే దినవార్తల
సరిదిద్దుచు జనావళికి
సత్యముచాటే గొంతుక
శ్రామిక జనశ్రేయస్కర
సామ్య సంఘ సంస్థాపక
ప్రజాశక్తి దినపత్రిక

- డా॥ ఆరుద్ర

ప్రజాశక్తి! రా!

గొంతులేని వాళ్ళ గోడు
తెలపడానికి రా!
డంబాలను, ఆడంబరాలను
హతమర్చడానికి
అబద్ధాల చీకట్ల మీదికి స్వేచ్ఛా
స్వతంత్రపు
స్వర్ణకాంతులు ప్రసరిం
చడానికి
ప్రపంచాన్ని మార్చడానికి
ప్రజాశక్తి!రా!

- మహాకవి శ్రీశ్రీ

అలనాటి వల్లభాపురమే నేటి వల్లూరు

చారిత్రకట్టడానికి నిలయం మబ్బు ఆలయం

ప్రజాశక్తి వల్లూరు

వల్లూరు మబ్బు ఆలయం ఈ ప్రాంతానికి గత వైభవానికి ప్రత్యక్ష సాక్షిగా నిలుస్తోంది. 13వ శతాబ్దంలో అంబదేవుడు వల్లూరు రాజధానిగా చేసుకొని పరిపాలించేవాడు. ఈ ఆలయం మొత్తం 5 సెంట్ల విస్తీర్ణంలో ఆలయం ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాణం గాన్ని కాపాడుకునేందుకు 13వ ఆర్థిక సంఘం 26 లక్షల నిధులు మంజూరు చేసింది. శిల్పి ఉలి అంచులు ఓం ఓం కతులు కలిగిన సుందర దేవతామూర్తులు ఉన్నాయి. ఎన్నో పూజలు అభిషేకాలు బ్రహ్మోత్సవాలు, వైభవాలు అందుకున్న దేవతామూర్తులు ప్రస్తుతం అడుగడుగునా సాగు భూముల్లో కనిపిస్తూ తమ ధీన స్థితిని తెలుసుకోమంటున్నారు. వల్లూరు సాంస్కృతిక పట్టణంగా భావించి అభివద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు. చోళ కాలం కాకతీయుల వైభవం విజయనగర శిల్ప వైవిద్య వికాసాలను సంకేతంగా నిలిచిన నగరం అలనాటి వల్లభాపురం ప్రస్తుత వల్లూరు. కడప జిల్లాలోని వల్లూరు మండలంలో తదితర ప్రాంతాల్లో విభజిస్తున్న శాసనాలు ఆలయాలు నాటి వైభవాన్ని మనకు తెలుపుతున్నాయి. ప్రాచీన తెలుగు భాషకు నిలువెత్తు ఆధారమైన గోటూరు, అంబవరం గ్రామాల్లోని ఆలయాల్లో శాసనాలు ఎన్నో లభ్యమయ్యాయి.

శిల్ప కళా సంపద..

మబ్బు దేవాలయం రాతి గోడలపైన వెలకట్టలేని శిల్ప కళా సంపద

ఉందని గ్రామ ప్రజలు చెబుతున్నారు. వేల కోట్లకు ఈ శిల్ప సంపద చాటి చెబుతోందన్నారు. గ్రామస్తు ఇలాంటి పురాతనమైన ఆలయాలను మళ్లీ మనుగడలోకి తీసుకుని వచ్చి పూజలు నిర్వహిస్తే గ్రామాల అభివద్ధి చెందుతాయని అంటున్నారు.

రైతుల గుండె సవ్వడి కెసి

కడప-కర్నూలు జిల్లాలోని లక్షలాది రైతుల గుండె సవ్వడి ప్రవహమే కెసి కెనాల్. ఈ కాలువలో ప్రవహించేది సాగునీరు అనుకుంటే పొరపాటే. ఈ ప్రాంత రైతుల శ్రమ, వారి కుటుంబాల కష్టం, బతుకుదెరువు నిజానికి రైతుల పాలిట కల్పతరువుగా అవతరించినది కెసి కెనాల్. జిల్లాలో లక్ష ఎకరాలకు పైగా సాగు నీరు అందిస్తున్న ఒక పెద్ద ప్రాజెక్ట్. ఆరంభంలో జల రవాణా నిమిత్తం ఏర్పాటు చేసినా, కాలక్రమేనా అది సాగునీటి ప్రాజెక్ట్‌గా నిలిచిపోయింది. ప్రస్తుతం వరి, పసుపు, చెరకు, వేరుశనగ, ప్రొద్దుతిరుగుడు, నువ్వులు, ఇతర పంటలను దేశానికి ఎగుమతి నిలయంగా మారింది.

ప్రజాశక్తి - చాపాడు

కెసి పుట్టుక..

బ్రిటిష్ వారు పాలిస్తున్న రోజుల్లో మద్రాస్ ఇరిగేషన్, కెనాల్ కన్‌స్ట్రక్షన్ అనే డచ్ కంపెనీ వారు రవాణా ముఖ్య ఉద్దేశ్యంగా ప్రారంభి ంచారు. 1863లో కెనాల్ తవ్వకం ప్రారంభించగా 1870లో పూర్తయింది. కర్నూలు జిల్లా సుంకేసుల వద్ద తుంగభద్ర నది మీద ఆనకట్ట కట్టి అక్కడ నుంచి 305 కిలోమీటర్ల దూరంలో కెసి నిర్మాణం ఆగింది. ఈ ప్రధాన కాల్వకు వందలాది ఉప కాలువలను కూడా ఏర్పాటు చే శారు. మధ్యలో గాలేరు, నిప్పుల వాగు, కుందూ, చివరగా పెన్నాలో కలిసేలా అను సంధానమైన విన్నూత రూపకల్పన కెసి కెనాల్‌ది. ఆరంభంలో కంపెనీ రవాణా సాగించడంతో నష్టాల్లో కూరు కుపోయింది. తర్వాత సాగునీటికి అనుసంధానమైన తర్వాత బాగా ప్రావీణ్యంలోకి వచ్చింది. ప్రస్తుతం కర్నూలు-కడప జిల్లాల్లో మూడు లక్షల ఎకరాలకు నీరు అందిస్తూ కరువు సీమను సస్యశ్యామలంగా మార్చుతుంది. 1882 వరకు డచ్చి కంపెనీ రవాణానే సాగించినది. నష్టాలు రావడంతో బ్రిటిష్ వారికి అమ్మేసింది. తరువాత బ్రిటీష్ వారు ప్రఖ్యాత ఇంజనీర్ సర్ ఆర్థర్ కాటన్ సలహా మేరకు రవాణా ఆధిక్యతను తగ్గించి సాగు నీటి పారుదలకు ప్రాముఖ్యతను పెంచినది. 1895లో పాత కడప చెరువుకు నీరు అందినది. 1906 వరకు ఆయకట్టు స్థిరీకరించలేదు. తరువాత 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత రూ.3.77 కోట్లతో కాలువకు ఆధుని కీకరణ పనులు చేపట్టారు. తరువాత 2000లో టిడిపి హయాంలో జపాన్ ఒప్పందంతో సుమారు రూ.200 కోట్లతో కాలువకు సిమెంట్ లైనింగ్ వేసి ఆధునికీకరణ చేశారు.

ప్రస్తుత పరిస్థితి..

కెసి కెనాల్‌కు ప్రతి ఏడాదీ నీరు వస్తుందా లేదా అనే సందిగ్ధంలో రైతులు ఉంటున్నారు. ప్రభుత్వం కాలువకు నీటి విడుదలలో ఒప్పందాలను తప్పక పాటించి కెసి నీటి వాటాను వదులుతూ రైతులపై ఉన్న అలసత్వం వీడాలి. శ్రీశైలంలో నీటి మట్టం 854 అడుగులకు పైబడి చేరినా కాలువకు నీరు రాని పరిస్థితి. నీరు విడుదల చేసినప్పటికీ అవి ఎప్పటి వరకు వస్తాయో అధికారులకే తెలియని పరిస్థితి. ఒకవేళ విడుదల చేసినా సెప్టెంబర్-జనవరి మధ్యలో విడుదల చేస్తున్నారు. అలాకాకుండా ఏప్రిల్ చివరి వరకు విడుదల చేస్తే రెండు దపాలుగా పంట సాగు చేసుకునే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం కెసికి రావాల్సిన నీటి వాటా తప్పక విడుదల చేయాలి. లేదంటే సాగుకు ఏర్పాట్లు, విత్తన కొనుగోలు చేసి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం కెసి రైతులకు జరుగుతున్న నష్టాన్ని పూడ్చాలి. రాజోళి ఆనకట్ట వద్ద నీటి నిలువ సామర్ధ్యాన్ని పెంచే ఏర్పాట్లు చేయాలి. తద్వారా ఎగువ ప్రాంతం నుంచి నీరు కాస్త ఆలస్యమైనా పంటల సాగుకు ఇబ్బందులు ఉండవు. కుందూ నీరు వృథా కాకుండా ఉంటుంది. 2000 సంవత్సరం ముందు కెసి కాలువ వరద వచ్చినప్పుడల్లా కోతకు గురై పెద్దపెద్ద గండ్లు పడి నెలల తరబడి నీరు నిలిచిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయేవారు. తర్వాత సిమెంట్ లైనింగ్ ఏర్పాటు చేసిన తర్వాత కాలువకు గండ్లుపడే సమస్య పరిష్కారమైంది. కాలువలో పేరుకుపోతున్న మట్టిని తొలగించకపోవడంతో కంపచెట్లు ఇతర మెక్కలు కాలువలో బలపడుతున్నాయి. ఎగువ ప్రాంతంలో తూములకు షెటర్లు తొలగిస్తుండటంతో నీరు వృథాగా పోతుంది. చివరి ఆయకట్టుకు నీరు సక్ర మంగా అందడం లేదు. ప్రధాన కాలువకు, దాని సమీపంలో మాత్రమే సరఫరా జరుగుతున్నది. తూ ములు, షెట్టర్లు పరిరక్షించాల్సిన లష్కరులు, ఎఇలు, ఇతర సిబ్బంది 25 శాతం కూడా లేరు. డివిజన్ పరిధిలో ఆరుగురు ఎఇలకు గాను ముగ్గురు మాత్రమే ఉన్నారు. ప్రభుత్వం ప్రతి ఏడు సాగునీటి పన్నును మాత్రం ఎకరాకు రూ.200 వంతున వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం సిమెంట్ లైనింగ్ కూడా అక్కడక్కడ్ దెబ్బతిన్నది. ఉపాధి ద్వారా పూడిక తీత, కంపచెట్ల తొలగింపు కెసిలో చేపట్టాల్సిన అవసరం ఉంది. ఉపాధి కూలీలకు పనులు కూడా దొరుకుతాయి. ప్రభుత్వం కెసికి సకాలంలో నీటిని విడుదల చేయడంలో, మరమ్మతుల విషయంలో, సిబ్బందిని నియమించడంలో శ్రద్ధ చూపితే జిల్లాలోని 92 వేల ఎకరాలు సాగవుతుంది. రాజోళి ఆనకట్ట ఎత్తు పెంపుకు వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేయాల్సిన అవసరం ఉంది లేని పక్షంలో కెసికి నీరు ప్రశ్నార్ధకంగా మారే అవ కాశం లేకపోలేదు.

కళారూపాలకు నిలయం పుష్పగిరి

ప్రజాశక్తి - వల్లూరు

దక్షిణ కాశీగా, పంచనదీ సంగ మంగా, అద్వైత్వ పీఠంగా, జగద్గురు ఆది శంకా రాచార్యుల చేత ప్రతిష్టమైన శ్రీ చక్ర నిల యానకి అలవాలమై అద్భుత, అపురూప శిల్పకళా సంపదకు నిలయమైనది పుష్పగిరి. వేలాది మంది భక్తుల నీరాజనాలు అందు కొంటున్న ఈ పవిత్ర పుణ్యక్షేత్రమైన పుష్పగిరి చారిత్రాత్మకంగా సుప్రసిద్ధమైనది. కడప పట్టణానికి 18 కిలోమీటర్ల దూరంలో ఖాజీపేట, చెన్నూరు,

వల్లూరు మండలాలకు మధ్య వెలసిన ఈ పుష్పగిరి క్షేత్రం ప్రకృతి సౌంద ర్యానికి, శిల్పకళా సంపదకు, అలనాటి వైభవానికి ప్రతీకగా నిలిచింది. ఇక్కడ పెన్నానదిలో పాపాఘ్ని, కుందూ, వల్కలు, మాండవ్య నదులు కలవడం చేత పంచనదీ సంగమమ క్షేత్రమని పిలుస్తారు. పుష్పగిరి నడుమనే ప్రవహిస్తున్న పెన్నానదీ కాశీ క్షేత్రం వలే ఉత్తర, దక్షిణంగా అర్థచంద్రాకారంలో ప్రవహిస్తున్నందు వల్ల పుష్పగిరిని దక్షిణాకాశీగా పిలుస్తారు. పుష్పగిరి కొండపై చెన్నకేశవాలయం, సంతాన మల్లేశ్వ రాలయం, యోగాంజనేయస్వామి ఆలయం, లక్ష్మీదేవి ఆలయాలున్నాయి. పుష్పగిరిలో అభినవ చెన్నకేశవ ఆలయం, చుట్టూ ఉన్న కుడ్య శిల్పాలు, కళాకండాలు, ఏనుగుల వరుసలు, అశ్వారోహులైన ధీరుల విన్యాసాలు రమ్యా తిరమ్యంగా మలుచబడి ఉన్నాయి. భారత ముఖ్య ఘట్టాలు మనోహరంగా చిత్రీకరిం చబడ్డాయి. తెలుగు శిల్పుల కళాతృష్టి, ఇక్కడి ఆలయ కుడ్యాలలో అణువణువున కల్పిస్తుంది. ఇదే కొండపై పాపవినాశేశ్వరుడు ఆలయం, వినాయక, పుష్పనాథేశ్వర ఆలయాలు ఉన్నాయి. కొండపైన చెన్నకేశవాలయానికి నైరుతి దిశలో విష్ణుపాదం, రుద్రపాదం, బ్రహ్మాపా దాలున్నాయి. వీటిని త్రిపాదాలు అని కూడా పిలుస్తారు. ఈ త్రిపాదాలు గురించి ఇప్పటికీ ఒక ప్రచారం ఉంది. ఒకప్పుడు ఈ ప్రాంతంలో పుష్పగిరికి ముందు కాంపల్లి అనే గ్రామం ఉండే దట. పెన్నానదికి తూర్పుదిశలో ఒక కాళంగి మడుగు ఉండేది. ఈ మడుగులో ఒక రోజు కాంపల్లెకు చెందిన ఒక వృద్ధుడు తన ముసలి ఎద్దులతో వ్యవ సాయం చేయడానికి వెళ్ళి తిరిగి వస్తుండగా ఎద్దులు నీరు తాగేందుకు వెళ్ళి వాటితో పాటు అతను నీటిలో మునిగి పోయాడు. ఎలాగోలా భయటపడిన ఆయన యువకునిగా మారాడట. ఈ విషయం తెలిసిన కాంపల్లె వాసులు మడుగులో మునిగి యవ్వన వంతులుగా మారారట. దీనికి కారణం వారణుడు తీసుకువెళ్లే అమృత కళశం నుంచి కొన్ని బిందువులు ఈ మడుగులో పడ్డాయని, అలాగే రావణయుద్ధంలో లక్ష్మణుడు మూర్చ పోయినప్పుడు హనుమంతుడు సంజీవి తెస్తుం డగా ఓ ముక్క ఇందులో పడిందని పురాణాలు తెలుపు తున్నాయి. కాగా భూలోక వాసులంతా ఈ మడుగులో మునిగి అమరత్వం పొందు తుండడంతో త్రిమూర్తులు ఆంజనేయ స్వామిని మడుగును పూడ్చమని ఆదేశించగా ఆంజనేయుడు పెద్ద కొండను ఈ మడుగులో వేయగా అది పుష్పం వలె తేలిందని అందుకే దీనిక 'పుష్పగిరి' అని పేరు వచ్చిందని చరిత్ర చెబు తోంది. చెన్నకేశవాలయం ముందు భాగంలో మడుగులోకి ఎనిమిది రంధ్రాలు ఉన్నట్లు, అక్కడ నుంచి నీటితో అభిషేకం చేస్తారని పెద్దలు చెబుతున్నారు. ఇక్కడ ఒకే చోట ఒకే గుడిలో మూడు శివాలయాలున్నాయి. ఇక్కడ ఉన్న కొండపై చెక్కిన శిల్పాలు

ముగ్ధమ నోహరంగా గోచరిస్తాయి. ఆంధ్రప్రదేశ్‌లోని ఏకైన అద్వైత్వ పీఠంగా పుష్పగిరి విరాజిల్లు తోంది. పుష్పగిరి క్షేత్రం పీఠం ఆధ్వర్యంలో అనేక చిన్న చిన్న పీఠాలు రాష్ట్రంలో వెలిశాయి. పుష్పగిరి పీఠంలో ఆదిశంకరులచే పూజలందుకున్న చంద్రమౌళీశ్వర లింగం తరతరాలుగా పూజలందుకుంటోంది. ప్రస్తుతం పుష్పగిరి పీఠం అధిపతిగా శ్రీవిద్య శంకర భారతి 49వ పీఠాధిపతిగా ఉన్నారు. పుష్పగిరి పీఠానికి సం భందించిన ఆస్తులన్నీ పీఠాధిపతి ఆదీనంలోనే ఉన్నాయి. పుష్పగిరిలో విద్యా పీఠం కూడా ఉంది.

ఆంధ్రప్రదేశ్‌లోనే కాక, తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, ఢిల్లీ తదతర రాష్ట్రాల్లో వందల కోట్లు విలువ చేసే ఆస్తులు ఉన్నాయి. పుష్పగిరలో జరిగే బ్రహ్మోత్సవాలకు రాష్ట్రం నుంచేకాక దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తారు. చారిత్రాత్మకంగా కూడా పుష్పగిరి ప్రసిద్ధమైనది. ఇక్కడ విధ్యాపీఠానికి క్రీస్తుశకం 1254లో చోళ చక్రవర్తి త్రిలోక మల్లుడు మహదేవ పండితులను రప్పించి గురకుల పాఠశాలను ప్రారంభించినట్లు నానుడి. అప్పట్లో వంద మంది వేద పండితులు, విద్యార్థులు ఉండేవారట. పుష్పగిరిలోని అనేక దేవాలయాలను త్రిలోకమల్లుడు నిర్మించినట్లు చెబుతున్నారు. పుష్పగిరి కొండ ప్రాంతంలో దిగువ భాగంలో 108 శివలింగాలు ప్రతిష్ఠిం చారు. అలాగే పినాకినీ తీరంలో 101 దేవాల యాలు ఉండేవని ఇక్కడి వారు చెబుతున్నారు. వీటిని క్రీ.శ.9, 10వ శతాబ్దాలలో నిర్మించినట్లు అక్కడి శిలాశాసనాల ద్వారా తెలుస్తోంది. 1254 ప్రకారం వల్లూరును వడ్డెర రాజులు పరిపాలిస్తుండగా ప్రతాపరుద్రుడు వారిని ఓడించి వల్లూరును వశపరచుకున్నట్లు తెలు స్తోంది. అలాగే 1501 నాటి శాసనంలో అఘోర శివాచార్యులు శ్రీ చెన్నకేశవ స్వామి ఆల యాన్ని నిర్మించినట్లు పేర్కొన్నారు. పుష్పగిరి చుట్టూ శిధిలమైన లింగాలు, పాసుపట్టాలు, వృషభ విగ్రహాలు, ఆంజనేయ స్వామి, గణపతి, శివదుర్గ విగ్రహాలు పెద్ద సంఖ్యలో ఉండేవని వీటిని బట్టి చూస్తే పూర్వం ఇది అనేక దేవాల యాలు ఉన్న ప్రదేశమని 1811 మే నెలలో సర్వేయర్ జనరల్ మెకంజీదొర పేర్కొన్నారు. ఈ పీఠంలో లభించిన జాగీరాలను పరిశీలిస్తే ఇది మతసామరస్యానికి, సమగ్రతకు నిల యంగా అభివర్ణించవచ్చు. పుష్పగిరి పీఠానికి టిప్పుసుల్తాన్, ఇతర నవాబులు సైతం జాగీరాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. పీఠానికి సంబంధించి ప్రస్తుతం రాష్ట్రంలోని పది జిల్లాల్లో మాన్యాలు ఉన్నాయి. ఆ కాలంలో పీఠాధి పతులు భిక్ష కోసం 2370 ఎకరాలు దానంగా ఇచ్చినట్లు చరిత్ర చెబుతోంది. ఈ పుష్పగిరి పీఠం అతి పురాతనమైన హైందవ పీఠం. ప్రతి ఏడాది వైశాఖ మాసంలో జరిగే అక్షతదియ నాటి బ్రహ్మోత్సవాలు కన్నులపండుగగా జరుగుతాయి. ప్రస్తుతం పుష్పగిరి క్షేత్రాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నారు.

ప్రజాశక్తి ప్రస్థానం మహోజ్వలం

వి.ఆర్.బొమ్మారెడ్డి

ఏదైనా ఒక ఉద్యమం అది స్వాతంత్ర్య పోరాటం కావచ్చు, విప్లవ కార్యాచరణ కావచ్చు. అలాంటి సమయాలలో ప్రతి దేశంలోనూ పత్రికలు విశిష్ట పాత్రను పోషించాయి. అందుకే వాటి పాత్ర గురించి లెనిన్ ఇలా అన్నారు. ' పత్రిక సమిష్టి ఆందోళన కారుడు మాత్రమే కాదు... సమిష్టి ఉద్యమ నిర్మాత కూడా'.

భారతదేశంలో అభ్యుదయ భావాలు-పత్రికలు

భారతదేశంలో సోషలిస్టు భావాల్ని ప్రచారం చేయటానికి మొట్టమొదటిగా 'సోషలిస్టు' అనే వారపత్రిక 1922 ఆగస్టు 5న ప్రారంభమైంది. మన స్వాతంత్ర్య ఉద్యమంలో కాన్పూరు కుట్రకేసు దేశవ్యాప్తంగా పెద్ద సంచలనాన్ని రేకెత్తించింది. సరిగ్గా ఆ కాలంలోనే కమ్యూనిస్టు భావాలు దేశం నలుమూలలకూ వ్యాపించటం ప్రారంభమయింది.

సోషలిస్టు భావాల వ్యాప్తికి దేశంలో రహస్యంగా ప్రచురించబడిన పత్రికలు, పుస్తకాలతో పాటు, ఇంగ్లండ్ నుండి రహస్యంగా ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి పోలీసుల కన్నుగప్పి పత్రికలు, పుస్తకాలు వచ్చేవి. ఈ సారస్వతం యువకులకూ, విద్యార్థులకూ అమృత సమానంగా ఉపకరించేవి.

1934-39 మధ్యకాలంలో మద్రాసు నుండి వెలువడిన 'న్యూఏజ్' ఆంగ్ల మాసపత్రిక దక్షిణ భారతదేశంలో, 1937లో పి.సి.జోషి సంపాదకత్వంలో బొంబాయిలో ప్రారంభించబడిన 'నేషనల్ ఫ్రంట్' వారపత్రిక కమ్యూనిస్టు ఉద్యమంతోపాటు ప్రజాసంఘాల నిర్మాణానికి కూడా ఎంతగానో తోడ్పడింది.

ఆంధ్రలో 1933 తర్వాత కమ్యూనిస్టు ఉద్యమం ప్రారంభమైంది. అభ్యుదయ భావాలను ప్రచారం చేసేందుకు 1937లో 'నవశక్తి' వారపత్రిక ప్రారంభించబడింది.

రెండో ప్రపంచయుద్ధం 1939లో ప్రారంభమైంది. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు బ్రిటన్‌తోపాటు భారతదేశాన్ని కూడా యుద్ధంలోకి దించారు. ఆ కాలంలో బ్రిటిష్ చర్యను విమర్శించిన పత్రికలు క్రూరంగా అణచివేయబడ్డాయి. 'నేషనల్ ఫ్రంట్' వారపత్రికతోపాటు, వివిధ భారతీయ భాషల్లో ముద్రింపబడే పత్రికలన్నీ నిషేధింపబడ్డాయి. తర్వాత వివిధ రాష్ట్రాల మధ్య సంధానకర్తగా, 'కమ్యూనిస్టు' పేరుతో ఆంగ్లంలో మాసపత్రిక ప్రచురించబడింది. ఆ కాలంలో ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి వివిధ భాషల్లో రహస్య పత్రికలు పరిమిత స్థాయిలోనైనా నడిచాయి. ఆంధ్రదేశంలో 'స్వతంత్ర భారత్' ఒకటి.

జాతీయ, అంతర్జాతీయ మార్పుల దృష్ట్యా 1942లో కమ్యూనిస్టుపార్టీపై నిషేధం తొలగింపబడింది. ఆంధ్రలో ప్రజాశక్తి వారపత్రిక వెలువడింది. 1945లో అది దినపత్రికగా ప్రచురించబడింది. 1948-52 మధ్యకాలంలో కమ్యూనిస్టు పార్టీ తిరిగి తీవ్ర నిర్బంధ విధానానికి గురయింది. కమ్యూనిస్టులు పని చేసే పత్రికలను కూడా ప్రభుత్వం నిషేధించింది. నిర్బంధ కాలంలో బొంబాయి నుండి గుజరాతీ, మరాఠీ భాషల్లో 'మషాల్' పేరుతో దినపత్రికలు వెలువడ్డాయి. కొన్ని మాసాల తర్వాత అవి నిషేధించబడ్డాయి. తర్వాత 1949-51 మధ్యకాలంలో మరాఠీభాషలో 'యుగంతర్' గుజరాతీ భాషలో 'జై గుజరాత్' వారపత్రికలు వెలువడ్డాయి.

1952 తర్వాత

1952 నుండి తిరిగి కమ్యూనిస్టు పార్టీ బహిరంగంగా పనిచేయసాగింది.. దేశవ్యాపితంగా వివిధ భాషల్లో పత్రికలు ప్రారంభించబడ్డాయి. ఆంధ్రాలో 'ప్రజాశక్తి' 'మళయాళంలో దేశాభిమాని', బెంగాల్‌లో 'స్వాధీనత' అలాంటి పత్రికలే.

ఉత్తేజకర స్మృతులు

బొంబాయి నుండి వెలువడే పత్రిక 'నేషనల్ ఫ్రంట్' ద్వితీయ ప్రపంచ సంగ్రామం ప్రారంభం కాగానే నిషేధింపబడింది. ఆ తర్వాత 'కమ్యూనిస్టు' పేరుతో ఆంగ్ల మాసపత్రిక రహస్యంగా ప్రచురించబడింది. పోలీసులు బొంబాయిలో దీనికి పెద్ద ప్రెస్ ఉండేదని భావించేవారు. కానీ ఒక చిన్న ప్రెస్ మాత్రమే ఉండేది. ఆ ప్రెస్ కోసం రెండున్నర సంవత్సరాల కాలం పోలీసులు బొంబాయి నగరమంతా గాలించారు. కాని ప్రెస్ స్థావరం దొరకలేదు. అలా అడుగడుగునా ఆపదల్ని ఎదుర్కొంటూ ప్రాణసమానంగా ప్రెస్‌ను కాపాడుకోవాల్సి వచ్చేది. ఆ రోజుల్లో బెంగాల్, పంజాబ్, ఆంధ్ర తదితర ప్రాంతాలకు చెందిన ఎంతోమంది యువకులు కంపోజిటర్స్‌గా ఆ ప్రెస్‌లో పనిచేశారు. ఆ రోజుల్లోనే ఆంధ్రదేశానికి చెందిన వెంకటేశ్వరరావు అనే కంపోజిటర్ రహస్య ప్రెస్‌లో పనిచేస్తూ మృతి చెందాడు. పత్రికల్లో పనిచేయటానికి, త్యాగాలు చేయటానికి, ఆ రోజుల్లో ఎంతోమంది ఉత్సాహపడుతూ ఉండేవారు. ఎడిటర్లు, వర్కర్లు అందరూ పూర్తికాలం అదే పనిగా ఉన్న వారే. అదేవిధంగా వేతనాలలో కూడా వ్యత్యాసాలు ఉండేవి కావు. ప్రతి ఒక్కరికీ రు.25/-లు వేతనం ఇవ్వబడేది. కుటుంబం ఉన్నవారికి మాత్రం అదనంగా రు.30/-లు అలవెన్సు ఇవ్వబడేది. ప్రెస్‌లో పనిచేసేవారిలో పెక్కుమంది బ్రహ్మచారులుగా ఉండేవారు. పని ఒత్తిడిగా ఉండటం వల్ల ఆ రోజుల్లో రెండు షిఫ్టులు నిర్వహింపబడేవి. అవసరం అయినప్పుడు సిబ్బంది రోజుకు 20 గంటలు పనిచేసేవారు.

ప్రెస్‌పై దాడి - వీరోచిత ప్రతిఘటన

1945 జనవరిలో బొంబాయిలో కాంగ్రెస్‌వాళ్లు జనాన్ని రెచ్చగొట్టి పత్రిక ప్రెస్‌పై దాడి చేయించారు. ప్రెస్‌లోని ప్రతి ఒక్క కార్మికుడూ వీరోచితంగా నిలబడి ప్రతిఘటించారు. దాడిచేసిన మూక వందలెట్లు ఉన్నా కార్మికులు చలించలేదు. తరిమితరిమి కొట్టారు. దాదాపు కార్మికులందరికీ ఆ ప్రతిఘటనలో దెబ్బలు తగిలాయి. అయినా నిలబడి ఎదుర్కొన్నారు. దుండగుల దాడిలో అచ్చుయంత్రం దెబ్బతిన్నది. న్యూస్‌ప్రింట్ కాల్చివేయబడింది. అయినా పత్రిక ఆగిపోలేదు. మరో ప్రెస్‌లో రాత్రింబవళ్లు పనిచేసి రెండు వారాలపాటు పార్టీ పత్రికలు ముద్రింపబడ్డాయి. అటు తర్వాత కూడా కాంగ్రెస్‌వాదులు పెక్కుసార్లు ప్రెస్‌పై దాడిచేశారు. ఒకసారి బాంబు కూడా విసిరారు. 1950లో ప్రజాశక్తి మేనేజర్ నాగులపల్లి కోటేశ్వరరావును అరెస్టుచేసి రాజమండ్రివద్ద కాల్చి చంపారు.

ఆంధ్రలో పత్రికలు

ఆంధ్రలో ప్రచురించబడిన అభ్యుదయ, కమ్యూనిస్టు పత్రికలకు కూడా ఉజ్వల చరిత్ర ఉంది. ఎన్నో నిర్బంధాలు... ఎన్నో ఆటుపోట్లు.. ఎంతో దమనకాండ.. వాటన్నింటినీ త్యాగదీక్షతో.. ఆశయబలంతో ఎదుర్కొని ఇక్కడ కూడా పత్రికలు ప్రచురించాల్సి వచ్చింది.

ఉప్పు సత్యాగ్రహం అనంతరం అనేకమంది యువకులు, టెర్రరిస్టు భావాలుగల వారు సోషలిజం వైపుకు ఆకర్షింపబడ్డారు. తత్ఫలితంగా కొన్ని పత్రికలు వామపక్ష రాజకీయాలతోపాటు, సోషలిస్టు భావాలను అవి స్పష్టంగా ప్రచారం చేయనారంభించాయి. 1935 ప్రాంతంలో 'ప్రభ అనే పక్షపత్రిక అతివాద భావాలను, కొంతవరకు సోషలిస్టు భావాలను వ్యాప్తిలోకి తెచ్చింది.

'నవశక్తి'

అయితే... సోషలిస్టు పత్రికగా ఆంధ్రదేశంలో మొట్టమొదటిసారిగా ప్రచురింపబడిన పత్రిక 'నవశక్తి'. 1937, డిసెంబర్ 15న రాజమండ్రి నుండి ఆ తర్వాత విజయవాడ నుండి నడపబడింది. ఆ కాలంలో కమ్యూనిస్టు పార్టీ నిషేధంలో ఉంది. కొన్నాళ్లు రాజమండ్రి నుండి నడిచిన నవశక్తి ఆ తర్వాత విజయవాడ నుండి వెలువడింది.

నవశక్తి త్రిపుర కాంగ్రెస్ సంచిక భారత జాతీయోద్యమాన్ని మార్క్సిస్టు దృక్పథంతో సింహావలోకనం చేసింది. అలాగే రష్యన్ సంచిక సోవియట్ విజయాలను వివిధ వ్యాసాలలో వివరించింది. పై రెండు ప్రత్యేక సంచికలు దేశభక్తుల్ని ఎంతగానో ఆకర్షించి, వారు కమ్యూనిజంవైపు మొగ్గటానికి తోడ్పడినాయి.

రెండో ప్రపంచయుద్ధం ఆరంభం కాగానే నిర్బంధ విధానం తీవ్రమైంది. దాన్ని ముందుగానే పసికట్టి పత్రికకు సంబంధించిన ప్రెస్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోకుండా ముందే జాగ్రత్తలు తీసుకొని నాయకులతో పాటు సంపాదకులు కూడా అజ్ఞాతవాసంలోకి వెళ్లిపోయారు. రహస్య పత్రికగా 'స్వతంత్ర భారత్'

1939-42 మధ్యకాలంలో 'స్వతంత్ర భారత్' అనే పత్రిక రహస్యంగా ప్రచురించబడింది. ఆ పత్రిక దగ్గర ఉంటే జైలుశిక్ష పడే రోజులవి. అయినా అనేకమంది ఆ పత్రికను చదివేవారు..

ప్రజాశక్తి వారపత్రిక

1942 జూన్‌లో కమ్యూనిస్టుపార్టీపై నిషేధం తొలగింపబడటంతో నాయకులు చాలామంది అజ్ఞాతవాసం నుండి, జైళ్ల నుండి బయటకి వచ్చారు. ఆ స్థితిలో 1942, జూన్ 17న ప్రజాశక్తి వారపత్రికగా అవతరించింది. అధికార రీత్యా కమ్యూనిస్టు పత్రికగా పేర్కొనబడిన మొదటిపత్రిక ప్రజాశక్తి. ఆ విధంగా రెండున్నర సంవత్సరాలపాటు వారపత్రికగా ప్రజాశక్తి నడిచింది.

దినపత్రికగా ప్రజాశక్తి

ఇప్పటివలె కాక ఆనాడు ఒక కమ్యూనిస్టులు పనిచేసే దినపత్రిక ప్రచురణకు ప్రభుత్వ అనుమతి పొందాలంటే చాలా కష్టమైన పని. దానికితోడు దినపత్రికకు అవసరమైన సిబ్బందిని, యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవటానికి తగిన వనరులు, డబ్బు కూడా అవసరం. దినపత్రిక నిధికి పిలుపు ఇవ్వగానే సామాన్య ప్రజలు, పార్టీ అభిమానులెందరో విరాళాలందించారు. అభ్యుదయ యువకవులు సంపాదకవర్గంలో పనిచేయటానికి తమ సంసిద్ధత వెల్లడించారు. ప్రఖ్యాత చిత్రకారుడు, కవి, నవలాకారుడు అయిన అడవి బాపిరాజు ఉత్తేజితుడై తనంతతానుగా ప్రజాశక్తి ముఖచిత్రానికి అక్షరాలు రాసి పంపారు.

1945 డిసెంబర్ 3న ప్రజాశక్తి దినపత్రిక తొలి సంచిక విజయవాడ నుంచి వెలువడింది. ఆ విధంగా తెలుగునాట శ్రామికుల వాణిగా, అభ్యుదయ భావాల పతాకంగా ఉంది. ఆధునిక సౌకర్యాలు లేని ఆనాడు, విజయవాడలో దినపత్రిక నడపాలంటే అంత సులువైన పనికాదు. సంపాదకవర్గంలో చేరిన వారెవరికీ దినపత్రికలోఅంతకుముందు పనిచేసిన అనుభవం లేదు. దీక్ష, ఉత్సాహమే వారికున్న పెట్టుబడి. వివిధ ప్రజా ఉద్యమాల్లో పనిచేసే కార్యకర్తలే ఎక్కడికక్కడ పత్రికా విలేకరులుగా పనిచేసేవారు.

ప్రజలిచ్చిన విరాళాలతో, కాట్రగడ్డ సోదరుల తోడ్పాటుతో మొగల్‌రాజపురంలో 'ప్రజాశక్తి నగర్' వెలిసింది. అక్కడే పత్రికలో పనిచేసేవారు కాపురాలుండేవారు. అభిమానులకు ప్రజాశక్తినగర్ యాత్రాస్థలంగా ఉండేది. ఎన్ని ఇబ్బందులెదుర్కోవాల్సి వచ్చినా ప్రజాశక్తి తెలుగు పత్రికా ప్రపంచంలో విశిష్ట స్థానాన్ని పొందగలిగింది.

1948లో కమ్యూనిస్టు ఉద్యమంపై నిర్బంధకాండ ప్రారంభమైంది. పత్రికా కార్యాలయంపై పలుమార్లు పోలీసుదాడులు జరిగాయి. చివరికి నిర్బంధకాండ తీవ్రతరమైంది. పత్రిక ముద్రణాలయాన్ని, ప్రచురణల్ని, గ్రంథాలను పోలీసులు దాడిచేసి నాశనం చేశారు. ఆ విధంగా 1948 ఏప్రిల్ 22 తేదీలో ప్రజాశక్తి మూతపడ్డది.

రహస్య కాలంలో పత్రికలు

ప్రభుత్వ క్రూర నిర్బంధకాండలో... పాశవిక దాడుల్లో చాలామంది నాయకులు జైళ్లలో మగ్గవలసి వచ్చింది. వేలాదిమంది కాల్చివేయబడ్డారు. చిత్రహింసలకు గురిచేయబడ్డారు. అలాంటి పరిస్థితుల్లో పార్టీ సందేశాన్ని ప్రజలకు వేర్వేరు రూపాల్లో అందించటానికి కొన్ని పత్రికలు కృషిచేశాయి. జనత, సందేశం, జనవాణి పత్రికలు అలా నడుపబడ్డాయి.

తిరిగి ప్రజాశక్తి ప్రచురణ

1951 ఆగస్టు నుండి నిర్బంధకాండ కొంతవరకు సడలింది. ప్రధాన నాయకులంతా ఇంకా జైలులోనూ, అజ్ఞాతవాసంలోనూ ఉండగానే 1951 నవంబర్ 21వ తేదీ నుండి ప్రజాశక్తి వారపత్రిగా వెలువడటం ప్రారంభమైంది. 1952 జనరల్ ఎన్నికల సందర్భంగా ద్వైవారపత్రికగా వెలువడింది.

'విశాలాంధ్ర' ప్రారంభం

ఎన్నికల అనంతరం కమ్యూనిస్టు ముఖ్య నాయకులంతా బహిరంగంగా రావటంతో తిరిగి దినపత్రిక ప్రచురించాలని, ఆంధ్ర రాష్ట్రాన్నే గాక విశాలాంధ్రను కూడా సాధించాలనే లక్ష్యంతో దినపత్రికకు 'విశాలాంధ్ర' పేరు పెట్టారు ఆ విధంగా 1952 జూన్ 22న దినపత్రిక అవతరించింది.

మరో మజిలీ - జనశక్తి దినపత్రిక

జైలు నుండి నాయకులంతా బయటికి వచ్చిన తర్వాత రానున్న జనరల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జనశక్తిని దినపత్రికగా తీసుకురావాలని నిర్ణయించారు. ఆ విధంగా 1966 సెప్టెంబర్ ఒకటిని జనశక్తి దినపత్రికగా ప్రచురణ ప్రారంభమైంది.

ప్రజాశక్తి పునర్వికాసం

తరువాత1968 జులై 28న 'ప్రజాశక్తి' వారపత్రికగా పునరుద్ధరింపబడింది. 13 సంవత్సరాలపాటు ప్రజాశక్తి వారపత్రికగా, ద్వైవారపత్రికగా, ఎన్నికల సందర్భంలో దినపత్రికగా వెలువడింది. 1981 ఆగస్టు ఒకటి నుండి ప్రజాశక్తి తిరిగి దినపత్రికగా పునఃప్రారంభమై అప్రతిహతంగా ముందుకు సాగుతోంది.

పర్యాటకుల కేరాఫ్ అడ్రస్ ఆదినిమ్మాయపల్లి ఆనకట్ట

ప్రజాశక్తి - వల్లూరు

మండల పరిధిలోని ఆదినిమ్మాయపల్లి ఆనకట్ట పర్యాటకుల సందడితో కళకళలాడుతుంది. ఆదినిమ్మా యపల్లి డ్యామ్‌లోకి కుందు, పాపాగ్ని నది నీరు వచ్చి చేరడంతో అక్కడి వాతావరణం పచ్చని పొలాలతో ఆహ్లాదకరంగా మారింది. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆదినిమాయపల్లి ఆనకట్ట సందర్శకులతో కిటకిటలాడుతుంది. నీటి అలలతో శోభాయమానంగా మారింది. పర్యాటకులకు ఎంతో మంది సందర్శిస్తున్నారు. విరామ సమయాలలో కుటుంబాలతో కలిసి విడిది ఏర్పాట్లు చేసుకుని వివిధ రకాల వంటకాలతో, ఆటపాటలతో ఆనందంగా గడుపుతుంటారు. అక్కడ నీటి ప్రవాహంలో పిల్లలు పెద్దలు చిందులేస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేసుకున్నారు. ఒకవైపు జాలర్ల చేపల వేట మరోవైపు పర్యాటకుల సందడి కన్నుల విందుగా మారి న ఆదినిమ్మాయపల్లి ఆనకట్ట జాలర్లకు ఉపాధి కల్పన దొరకడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా చేపల వేటలో నిమగ్నమై ఉన్నారు. పుష్పగిరి పుణ్యా క్షేత్రానికి దగ్గరగా ఉండడం వల్ల ఆనకట్ట కు వచ్చిన వారు గుడిని సందర్శించి వెళ్తుంటారు. పురాతన ఆనకట్ట అయినందున ప్రత్యేకతను సంతరించుకుంది. చుట్టుపక్కల ప్రాంతం అంతా పచ్చని అందాలతో కూడుకొని ఉంది. చిన్న పెద్ద అనే తేడా లేకుండా నీటిలో కేరింతలు కొడుతూ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. అక్కడికి వచ్చి కుటుంబ సభ్యులంతా ఎంతో ఆహ్లాదకరంగా వనభోజనాలు చేస్తారు.

ప్రజాశక్తి పర్యాయపదం మోటూరు హనుమంతరావు

తెలకపల్లి రవి

మోటూరు హనుమంతరావు విప్లవ జీవితంలో విలక్షణ వ్యక్తిత్వాంశాలూ మదిలో మెదులుతాయి. ప్రజాశక్తి స్థాపన, పరిరక్షణ, నిర్వహణ, విస్తరణ అన్నింటితో ఆయనది అవినాభావ సంబంధం. ఆయన ప్రజాశక్తికి పర్యాయపదం. అక్షరాలను ఆయుధంగా చేసుకున్నారు. సమాజంలోని సమస్యల పొట్టచీల్చి ప్రజాకోణాన్ని ఆవిష్కరించారు. సంపాదకుడుగానూ సారథిగానూ సుదీర్ఘకాలంపాటు ఆయన ఈ పత్రికకు ఆద్యుడూ బాధ్యుడూ కూడా.

1917లో గుంటూరుజిల్లా రేపల్లె తాలూకా వెల్లటూరులో పేద రైతు కుటుంబంలో పుట్టిన ఎంహెచ్ పాఠశాల దశలోనే స్వాతం త్ర్యోద్యమ స్ఫూర్తిని అందిపు చ్చుకున్నారు. 1930 నుంచే రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనడం ప్రారంభించారు. విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్రధారి. 1943లోనే గుంటూరు జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి అయ్యారు. రాష్ట్రంలోనూ దేశంలోనూ కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రత్యేక స్థానం ఆక్రమించిన ఆ ఉద్యమ నిర్మాణంలో కీలకపాత్రధారి అయ్యారు. కొరటాల సత్యనారాయణతో సహా ఎందరికో పార్టీ సభ్యత్వం ఇచ్చారు. కళా సాహిత్యాల పట్ల ప్రత్యేకాసక్తి గల ఎంహెచ్ ప్రజానాట్యమండలికి మార్గదర్శకుడుగా ప్రజా కళా సృజనకు దోహద పడ్డారు. శ్రీశ్రీ మొదలుకొని నిన్నమొన్నటి యువ రచయితల వరకూ ఎందరితోనో ఆయనకు అనుబంధముంది. జమున మొదలుకొని శారద వరకూ గుమ్మడి నుంచి మాదాల రంగారావు వరకూ భిన్నతరాల నటీనటులు ఆయనకు సుపరిచితులే. వాస్తవానికి ఆయనలో ఆఖరి వరకూ కనిపించని కళాకారుడుండేవాడు. దిగంబర కవిత్వం నిరసన పేరుతో సభ్యతా ప్రమాణాలను కూడా తోసిపుచ్చే కసిత్వంగా తయారై తర్వాత విరసంలోకి పయనం కట్టినప్పుడు జరిగిన చర్చలో ఆయన పాత్ర చాలా కీలకమైంది. సాహిత్యోద్యమంపై మార్క్సిస్టు అవగాహన పేరుతో ఆయన రాసిన పుస్తకం చాలా విలువైంది.

1948లో అవిభక్త కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడుగా ఎన్నికైన ఎంహెచ్ అనేక కీలకమైన తీర్మానాలూ, నివేదికలూ, పత్రాల రూపకల్పనలో ముఖ్య పాత్రవహించారు. నిర్బంధాల, నిషేధాల మధ్య రహస్యంగా పనిచేస్తూ వీర తెలంగాణా సాయుధ పోరాటానికి సహాయ మందించారు.అప్పటి ప్రజాశక్తి పత్రిక ప్రభుత్వ దాడిలో ధ్వంసమైన తర్వాత 'జనత' పత్రిక తీసుకురావడానికి తొలి సన్నాహాలు చేశారు. ఇంతలోనే 1949 మేలో అరెస్టయ్యారు. నరక కూపాలుగా రాక్షసత్వ కేంద్రాలుగా వున్న నాటి జైళ్లలో కూడా వీరోచిత పోరాటాలలో పాల్గొని అమరులైన వారి సరసనే ఆయనా వున్నారు. 1952లో విడుదలైన వెంటనే రేపల్లె నియోజక వర్గం నుంచి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనసభకు పోటీ చేసి అప్పటి రాష్ట్ర మంత్రి కల్లూరి చంద్ర మౌళిపై విజయం సాధించారు. విశాలాంధ్ర కోసం అనేక కరపత్రాలు, పుస్తకాలు రాశారు. 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత శాసనసభలో ఉప నాయకులుగానూ బాధ్యతలు నిర్వహించారు. అప్పట్లో హోరాహోరీగా జరిగిన ఎన్నికల పోరాటంలోనూ, తర్వాత కూడా పార్టీ ప్రచారానికి శక్తివంతమైన ప్రచారాయుధాలందించారు. సమైక్య రాష్ట్ర సాధనకై పోరాడుతున్న నాటి సందర్భానికి తగినట్టు 'విశాలాంధ్ర' పత్రికను ప్రారంభించగా 1953 జూన్‌లో ఆయన సంపాదకుడుగా ఎన్నికయ్యారు. నాటి నుంచి అర్ధశతాబ్ది పాటు వెలువడిన పార్టీ పత్రికలన్నింటిలోనూ ఆయన ప్రత్యక్ష పాత్ర వుంది. కారాగారంలో వున్నా రహస్య జీవితంలో వున్నా శాసనసభ్యునిగా వున్నా పార్టీ కార్యదర్శిగా వున్నా విశాలాంధ్ర, జనశక్తి, ప్రజాశక్తి దిన, వార పత్రికలన్నింటికీ ఆయన జీవనాడి అయ్యారు. రాజకీయ విధానాన్ని సూటిగా వివరించడంలోనూ, కమ్యూనిస్టులపై దుష్ప్రచారాలను శక్తివంతంగా తిప్పికొట్టడంలోనూ ఆయనది ఒక గొప్ప వరవడి.

యాభయ్యవ దశకంలో కమ్యూనిస్టులపై కాంగ్రెస్ అనేక నీచాతినీచమైన దాడులకు దిగినప్పుడు దాన్ని అక్షరాయుధాలతో వమ్ము చేయడంలో ఎంహెచ్ పాత్ర మరపురానిది. విశ్వవిద్యాలయాల్లో చదువుకోకపోయినా కుటుంబానికి కూడా పాండిత్య నేపథ్యం లేకపోయినా స్వయం కృషితోనే ఆయన భాషా పాటవం పెంచుకున్నారు. జనంలోంచి వచ్చిన మనిషి గనక మాటకు వుండే తూకం ఆయనకు బాగా తెలుసు. అంతకుముందు మద్దుకూరి చంద్రం కూడా సంపాదకుడుగా సులభ శైలిలో రాస్తాడని పేరున్నా ఎంహెచ్ రాజకీయ వాదోపవాదాలలో నిశితమైన వినూత్న శైలి ప్రవేశపెట్టారు. దానికి ప్రాణం వర్గ చైతన్యం కాగా దాని శక్తి రాజకీయ విధానం. మహాకవి శ్రీశ్రీ కవిత్వంలో తెలుగు భాషను పోరాట భాషగా చేస్తే ఎంహెచ్ కలం రాజకీయ వర్గ చైతన్య భరితమైన భావజాలానికి పద సంపదను సమకూర్చింది. మార్క్సిస్టు మేధావులు పండితులూ అనేక మంది వుండొచ్చు. కాని ఆ భాషను సిద్ధాంత రాజకీయ ప్రచారానికి శక్తిమంతంగా వాడుకోదగిన వారు తక్కువే. ఈ విషయంలో ఎంహెచ్, మాకినేని బసవపున్నయ్య అగ్రగణ్యులు. గ్రామీణ జీవితంలోని సహజ భాషను ప్రాచీన శతకాలు, అధునిక సాహిత్యాలలోని భాషా ప్రయోగాలనూ మేళవించారు. దానికి ఆధునికాంగ్ల పోకడలను కలగలిపారు. అన్నిటినీ మించి మార్క్సిస్టు భావజాలాన్ని మేళవించారు. ఈ ప్రయోగాలతో వారు అతి శక్తివంతమైన రాజకీయ భాషను వాడుకలోకి తెచ్చారు. 'తీరు తెన్నులు' పేరుతో ఎంహెచ్ విశాలాంధ్రలో నిర్వహించిన శీర్షిక అప్పట్లో ప్రసిద్ధం. దారీ తెన్నూ అన్న మాట అంతకుముందు ఎక్కువగా వుంటే దాన్ని తీరు తెన్నులుగా ఆయన వాడుకలోకి తెచ్చిన మాటకు మొదట భాషావేత్తలు అభ్యంతరాలు పెట్టారు గాని ఆచరణలో అదే నిలబడిపోయింది.

విశాలాంధ్ర తర్వాత జనశక్తి కాలంలోనూ ఎంహెచ్ కలం పదునైన రచనలే అందించింది. రాష్ట్రంలో సిపిఎంకు ఆయన తొలి కార్యదర్శిగా ఎన్నికై పద్దెనిమిది సంవత్సరాలు ఆ బాధ్యతలు నిర్వహించారు. ఈ కాలంలోనే నక్సలైట్ విచ్ఛిన్నాన్ని సైద్ధాంతికం గానూ నిర్మాణ పరంగానూ ఎదుర్కొని పార్టీని కంటికి రెప్పలా కాపాడేందుకు అగ్రగామిగా నిలిచారు. వాస్తవానికి 1964, 1968 రెండు సందర్భాల్లోనూ రాష్ట్రంలో సిపిఎం పునాదిని పరిరక్షించడంలోనూ, రాజకీయ వైఖరిని చాటిచెప్పడంలోనూ ఆయనదే ప్రథమ పాత్ర. ఈ పోరాట క్రమంలోనే ఆయన భాష పదునెక్కింది. వర్గ నైశిత్యం ఇనుమడించింది. కమ్యూనిస్టు ఉద్యమంలో మితవాద అతివాదాలకు ఎడాపెడ ధోరణులని ఆయనే నామకరణం చేశారు. సూత్రబద్ధం, కంకణధారులుగా పనిచేయడం, నికరంగా నిలబడటం, సలాం గొట్టడం వంటి పదాలను ఆయన బాగా ప్రాచుర్యంలోకి తెచ్చారు. పడికట్టు పదాలు, కమ్యూనిస్టు పరిభాష అని గేలి చేసే అనేకమంది దాని వెనక వుండే సిద్ధాంత బలాన్ని సహించలేకనే అలా మాట్లాడుతుంటారు. కాని మళ్లీ ఆ పదాలనే పట్టుకు వేళ్లాడుతుంటారు! పదాలమధ్య దీరాలివ్వడం ద్వారా అదనపు భావాన్ని స్ఫురింపజేయడం ఆయన విధానం. 'కష్టజీవుల కడుపు గొట్టడం ప్రజాస్వామ్యమూ, దాన్ని ప్రతిఘటించడం ఫాసిజమూనా?' అన్నప్పుడు వేరే వ్యాఖ్య లేకుండానే భావం చేరిపోతుంది. 'వీర తెలంగాణా యోధులు ఎత్తినవి తెల్ల జండాలు కాదు: ఎర్రజండాలు' వంటి శీర్షికలు రాజకీయంగా ఉర్రూతలూపేవి. 'సంక్షోభంలో సంక్రాంతి', 'యువతరానికి వెలుగుబాట సోషలిజం', 'కారు చీకటిలో కాంతిరేఖలు', 'విశాలాంధ్రలో విషాదఛాయలు' వంటి శీర్షికలన్నీ బాగా ఆకర్షించాయి.

1964, 1966లలో కూడా ఎంహెచ్ మళ్లీ జైలు జీవితం అనుభవించారు. 1975-77 మధ్య ఇందిరాగాంధీ ఎమర్జన్సీ కాలంలో కఠోరమైన రహస్య జీవితం గడిపారు. ఆయనను అరెస్టు చేసేందుకు అప్పటి జలగం వెంగళరావు ప్రభుత్వం వారంటు జారీచేసి ఇంటిగోడపై అతికించి కక్షగట్టి వ్యవహరించింది. వాటన్నిటి మధ్య అజ్ఞాత జీవితం గడుపుతూనే ఆయన అత్యవసర పరిస్థితిపై అక్షరాయుధాలు కురిపించారు. 'అంజి' అన్న చిన్నప్పటి పేరుతో ఇందిరా, సంజయ్‌ల నిరంకుశ పాలనను అపహాస్యం చేసే రచనలు చేశారు. సంజయ్ గాంధీని బాలభానుడని కాంగ్రెస్ నేతలు ఆకాశానికెత్తుతుంటే 'రాజు వెడలె' పేరుతో ఆయన వ్యంగ్య రచన చేస్తూ 'అయితే సాయింత్రం కనిపించడు కదా' అని ప్రశ్నించారు! సెన్సార్ నిబంధనలను ధిక్కరించి ప్రజాశక్తి వారపత్రిక వాటిని ప్రచురించడం అప్పట్లో పెద్ద సంచలనం. మరో వైపున ఆ కాలంలోనే సిపిఎం 'రావు' పేరుతో రాజకీయంగా ఉత్తేజం కలిగించే పలు రచనలతో పాటు రోజెన్ బర్గుల జీవిత కథను ధారావాహికంగా రాసి ప్రచురించారు. 1981 అఖిలపక్ష ఉద్యమం సందర్భంలోనూ అదేవిధంగా ఉత్తేజమిచ్చారు. అదే సంవత్సరం ప్రజాశక్తి దినపత్రిక పున: ప్రారంభమైనప్పుడు రాష్ట్రకార్యదర్శిగానూ, శాసనమండలి సభ్యుడుగానూ వుంటూనే పత్రికా బాధ్యతలు కూడా నిర్వహించాలని పార్టీ చేసిన నిర్ణయాన్ని శక్తివంచనలేకుండా అమలు జరిపారు.

ప్రజాశక్తి దినపత్రికను ప్రజలందరి పత్రికగా తీర్చిదిద్దే సందర్భంలో సమతుల్యత దెబ్బతినకుండా చూసేందుకు ఆయన ఎంతో శ్రద్ధ తీసుకున్నారు. వాస్తవికత, వార్తా ప్రాధాన్యత, రాజకీయ దృష్టి ఏదీ దెబ్బతినకుండా సమాచారం అందించాలని తాపత్రయపడేవారు. 1984లో ఎన్‌టిఆర్‌ను నాదెండ్ల భాస్కరరావు వెన్నుపోటు పొడిచిన సందర్భంలో సాగిన ప్రజాస్వామ్య పునరుద్ధరణోద్యమం నెలరోజులూ దానిపైనే సంపాదకీయాలు రాస్తూ వచ్చారు. మరో వైపున ఆ పోరాటంలో ఉపన్యాసకునిగానూ అన్ని చోట్లా పర్యటించారు. ఆయనెప్పుడూ ఈ ద్వంద్వ బాధ్యతా పోషణ చేస్తూనే వచ్చారు. మరీ ముఖ్యంగా పార్టీ కార్యకర్తలపై దాడులు, హత్యాకాండలు జరిగినప్పుడు హుటాహుటిన తరలివెళ్ళేవారు. అక్కడ దారుణాన్ని ఖండించి రావడంతో పాటు పత్రికలోనూ రాసేవారు. అందుకే ఆయన సవ్యసాచి. రాజీలేని వర్గ పటిమకు మారుపేరైన ఎంహెచ్, దివాళాకోరు ధోరణులను ఎప్పుడూ సహించేవారు కాదు. 'చచ్చిన చేప వాలున పడి కొట్టుకుపోతుంది. బతికిన చేప ఎదురీదుతుంది' అనేది ఆయన తరచూ చేసే ప్రయోగం. పార్టీపై దుష్ప్రచారం చేసేవారినుద్దేశించి 'గాజుకొంపల్లో కూచుని రాళ్ల రువ్వడం' అనేవారు(అద్దాల మేడలో అనకుండా గాజుకొంప అనడం ఆయన జీవద్భాషలో భాగం) 1986లో ఆయన రాజ్యసభకు ఎన్నికైనా పత్రిక బాధ్యతలను నిర్వహిస్తూ వచ్చారు. ఇంచుమించు అప్పుడే సోవియట్‌లో గోర్బచెవ్ నాయకత్వంలోకొచ్చాక ప్రవేశపెట్టిన దిగజారుడు విధానాలు ఆయనకు చాలా ఆగ్రహావేదనలు కలిగించాయి. వాటిని ఇక్కడ కొందరు ఆకాశానికెత్తుతుంటే ఆయన వాటి ప్రమాదకర పోకడలను గురించి హెచ్చరిస్తూ వచ్చారు. ధర్మరాజు జూదంలో ద్రౌపదితో సహా అన్నింటినీ పణంగా పెట్టినట్టు గోర్బచెవ్ సోషలిజానికే తిలోదకాలిస్తున్నాడని ముందుగా హెచ్చరించిన వారిలో ఆయన ముఖ్యులు. చివరకు 1991 ఆగష్టులో ఆ దేశమే విచ్ఛిన్నమైన తర్వాత కూడా సోషలిజం అజేయమని దృఢంగా ప్రకటించిన ధీమంతుడు ఎంహెచ్.

ప్రజాశక్తి సంపాదకుడు గానే గాక నిర్వాహక సంస్థ కన్వీనర్ గానూ ఎంహెచ్ దానికి సంబంధించిన ప్రతి చిన్న నిర్ణయం లోనూ భాగస్వామిగా వున్నారు. ఏదైనా లోతుగా పరిశీలించి అన్ని కోణాల నుంచీ ఆలోచించి అడుగు వేయడం తప్ప హడావుడి ఆయనకు తెలియదు. మధ్యలో కొంత కాలం చిక్కులెదుర్కొని పత్రిక నాలుగు పేజీలకు తగ్గినా మళ్లీ నిలదొక్కుకుని మరింత విస్తరణ దిశగా ప్రజాశక్తిని నడవడంలో పార్టీ, పత్రిక సహచరులతో పాటు ఆయన పాత్రా ప్రధానమైంది. రాజకీయ పత్రికలు నడపడం కష్టమన్న మాటను పూర్వపక్షం చేస్తూ ప్రజాశక్తి ఈ రోజు తొమ్మిది ఎడిషన్లుగా వెలువడుతున్నదంటే దీని వెనుక ఎంహెచ్ కృషి అమోఘం. పత్రికతో పాటు అందులో పనిచేసే సిబ్బందిని కన్నబిడ్డల్లా ప్రేమిస్తూ వారి కష్టసుఖాలకు ప్రతిస్పందిస్తూ ఆయన అందరికీ పెద్దదిక్కుగా నిలిచారు. మరోవైపున శ్రుతిమించిన స్వార్థంతో దిగజారిన వారిని అంతే గట్టిగా ఈసడించుకున్నారు.

ప్రజా జీవితంలో ప్రమాణాలకు ఆయన పెట్టింది పేరు. ఎన్ని బాధ్యతలు నిర్వహించినా వీసమెత్తు విమర్శలకు ఆస్కారమివ్వకుండా జీవితం గడిపారు. అందుకే ఆయన పట్ల కమ్యూనిస్టులే గాక అన్ని పార్టీల వారూ అమితమైన గౌరవం ప్రదర్శిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లోనేగాక దేశవ్యాపితంగానూ కమ్యూనిస్టు ఉద్యమాన్ని సరైన దిశలో నడపడానికి అంకితమైన అగ్రనేతలలో ఆయన ఒకరుగా నిలిచిపోయారు. 1943లో గుంటూరు జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా మొదలైన ఆయన జీవన ప్రస్థానం అరవయ్యేళ్ల పాటు అదే బాటలో అంకితభావంతో నడిచి 1998లో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యత్వం వరకూ సాగింది. ప్రజాశక్తి వ్యవస్థాపక సంపాదకుడైన ఎంహెచ్ దాని విస్తరణను కళ్లారా చూసి సంతోషించగలిగారు. ఆయన కుటుంబం యావత్తూ ముఖ్యంగా సతీమణి ఉదయంగారు, కుమార్తెలు డాక్టర్లు టాన్యా, ఉష, అల్లుళ్లు రంగారావు, సుధాకర్ తదితరులందరూ కమ్యూనిస్టు ఉద్యమ పథంలోనే కొనసాగారు. ప్రజాశక్తిని, ప్రజా ఉద్యమాన్ని కుటుంబంగా భావించిన ఎంహెచ్ నుంచి స్ఫూర్తి పొందిన వారంతా ఆయన ఆశయాలను మరింత ముందుకు తీసుకుపోవడానికి దీక్షాబద్ధులై వున్నారు.

సోషల్ మీడియా... భిన్న ధోరణలు

మీడియా అంటే సమాచారం కోసం
జనం గొంతు వినిపించడం కోసం
ప్రజాసమస్యలపై కదిలించడం కోసం
కదులుతున్న ప్రజలకు తోడు కావడం కోసం
ప్రభుత్వాలను నిలదీయడం కోసం
మీడియా అంటే ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు తోడు కావడం కోసం

ఇలాంటి అనేక లక్షణాలతో ఉన్నదే మీడియా అనుకుంటే సంప్రదాయ మీడియా సాధానాలకంటే ఈ లక్షణాలను మరింత ప్రస్ఫుటంగా చాటుతున్నదే సోషల్ మీడియా. వేగంగా సమాచారం అందించడంలో సోషల్ మీడియా ముందుంటుంది. అందరికీ అందుబాటులోకి రావడంతో ప్రతీ ఒక్కరూ సమాచారం అందించే పాత్రికేయుడిగా అవకాశం అందుతోంది. మీడియాలో జనం గొంతు వినిపించడం అంటే సోషల్ మీడియా తర్వాతేనని చెప్పవచ్చు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో మెజార్టీ సంస్థలు పెట్టుబడులకు, కట్టుకథలకు పరిమితం అయిపోతుంటే, వాస్తవాలను, జనవాణీని వినిపించడంలో సోషల్ మీడియా పదునైన సాధనంగా మారింది. జనాలను కదిలించడంలో, కదులుతున్న జనాలకు తోడుగా నిలవడంలో మీడియా ముందుండడం ప్రధాన కర్తవ్యం అనుకుంటే దానిని నెరవేర్చడంలో సోషల్ మీడియాది అందెవేసిన చేయి. గడిచిన రెండు దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అనేక ఉద్యమాలకు సోషల్ మీడియా ఆయుధంగా మారింది. జనాలను కదిలించడానికి తోడ్పడింది. ఉద్యమ కదనరంగంలో ఉన్న వారికి చేదోడయ్యింది. ప్రభుత్వాలను నిలదీయడంలో సోషల్ మీడియాదే ప్రధాన పాత్రగా మారింది. మీడియా యాజమాన్యాలు నేడు ప్రభుత్వాలకు వత్తాసు పలుకుతూ పాలకుల గొంతు వినిపించడమే తమ పని అన్నట్టుగా మార్చుకున్న నేపథ్యంలో జనం గొంతు వినిపించడానికి సోషల్ మీడియా వేదికగా మారింది. ప్రజోపయోగ కార్యక్రమాలకు ఇప్పుడు సోషల్ మీడియా కేంద్రం అవుతోంది. సమాజానికి ఏదో చేయాలనే తలంపు ఉన్న యువతను ఓ వేదిక మీదకు తీసుకురావడంలో, వారిని పలు కార్యక్రమాలకు పురిగొల్పడంలో సోషల్ మీడియాదే పెద్ద పాత్రగా తయారయ్యింది. మొత్తంగా ప్రజాస్వామ్యయుత మీడియాగా సోషల్ మీడియానే ఇప్పుడు మిగిలిన సంప్రదాయ మీడియా కన్నా ముందు నిలుస్తోంది. అదే సమయంలో సోషల్ మీడియా వేదికలు వ్యాపార సాధనాలుగా మారాయి. ప్రజాభిప్రాయం తయారుచేయడంలో మీడియా సంస్థలను మించి సోషల్ మీడియాని వినియోగించుకోవడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. ఫేస్ బుక్, వాట్సాప్, యూ ట్యూబ్, ట్విట్టర్ వంటి ప్రధాన యాప్స్ ని నియంత్రించడం ద్వారా ఆయా సంస్థలు ప్రజాభిప్రాయాన్ని రూపొందించే ప్రయత్నం చేస్తున్నాయి. ఉదా. ఫేస్ బుక్ లో 2వేల మంది మిత్రులుగా ఉన్న ఓ అకౌంట్ నుంచి పోస్ట్ చేస్తే కేవలం ఆ సర్కిల్ లోని కేవలం 100మందికే ఆ పోస్ట్ పరిమితం అవుతోంది. బూస్ట్ చేయడం ద్వారా ఫేస్ బుక్ కి డబ్బులు చెల్లించిన పోస్టులను మాత్రమే ప్రమోట్ చేయడం ద్వారా సాధారణ జనాలను నియంత్రించడం జరుగుతోంది. దానికితోడుగా డేటాను వివిధ సంస్థలకు అమ్ముకుంటూ ఖాతాదారుల వివరాలు సొమ్ము చేసుకుంటున్న తీరు బట్టబయలవుతోంది. ముఖ్యంగా ఫేస్ బుక్ ఖాతా తెరిచినప్పుడు ఇచ్చిన వివరాలతో పాటు, పోస్టుల ద్వారా ఆయా వ్యక్తుల అభిరుచులను గమనించి, వారిని తమకనుకూలంగా మలుచుకోవాలనుకునే సంస్థలు, రాజకీయ పార్టీలకు ఆ వివరాలు అమ్ముకోవడం ద్వారా ఫేస్ బుక్ దొరికిపోయింది. కానీ ఈ విషయంలో ఫేస్ బుక్ తో పాటు గూగుల్ సహా అన్ని సంస్థలు అదే రీతిలో వ్యవహరిస్తున్నాయి. ప్రతీ ఖాతాదారుడి సమాచారాన్ని ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ, దానిని తమ వ్యాపారాభివ ద్ధికి ఎలా ఉపయోగించాలన్న విషయంలో కార్పోరేట్ సంస్థలకు సోషల్ మీడియా బాగా ఉపయోగపడుతున్నట్టు స్పష్టం అవుతోంది. అంతేగాకుండా పాలకవర్గ రాజకీయ పార్టీలు కూడా దానిని ఉపయోగించుకుని జనాలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని కేంబ్రిడ్జ్ ఎనలటికా వ్యవహారం చాటిచెప్పింది. ఎన్నికల సమయాల్లో కాంగ్రెస్ పార్టీ, బీజేపీ, జేడీయూ వంటి పార్టీలు కేంబ్రిడ్జ్ ఎనలటికా నుంచి డేటా వివరాలు తీసుకున్నట్టు ఆ సంస్థ స్వయంగా అంగీకరించిన విషయం అందరికీ తెలిసిందే. సోషల్ మీడియా ప్రాధాన్యాన్ని సామాన్యుల కన్నా కార్పోరేట్ వర్గాలే ముందు గుర్తించాయి. అందుకు తగ్గట్టుగానే కార్పోరేట్ సంస్థలు నెట్ వర్క్ ఏర్పాటు చేసుకున్నాయి. సోషల్ మీడియా నిర్వహణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాయి. అంతకుమించి మతోన్మాద సంస్థలు, తీవ్రవాద గ్రూపులు కూడా సోషల్ మీడియా నెట్‌వర్క్‌ని వినియోగించుకోవడంలో ఆరితేరినట్టు కనిపిస్తోంది. ట్విట్టర్ ద్వారా ఐసిస్ రిక్రూట్‌మెంట్లు చేస్తుంటే, మనదేశంలో ఆర్ఎస్ఎస్ సంస్థలు సోషల్ మీడియాని కేంద్రంగా చేసుకుని విద్వేషాలు పెంచడానికి తపనపడుతున్నాయి. అనేక అపోహలు సృష్టించి సమాజాన్ని విచ్ఛిన్నం చేసేందుకు యత్నిస్తున్నాయి. ఫేక్ వీడియోలు, ఫేక్ ఫోటోల సహకారంతో మతకల్లోల మంటలు రాజేసేందుకు శతవిధాలా సాగుతున్నాయి. ఆ క్రమంలోనే అనేకమార్లు బండారం బయటపడినప్పటికీ అబద్ధాలను మరింత అందంగా చెప్పేయత్నంలో ఉన్నాయి. పశ్చిమ బెంగాల్ మతకల్లోలాలు మరింత పెంచేందుకు హిందూ స్త్రీలను చెరస్తున్న మరో మతస్తులంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్ అయ్యింది. ఉద్రిక్తలు పెంచింది. పలువురు సామాన్యుల జీవితాలు సమిధలయ్యేందుకు దోహదం చేసింది. కానీ తీరా చూస్తే ఆ పిక్ భోజ్ పురి సినిమాలో

ఓ రేప్ సీన్ లో విలన్ సాగించిన వ్యవహారంగా తేలింది. మరింత విచారకరమైన అంశం ఏమంటే అలాంటి సినిమా సీన్ ఫోటోని వాస్తవంగా జరిగిందని చెప్పి, మతకలహాలు పెంచేందుకు కారణమయిన వ్యక్తిని ట్విట్టర్ లో ఏకంగా ప్రధానమంత్రి మోడీ ఫాలో అవుతుండడం. ఫేక్ ఫోటోలు, సమాజాన్ని చీల్చే యత్నాలు సాగించే ఓ టీమ్ ని ఆర్ఎస్ఎస్ నిర్వహిస్తున్న విషయం, అలాంటి వాళ్లందరికీ మోడీ అండగా ఉన్నారన్న వాస్తవం ఓ అంతర్జాల పోకిరి అనే పరిశోధనాత్మక గ్రంథంలో స్వాతి చతుర్వేది అనే జర్నలిస్ట్ ఆధారాలతో నిరూపించారు. ఇంకా వెలుగులోకి రాని అనేక అవాస్తవాలు మతోన్మాదుల క్యాంప్ నుంచి సోషల్ మీడియా క్యాంప్ నిండా వెదజల్లుతూ ఉంటారు. ఇలాంటి పరిస్థితుల్లో అటు కార్పోరేట్లు, ఇటు తిరోగామి మతోన్మాద ముఠాలు ఇరువైపులా సోషల్ మీడియాని దుర్వినియోగం చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. అలాంటి వాటిని తిప్పికొట్టాల్సిన అవసరం ప్రజాస్వామ్యవాదులందరి మీద ఉంది. సోషల్ మీడియా కారణంగా పలు వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉదా. బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా తనయుడి జే షా ఆస్తులు ఏకంగా 16వేల రెట్లు పెరిగిన విషయాన్ని సోషల్ మీడియా ద్వారానే వెలుగులోకి తెచ్చారు. సంప్రదాయ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ఆధారాలతో సహా బయలపెట్టిన అలాంటి అవినీతి బండారాన్ని కప్పిపుచ్చేందుకు కూడా కొందరు ప్రయత్నించడం వాస్తవ పరిస్థితిని చాటుతోంది. ఈ నేపథ్యంలోనే సోషల్ మీడియాని నియంత్రించాలని, సోషల్ మీడియా కేంద్రంగా ప్రజా సమస్యల కోసం, వాటి పరిష్కారాల కోసం ప్రయత్నిస్తున్న వారిపై నిర్బంధం పెట్టాలని కూడా పాలకులు ప్రయత్నిస్తున్నారు. అనేక నియంత్రణ లతో నిజాలు కప్పిపుచ్చాలని చూస్తున్నారు. మరోవైపు రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు బురదజల్లుకోవడానికి, వ్యంగ్యం పేరుతో విష ప్రచారాలకు సోషల్ మీడియాని వినియోగించుకోవడం పెరుగుతోంది. అలాంటి వాటిని అదుపు చేయాలంటే జనం ఎదుర్కొంటున్న నిజమైన సమస్యలు, ప్రజలకు అవసరమైన అంశాలు ప్రస్తావించే వారి సంఖ్య పెరగాలి. అప్పుడే సోషల్ మీడియా నిజమైన ప్రజాస్వామ్య సాధనంగా, ప్రజల చేతుల్లో ఆయుధంగా మారడానికి ఆస్కారం లభిస్తుంది. ◆

అక్షర సమరమే దీక్షగా ముమ్మందుకు

ప్రజాశక్తి నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకుని 42వ వార్షికోత్సవం జరుపుకొంటున్న సమయం. అక్షరాక్షర దీక్షగా / ఆశయాలే రక్షగా / నడచి వచ్చిన దారులు / గడిచిపోయిన రోజులు...ఈ సందర్భంలో కళ్ల ముందు కదలాడతాయి. దానితో సన్నిహిత సంబంధం, భాగస్వామ్యం ఉన్న వారికి పత్రిక చరిత్ర, పెరుగుదల కళ్ల ముందు కదలాడతాయి.

తెలుగులో పత్రికలు ప్రధానంగా సంఘ సంస్కరణలు, స్వాతంత్ర్య పోరాటం, వామపక్ష ఉద్యమాలు అన్న మూడు నేపథ్యాలలో తొలి అడుగులు వేశాయి. 1942లో ప్రజాశక్తి వార పత్రికగా ప్రారంభమైంది. ఆ విధంగా చూస్తే ఇది ఎనభై ఒకటవ వార్షికోత్సవం కూడా. ఫాసిస్టు యుద్ధాన్ని ఖండించడం లోను, ప్రగతిశీల భావాలను వ్యాపింపచేయడంలోనూ నాటి ప్రజాశక్తి కీలక పాత్ర వహించింది. 1945లో దినపత్రికగా మారింది. సుందరయ్య, కంభంపాటి, మద్దుకూరి వంటి వారి కృషి ఇందులో ఉంది. శ్రీశ్రీ, కొకు, ఉప్పల వంటి సుప్రసిద్ధుల రచనలు దానిలో వచ్చేవి. గ్రాంథికం, వ్యవహారం, వాదోపవాదాల మధ్య పత్రికా భాష ఇంకా పూర్తిగా స్థిరపడని ఆ కాలంలో జన సామాన్యానికి అర్థమయ్యే విధంగా రాయడంలో ప్రజాశక్తి భాషకు ఒరవడి, భావాలకు ఒరిపిడి అయింది. ఇది నచ్చని ఛాందసులు 'పెద్ద బాలశిక్ష ఫెయిల్-ప్రజాశక్తి పాస్' అని అపహాస్యం చేశారు కూడా! 1946లో ప్రారంభమైన తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రజాశక్తి వాణిగా పనిచేసింది. ప్రభుత్వం 1948లో ప్రజాశక్తి నగర్‌పై దాడి చేసి, విధ్వంసానికి పాల్పడింది. మళ్లీ ఆరేళ్లకు 1951లో వారపత్రికగా పున:ప్రారంభమైంది. కొన్నాళ్ళ తర్వాత దినపత్రికగా మారినా నాడు విశాలాంధ్ర కోసం జరుగుతున్న పోరాటాన్ని దృష్టిలో ఉంచుకుని పత్రికకు కూడా అదే పేరు పెట్టారు. మద్దుకూరి చంద్రం, మోటూరు హనుమంతరావు తదితరులు దాని సంపాదకులుగా ప్రసిద్ధులు. ప్రజాశక్తి 1968లో వారపత్రికగా 1981 ఆగస్టు ఒకటవ తేదీన దినపత్రికగా అవతరించింది. మోటూరు హనుమంతరావు అధ్యక్షతన పుచ్చలపల్లి సుందరయ్య సమక్షంలో నాటి సిపిఎం

ప్రజాశక్తి ప్రారంభోత్సవంలో ఇఎంఎస్ నంబూద్రిపాద్‌తో పుచ్చలపల్లి సుందరయ్య

కార్యదర్శి ఇఎంఎస్ నంబూద్రిపాద్ దాన్ని ఆవిష్కరించడం ఇంకా కళ్ల ముందు కదలాడుతున్నట్టుంది. చాలా మంది ఈ పత్రిక నడవటం కష్టమని మాతోనే అనేవారు. కాని సందేహాలు పటాపంచలు చేస్తూ అక్షరాయుధంగా పదునెక్కుతూ ప్రజాశక్తి ప్రస్థానం నడిచింది. అంకిత భావం గల నాయకత్వం, పాత్రికేయులు, కార్మికులు సిబ్బంది సేవలు, ఉద్యమాభిమానులు పత్రిక శ్రేయోబిలాషుల అండదండలు దాన్ని నిలబెట్టాయి.

ఒకప్పుడు వాటిని మెయిన్ స్ట్రీమ్ పత్రికలనీ, ప్రజాశక్తి వంటి వాటిని వామపక్ష పత్రికలనీ అనేవారు. అయితే ఇప్పుడు ప్రజాశక్తి వంటివి మెయిన్ స్ట్రీమ్ కాగా చాలా పత్రికలు ఆయా పాలక పార్టీల స్ట్రీమ్‌లుగా, స్టీమ్‌లుగా మారాయి. ఈ పరిస్థితుల్లో విశ్వసనీయత, స్వతంత్రత, నిస్పాక్షికతలకు కట్టుబడి ప్రజల పక్షంగా యథార్థాన్ని ఆవిష్కరించే బాధ్యత పూర్తిగా మోస్తున్నది ప్రజాశక్తి వంటి పత్రికలే. అందుకే ప్రజలు వీటిని ఆదరిస్తారు, గౌరవిస్తారు. అయితే రానురాను ఈ సవాళ్లు తీవ్రమవుతాయే గాని తగ్గవు. ఎందుకంటే ప్రత్యామ్నాయ మీడియా అనేది పాలకులకు సింహస్వప్నంగా వుంది. మోడీ అధికారం లోకి రావడానికి ఉపయోగించుకున్న సోషల్ మీడియానే ప్రజాస్వామిక వాదులు ఉపయోగించుకుంటే అపరాధమైపోతున్నది. సుప్రీం కోర్టు ముందు మీడియాకు సంబంధించిన కేసులు ఎన్ని వున్నాయో చెప్పడం కష్టం. ఇలాంటి సమయంలో కాలపరీక్షకు నిలిచిన ప్రజాశక్తిని పటిష్టం చేసుకోవడం, మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ఎంతైనా అవసరం. ఆలోచనా పరులు ఎవరైనా పాలకపక్ష మీడియా పోకడలకే కొట్టుకుపోవడంగాక ప్రత్యామ్నాయ, ప్రజాస్వామిక సమాచార స్రవంతిగా ఆశయాలకు ఆలవాలంగా ముందుకు సాగుతున్న ప్రజాశక్తిని తమదిగా భావించాలి. ఎంతో జటిలమైన గత సవాళ్లను అధిగమిస్తూ నాలుగు దశాబ్దాలను దాటి ముందుకు నడిచిన ప్రజాశక్తి చరిత్రకు తోడు ఇప్పుడు ఎందరో కొత్త శక్తుల చేరిక, చైతన్యవంతమైన ఉద్యమాల కదలిక అందుకు విశ్వాసమిస్తుంది. ◆

చదవండి! చదివించండి !!
ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక
వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. వివాహ, పుట్టిన రోజు, స్వదేశీ, విదేశీ ఆగమనం, పదవీ విరమణ సందర్భంగా మీ మిత్రులు, బంధువులకు శుభాకాంక్షల ద్వారా మీ సంతోషాన్ని తెలియజేయండి
చిరునామా :
ప్రజాశక్తి తెలుగు దినపత్రిక కార్యాలయం
42/347-10-1, సింహపురికాలనీ, కడప.
ఫోన్ : 08562 - 295623